WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఏప్రిల్ 19, 2024 | సంపుటి - 20 | సంచిక 218 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## నేటినుండి సీఎం రేవంత్ జిల్లాల పర్యటన

### నేడు మహబూబ్ నగర్‌లో పర్యటన

హైదరాబాద్:

నేడు మహబూబ్ నగర్ లో అభ్యర్థి వంశీ నామినేషన్ ర్యాలీ పాల్గొని, కార్నర్ మీటింగ్ లో మాట్లాడను న్నారు. సాయంత్రం మహబూబాబాద్ లో సభ కి సీఎం బయలుదేరను న్నారు. ఇక నేటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఉదయం మహబూబ్ నగర్ లో పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రేపు సాయంత్రం మహబూబాబాద్ లో జరిగే బహిరంగ సభ లో పాల్గొంటారు.

## న్యూయార్క్ స్టేట్ డ్రాఫ్టింగ్ బిల్లు కార్యాలయంపై సైబర్ దాడి

### బిల్లు ముసాయిదా వ్యవస్థ నిలిపివేత

న్యూయార్క్:

న్యూయార్క్‌లోని స్టేట్ డ్రాఫ్టింగ్ బిల్లు కార్యాలయంపై బుధవారం తెల్లవారుజామున సైబర్ దాడి జరిగింది. ఈ సమయంలో దాడి పరిధి స్పష్టంగా లేదు. అయితే బుధవారం ఉదయం నుండి బిల్లు ముసాయిదా వ్యవస్థను నిలిపివేసి నట్లు అధికారులు తెలిపారు.

తరువాయి 2లో..

# 20 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

### మమ్ములనే ఆగంపట్టించే ప్రయత్నం చేశారు



### అయినా కాంగ్రెస్‌ను పడగొట్టే ఉద్దేశ్యం లేదు

### మేం ఊరుకున్నా.. రేపు మోడీ ఊరుకుంటాడా

హైదరాబాద్,ఏప్రిల్18(నినాదం న్యూస్):

- కక్షతోనే కవితపై లిక్కర్ కేసు పెట్టారు
- లోక్‌సభ ఎన్నికల తరవాత రాజకీయ గందరగోళం
- బిఆర్ఎస్ ఖచ్చితంగా 11 సీట్లు గెలవబోతోంది
- తెలంగాణలో పరిస్థితి మనకే అనుకూలంగా ఉంది
- 22నుంచి బస్సు యాత్రలు చేపడతాం
- బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్ సంచలన వ్యాఖ్యలు

పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ప్రతినిధులతో కేసీఆర్ చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ మనుగడపై కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందర గోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరార వుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతు న్నాయి. మరో మూడు స్థానాల్లో విజయావ కాశాలు ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు.

తరువాయి 2లో..

పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టు కార్డులు రాయాలి.

ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గందరగోళంలో పడుతుందని జోస్యం చెప్పారు. భవిష్యత్ మన దేనని పార్టీ నేతలకు కేసీఆర్ భరోసా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే.

తనతో ఇరవై మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం తమకు లేదన్నారు. కానీ మోదీ ఈ ప్రభుత్వాన్ని పడగొ ట్టకుండా ఉంటారా అని ప్రశ్నించారు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్ర దించాడు. ఇప్పుడే వద్దని వారించానని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.

## ఫ్లిప్‌కార్ట్, టాటా, బిగ్ బాస్కెట్‌పై ఈసీకి ఫిర్యాదు

న్యూఢిల్లీ, నినాదం న్యూస్:

ప్రముఖ ఈ-కామర్స్ కంపెనీల పై ఈసీకి ఫిర్యాదు నమోదైంది. ఏప్రిల్ 19న ఓటింగ్ రోజున డెలివరీ బాయ్‌లను నియమించుకు న్నందుకు ఎన్నికల కమిషనర్ సమాధానాలు కోరారు. ఎన్నికల సంఘం సూచనలను ఉల్లం ఘించిన కేసుల్లో ఈ ఫిర్యాదు చేరనుంది. వాస్త వానికి, ఓటింగ్ రోజున ఓటు వేయడానికి ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలనే సూచనలను ఖచ్చితంగా పాటించా లని ఎన్నికల సంఘం కోరింది.

02

## గూగుల్‌లో ఉద్యోగుల తొలగింపు!

న్యూఢిల్లీ, నినాదం న్యూస్:

టెక్ దిగ్గజం 'గూగుల్' మరోసారి ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. ఈ విషయాన్ని కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రూత్ పోరాట్ రాసిన అంతర్గత లేఖలో పేర్కొన్నారు. పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగా ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. 2024లో మరింత మంది ఉద్యోగులను తొలగిస్తామని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఇదివరకే వెల్లడిరచిన విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ 400 స్థానాల్లో గెలిచే అవకాశం లేదు

### మమతా బెనర్జీ కూడా చెబుతుంది

### బీజేపీ రాజ్యసభ సభ్యుడు ఎంపీ లక్ష్మణ్

వివరాలు 2లో..

## ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

### పలుచోట్ల అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

హైదరాబాద్
విజయవాడ(నినాదం న్యూస్):

తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్ల పక్రియ మొదలైంది. తొలిరోజు వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలు భారీ ర్యాలీలతో ఆర్వో కార్యాలయాల వద్దకు చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు. దీంతో అక్కడ కోలాహలం నెలకొంది. నోటిఫికేషన్ విడుదల కావడంతో ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లను కార్యాలయాల్లో రిటర్నింగ్ అధి కారులు స్వీకరించారు.

మల్కాజిగిరి లోక్‌సభ స్థానానికి భాజపా తరఫున మాజీ మంత్రి ఈటల రాజేందర్ నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణ (భాజపా), నల్గొండ లోక్‌సభ అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి (భాజపా) నామినేషన్లు దాఖలు చేశారు. భువనగిరి స్థానానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.



తరువాయి 2లో..

## పది లక్షల కోట్లు

### తొమ్మిది ఏళ్లల్లో తెలంగాణకి కేంద్రం ఇచ్చిన మొత్తం

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

తొమ్మిది ఏళ్లల్లో తెలంగాణకి పది లక్షల కోట్లు ఇచ్చింది కేంద్రం అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

వివరాలు 2లో..

## బిజెపికి తెలంగాణలో తిరుగులేదు

### 12 ఎంపి స్థానాలు గెల్చుకుంటున్నాం

- మల్కాజిగిలో ఈటెల భారీ మెజార్టీతో గెలుపు
- సికింద్రాబాద్‌లో నా గెలుపును ఎవరూ ఆపలేరు
- ఈటెల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కిషన్ రెడ్డి



ఎవరూ ఊహించని రీతిలో అత్యధిక స్థానాల్లో భాజపా విజయం సాధించబోతోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తాము ఎవరికీ బీ టీం కాదని చెప్పారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారాలు చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో 12కు పైగా స్థానాల్లో భాజపా విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాజకీయంగా ఈటల అనేక ఉద్యమాలు చేశారని.. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని చెప్పారు. మల్కాజిగిరిలో ఆయన్ను గెలిపిద్దామన్నారు.

హైదరాబాద్, నినాదం న్యూస్:

మాజీ మంత్రి, మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా నిర్వ హించిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఐకమత్యంతో పనిచే యాలని కార్యకర్తలు, నేతలకు పిలు పునిచ్చారు. నామినేషన్ వేసిన తర్వాత డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని అధిష్ఠానం సూచించిం దని.. కేడర్ అంతా ప్రచారంలో పాల్గొనాలన్నారు. ఇప్పటి వరకు దేశానికి ఏం చేశాం.. ఏం చేయబో తున్నామనేది ప్రజలకు వివరించాలని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక కూడా కీలక మని.. అక్కడ

తరువాయి 2లో..

## కేంద్ర నిర్ణయాలతో ప్రజల్లో ఆందోళన

### బిజెపి లక్ష్యంగా పోరాటంలో ముందున్న

వివరాలు 4లో..

## గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతులకు ఈ పరిస్థితి

### భూసార పరీక్ష కేంద్రాలను అందుబాటులోకి తెస్తాం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఈ భూసార పరీక్ష కేంద్రాలన్నీ మూత పడే స్థితికి వచ్చాయి.. వాటిని వెంటనే పునరుద్ధరింప చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాల్సివుందని ఆయన సూచించారు. నేల స్వభావం రైతుకు తెలిసినప్పుడు దానికి తగ్గ పోష కాలను, సేంద్రీయ ఎరువుల ద్వారా రసాయన ఎరువుల ద్వారా అవసరం మేరకు వాడుకొనే సౌలభ్యం రైతులకు అందుబాటులోకి తేవడం ద్వారా సాగు ఖర్చును గణనీయంగా తగ్గించవచ్చని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్, నినాదం న్యూస్:

వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో 2020- 21 సంవత్స రము వరకు వినియోగంలో ఉన్న 25 భూసార పరీక్ష కేంద్రాలను తిరిగి రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసు కోవాల్సిందిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మనిషి ఆరోగ్యాన్ని తెలుసుకోవడంలో రక్త పరీక్ష ఎలా ఉపయోగపడుతుందో.. నేల పోషక విలువలు గురించి

తరువాయి 2లో..

## నిప్పుల కొలిమిలా తెలంగాణ

### మండుటెండలతో భీతిల్లుతున్న ప్రజలు

ఆదిలాబాద్:

మండుటెండలతో తెలంగాణ జిల్లాలు నిప్పుల కొలిమిగా తయార య్యాయి. భానుడి ప్రతా పానికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఏప్రిల్‌లోనే ఎండలు అధికంగా ఉండడంతో వచ్చే నెలలో పరిస్థితిని ఊహించుకుని జనం భీతిల్లుతున్నారు. వారం రోజులుగా ఉష్ణోగ్ర తలు గరిష్ఠం 42 డిగ్రీల మధ్య నమోదవుతు న్నాయి. దీంతో ప్రధాన రహదారులు, వీధులన్నీ బోసిపోయి కర్ఫ్యూను తలపిస్తు న్నాయి. ఉపాధిహామీ, ఇతరత్రా పనులకు వెళ్లే కూలీలు ఎండ వేడిమికి తాళలేక ఇబ్బందులు పడుతున్నారు.

తరువాయి 2లో..

## చెర్నివ్ సిటీపై మిస్సైల్స్‌తో విరుచుకుపడుతున్న రష్యా

### 17 మంది మృతి, 60 మందికి గాయాలు



చెర్నివ్:

ఉక్రెయిన్ – రష్యా యుద్ధ దాడులు కొన సాగుతున్న వేళ.. తాజాగా ఉక్రెయిన్ లోని చెర్నివ్ సిటీపై రష్యా 3 మిస్సైల్స్ తో విరుచుకు పడిరది. రష్యా క్షిపణి దాడిలో కనీసం 17 మంది మరణించారు.

వివరాలు 4లో..

శుక్రవారం | తెలంగాణ
19-4- 2024
www.ninadam.co.in

# ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 నినాదం న్యూస్ :** లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం సమీకృత కలెక్టరు కార్యాలయపు సమావేశపు హాలులో పార్లమెంటు ఎన్నికలు నిర్వహణ ప్రక్రియపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడిందనీ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన ఉంటుందని, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందని తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 4 న ఓట్లు లెక్కింపు పక్రియ జరుగుతుందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల ప్రవర్తనా ఉల్లంఘన జరిగితే నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చనలని తెలిపారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు చేయడానికి అవకాశం ఉందని అన్నారు. రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు జారీ చేస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, సువిధ యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు, ప్రచారం నిర్బహించడానికి అనుమతి లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణకు నియమించిన టీములు నిరంతర పర్యవేక్షణ చేస్తాయని తెలిపారు. చెక్ పోస్ట్ లు వద్ద పటిష్ట నిఘా ఉండాలని, వాహనాలు తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు 50 వేల కంటే నగదు తీసుకెళ్తే తగిన ఆధారాలు చూపాలని, ఆధారాలు చూపకుంటే నగదు సీజ్ చేస్తామని, తదుపరి ఆధారాలు చూపిన పిదప విడుదల చేస్తామన్నారు. ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉన్నందున ఫిర్యాదు చేసేందుకు గ్రామ స్థాయిలో సి విజిల్ యాప్ పై అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామ పంచాయతీలో సి - విజిల్ సంబంధించిన పోస్టర్లను ఏర్పాటుతో పాటు ఎంపిడివో అధికారులు ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సి-విజల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులపై 100 నిమిషాలలో టీము విచారణ నిర్వహిస్తుందని, ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగినట్లు నిరూపణ జరిగితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరును ప్రతి ఒక్కరు పరిశీలన చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేరు లేని పక్షంలో ఆన్లైన్ ద్వారా కానీ దరఖాస్తు రూపంలో కానీ చేసుకోవాలని, నూతన ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ప్రతి బుధవారం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సమస్యలను తెలుసుకోవడంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫామ్ 6 ద్వారా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న 2 వేల మందికి ఎన్నికల గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని, గత పార్లమెంట్ ఎన్నికల్లో 65 శాతం ఓటింగ్ నమోదు అయ్యిందని ఈ సారి ఓటింగ్ శాతం పెంచడానికి అన్ని విధాల కృషి చేస్తున్నామని, ఓటింగ్ తక్కువ జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా స్వీప్ కార్యక్రమాలు, డిపిఆర్వో టీము ద్వారా కళాజాత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా, నిక్కచ్చిగా వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలో ఫ్రీ అండ్ ఫెయిర్ ఓటింగ్ జరగడమే మన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సుల్తాన్‌బజార్ బ్రాంచ్: చిరునామా: గ్రౌండ్ ఫ్లోర్, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, కోఠి, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500095, ఫోన్ నెం.: 040-24683003

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువవారికి: రుణగ్రహీతలు: 1(ఎ). మహమ్మద్ అఫ్జల్ ఖాన్, 10-3-298/2, ఫ్లాట్ నెం. 403, మెహర్ అబోడ్ అపార్ట్‌మెంట్స్, హుమాయూన్ నగర్, విజయ్ నగర్, హైదరాబాద్-500028, తెలంగాణ.
1(బి) అను ఖాన్, 10-3-298/2, ఫ్లాట్ నెం. 403, మెహర్ అబోడ్ అపార్ట్‌మెంట్స్, హుమాయూన్ నగర్, విజయ్ నగర్, హైదరాబాద్-500028, తెలంగాణ.
సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
మీలోని చిరునామా నెం. 1 వారు మా సుల్తాన్ బజార్ బ్రాంచ్ నుండి పొందిన క్రింద తెలిపిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు/వాయిదా/వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మరియు ఖాతాలు నిర్వహించుటలో సంతృప్తిగా లేనందున మరియు ఇన్‌కం రికగ్నిషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ విధానాలు, ఆర్‌బిఐ సూచనలను అనుసరించి మీ ఖాతా 28.02.2024 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. బకాయి మొత్తం తేది: 12.04.2024 నాటికి రూ. 15,79,409.13 (రూపాయలు పదిహేను లక్షల డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల తొమ్మిది మరియు పైసలు పదమూడు మాత్రమే)లను మీరు చెల్లించవలసి ఉన్నది.
పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీలో నెం. 1 నుండి బ్యాంక్‌కు చెందిన బకాయిల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

| సదుపాయ స్వభావము | ఎన్‌పిఎ తేది అనగా 28.02.2024 నాటికి రావలసిన బకాయి మొత్తం | 31.01.2024 నుండి 12.04.2024 వరకు లెక్కించని వడ్డీ | అపరాధ వడ్డీ | బ్యాంకుకు అయ్యే ఖర్చు/చార్జీలు | మొత్తం బకాయిలు |
|---|---|---|---|---|---|
| గృహ రుణము 560631000529754 | రూ. 15,52,166.13 | రూ. 27,015/- | రూ. 228/- | - | రూ. 15,79,409.13 |

బ్యాంకు నుండి పొందిన నగదు బకాయి మొత్తం తిరిగి చెల్లించడానికి హామీగా శ్రీ మహమ్మద్ అఫ్జల్ ఖాన్ మరియు శ్రీ అను ఖాన్ గార్లు క్రింద తెలియజేసిన స్థిరాస్తిని బ్యాంకుకు తనఖా పెట్టి తేది: 18.11.2009న డాక్యుమెంట్లు అమలు చేసినారు.
**తనఖా పెట్టిన స్థిరాస్తి ఈ క్రింది విధముగా ఉన్నది:**
హైదరాబాద్, హుమాయూన్ నగర్‌లో గల మెహర్ అబోడ్ అపార్ట్‌మెంట్ నందు 1177 చ॥అ॥ల విస్తీర్ణము గల నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నెం. 403, మున్సిపల్ ఇంటి నెం. 10-3-298/2 మరియు మొత్తం భూమిలో 35 చ॥గ॥ల విస్తీర్ణము అవిభాజ్యవాటా గల యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** స్టెయిర్‌కేస్ & కారిడార్, **తూర్పు:** 5'-0" వెడల్పు కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం రూ. 15,79,409.13లను తదుపరి వడ్డీ మరియు చార్జీలతో కలుపుకొని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా అమలు పరిచిన రుణ పత్రములలోని అంగీకరించిన వడ్డీ రేటు ప్రకారం మరియు నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.
ఈ నోటీసు స్వీకరణ తరువాత సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలపై ఎటువంటి లావాదేవీలు లేదా అమ్మకములు నిర్వహించుటకు మిమ్మల్ని నిషేధించుట/నిరోధించడమైనది.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.
తేది: 18.04.2024,
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## ఎన్ కౌంటర్ మృతుడు.. మావోయిస్టు నేత సుధాకర్

- గుర్తించిన కుటుంబ సభ్యులు
- పోస్టుమార్టం పూర్తి.. స్వగ్రామానికి డెడ్ బాడీ తరలింపు..!



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 నినాదం న్యూస్ :** మావోయిస్టు నేత, ఎన్ కౌంటర్ మృతుడు సిరిపల్లి సుధాకర్ అలియాస్ శంకర్ రావు మృతదేహాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు. మంగళవారం చత్తీ ఘడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా సమీప అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఎన్ కౌంటర్ లో కీలక నేతగా పేరున్న మావోయిస్టు సిరిపల్లి సుధాకర్ అలియాస్ శంకర్ రావు, అతని భార్య సుమన అలియాస్ రజిత మృతి చెందారు. గత నాలుగు రోజులుగా సుధాకర్ స్వగ్రామమైన చల్లగారిగలో ఉత్కంఠ నెలకొంది. మృతదేహాలను గుర్తించేందుకు బుధ వారం రాత్రి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కాంకేర్ జిల్లా కు బయలుదేరి వెళ్లారు. గురువారం సుమారు 12 గంటలకు చేరుకున్న బంధువులు అతడి ముక్కుకు ఉన్న రంధ్రం ఆధారంగా కుటుంబ సభ్యులు గుర్తించినట్లు తెలిపారు. ఈ ఎన్ కౌంటర్‌లో సుధాకర్ మృత్యువాత పడ్డారు అనే విష యం తెలియగానే కుటుంబ సభ్యు లు కొల్లుమన్నారు. పెద్ద ఎత్తున గ్రామ స్తులు సుధాకర్ ఇంటికి చేరుకుని తల్లి రాజ పోచమ్మను ఓదారుస్తూ ఉన్నారు. మావోయిస్టు నేత సుధాకర్ మృతదేహంతో పాటు అతని భార్య మృతదేహాన్ని తీసుకువచ్చేందుకు బంధువులు విశ్వ ప్రయత్నాలు చేస్తు న్నారు. ఆనవాలు చెప్పకుండా మృతదేహాన్ని ఇచ్చేందుకు అక్కడి పోలీసులు ససే మీరా అంటున్నట్లు తెలుస్తోంది.

## డార్కస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు...



**పరకాల ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** డార్కస్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వ ర్యంలో మై చోయిసెస్ ఫౌండేషన్ సంస్థ సహాయ సహకారాలతో, నడికుడ గ్రామంలో తండ్రులతో మరియు తల్లులతో గ్రామంలో బాలికలు మరియు స్త్రీల సురక్షితం కొరకు మరియు గ్రామా సురక్షితం కొరకు అంటే బాలికల పైన అత్యవచరాలు మరియు అక్రమ రవాణా ని అరికట్టటానికి వీరు వంతు సహాయసహకారాలు ఎలా అందించాలి మరియు మేము ఏమి చేస్తామో వివరించడం జరిగినది. మై చోయిసెస్ సంస్థ మరియు డార్కస్ స్వచ్ఛంధ సంస్థ ఈ గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా, గర్భంలో అడా శిశువు అని తెలిస్తే బ్రూన హత్యలు జరగకుండా, బాలికలను ఏడిపిస్తున్న, వెంబడించి వేధిస్తున్నా , సైబర్ నేరాలు ఎలా జరుగుతాయి అనే విషయాలు వివరించడం జరిగినది, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ . నారగాని అనిత, తాళ్ల లక్ష్మి తాళ్ల శ్యామ్ రాజ్ వీరమల్ల భగవాన్ రెడ్డి ఊర రవీందర్రావు బొమ్మ కోటి మారం మహేందర్ రెడ్డి బొమ్మ శ్రీనివాస్ భాస్కర్ బూర%శీ% మల్లయ్య బురం రాజయ్య, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధులుగా ఆలేటి.సుధాకర్ ఫీల్డ్ ట్రైనర్, నాగిళ్ల. ఐలయ్య ఫీల్డ్ వర్కర్ పాల్గొన్నారు..

## అభ్యర్థుల ప్రచార ఖర్చులపై లెక్క షురూ

### ఎన్నికల వ్యయ పరిశీలకులకునిగా సమీర్ నైరంతర్యా

**పెద్దపల్లిప్రతినిధి, ఏప్రిల్ 18( నినాదం న్యూస్):** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలో అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చులపై పరిశీలన మొదలుకానుంది. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకునిగా సమీర్ నైరంతర్యా ను ఎన్నికల కమిషన్ వ్యయ నియమించింది. గురువారం జిల్లా కలెక్టరేట్ లోపెద్దపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తో సమీర్ నైరంతర్యా సమావేశమయ్యారు జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ బృందాలు వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఎన్నికల వ్యయం పరిశీలకునికి వివరించారు. అనంతరం ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకుడు సమీర్ నిరంతర్యా పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ఎన్నికల వ్యయ పరిశీలకునికి వివరించారు . ఈ కార్యక్రమంలో డీసీవో శ్రీమాల, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సోషల్ మీడియా ఇంచార్జీ నరహరి తదితరులు పాల్గొన్నారు.

### కేవలం అధికార, ధన వ్యామోహంతోనే

# తమ నేతలపై నిందారోపణలు

**కాంగ్రెస్ నేతలపై టిఆర్ఎస్ నాయకుల ధ్వజం - దామరచర్ల జడ్పిటిసి ఆంగోతు లలిత హతీరాం, కుందూరు వీర కోటిరెడ్డి**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** కేవలం అధికార, ధన వ్యామోహంతోనే తమ నేతలపై నిందారోపణలు చేస్తున్నారని దామరచర్ల జడ్పిటిసి ఆంగోతు లలిత హతీరం నాయక్,అడవిదేవులపల్లి ఎంపీపీ బాలా జీ నాయక్, టిఆర్ఎస్ నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, బైరం సంపత్ లు విమర్శిం చారు.గురువారం పట్టణ బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్ రెడ్డి, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం పట్టణ బిఆర్ ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ తమ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని గత ప్రభుత్వాలు మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎంత సఫలం అయ్యాయో.. నల్లమోతు భాస్కర్ రావు ఎమ్మెల్యేగా వచ్చిన తర్వాత ఏ మెరుగు అభివృద్ధి చెందింది అన్నది ప్రజలకు తెలుసన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు పై విమర్శలు చేసిన స్కైలాబ్ నాయక్ మొన్నటి వరకు అధికార పార్టీలో ఉండి వారి కుటుం బ సభ్యులకు ఉన్నత పదవులను పొంది, లక్షలలో డబ్బులు తీసుకున్నప్పటికీ కేవలం పదవీ, అధికార కాంక్షతో పార్టీని ఫిరాయించి వారి మెప్పు కోసం ఇలాంటి వ్యక్తిగత దూషణలకు పూనుకున్నారని, అతని చరిత్ర కాంగ్రెస్ నేతలందరికీ తెలుసని, ఇప్పుడు అధికారంలో ఉన్న వారిని గత ఎన్నికల కంటే ముందు ఎంత ఘోరంగా దూషించారో సన్నాహక సమావేశంలో ఆసీనులైన ప్రతి ఒక్క బడా నేతకు తెలుసని ఎద్దేవా చేశారు.. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వారి కుటుంబానికి చేయించుకున్న మేలు, సమకూర్చుకున్న వనరులను విస్మరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా అసత్య, నిరాధార, వ్యక్తిగత దూషణలు ఆపకుంటే తమ పార్టీ కార్యకర్తలు వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో మిర్యాలగూడ దామర చర్ల మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై అపోహలు వద్దు

**జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్ దూరం - ముందు జాగ్రత్తగా పరీక్షలు చేయించుకుంటే నివారణ సాధ్యం - డాక్టర్ హరీష్ కంచర్ల**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** క్యాన్సర్ పై అపోహలు వద్దు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్ వ్యాధిని నయం చేయొచ్చని సీనియర్ క్యాన్సర్ స్పెషలిస్ట్, హెమటాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల అన్నారు.బ్లడ్ క్యాన్సర్లపై అవగాహన కల్పించేందుకు, గురువారం యశోద హాస్పిటల్, సోమాజిగూడ, హైదరాబాద్ వారి అధ్వర్యంలో సంక వైష్ణవి గ్రాండ్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన స్థానిక బ్లడ్ క్యాన్సర్ పై సర్వైవర్స్ మీట్ లో ఆయన మాట్లాడుతూ చికిత్స తర్వాత పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చన్నారు. బ్లడ్ క్యాన్సర్, హెమటోలాజిక్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారని, ఇది రక్తం, ఎముక మజ్జ లేదా శోషరస వ్యవస్థను ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్ అన్నారు. ఇందులో లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా వంటి వివిధ రకాల క్యాన్సర్లు ఉన్నాయన్నారు. దేశంలో సంవత్సరానికి 7.80 లక్షల కొత్త క్యాన్సర్ రోగులు నమోదు కాబడుతుండగా 4.80 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. వీరిలో అధిక భాగం రోగ నిర్ధారణలో అర్థం కాని స్థితిలో వ్యాధి ముదిరి మృత్యువాత పడుతున్నారన్నారు, దేశంలో ప్రతి 7 సెకన్లకు ఒక కొత్త రక్త క్యాన్సర్ నిర్ధారణ అవుతుందన్నారు. ప్రతి 20 సెకన్లకు ఒకరు బ్లడ్ క్యాన్సర్ తో మరణిస్తున్నారని తెలిపారు. బ్లడ్ క్యాన్సర్ బారిన పడిన వారికి పూర్తిగా నయం చేసే అవకాశం ఉందన్నారు.క్యాన్సర్ స్క్రీనింగ్, క్యాన్సర్ వ్యాక్సినేషన్ గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. యశోద హాస్పిటల్ లో క్యాన్సర్ రోగులకు నయం చేస్తున్నామని తెలిపారు. బ్లడ్ క్యాన్సర్ల లో సక్సెస్ రేట్స్ కీమోథెరపీ టార్గెటెడ్ థెరపీ ద్వారా 80-90% మించి వుంటుందని చెప్పారు. బ్లడ్ క్యాన్సర్ పరిశోధన చికిత్సలో తాజా పురోగతిని ఉన్నదన్నారు. ప్రస్తుతం వచ్చే మెజారిటీ బ్లడ్ క్యాన్సర్లు ఆధునిక కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ వంటి అత్యంత అధునాతన చికిత్సా ఎంపికలతో నయం చేయవచ్చు అన్నారు.ఈ టార్గెటెడ్ థెరపీలు ఈ ఇమ్యునోథెరపీల ద్వారా పొరుగు ఆరోగ్యకరమైన కణాలను ప్రభావితం చేయకుండా రక్త క్యాన్సర్ కణాలను ఎంపిక చేసి చంపుతాయన్నారు..మిర్యాలగూడ కి చెందిన 24 ఏళ్ల సాఫ్టువేర్ స్టూడెంట్ కి, 28 సంవత్సరాల బ్యాంకు ఎంప్లాయ్ కి ప్రాణాంతక అక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియా కోసం కీమోథెరపీ చేయించుకున్నారని, ఇప్పుడు పూర్తిగా ఆరోగ్యవంతంగా వున్నారన్నారు. జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్ దూరం చేయవచ్చు అన్నారు. సమావేశంలో రోగి తండ్రి, డాక్టర్ బాలాజీ నాయక్,కార్పొరేట్ రిలేషన్ మేనేజర్ పరమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాసిస్టు బిజెపిని ఓడించండి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్...**



**కేసముద్రం, ఏప్రిల్ 18, (నినాదం న్యూస్):** ఫాసిస్ట్ బిజెపి పార్టీని ఓడిం చాలని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ లో సిపిఎం పార్టీ నెల్లికుదు రు, కేసముద్రం మండలాల సర్వసభ్య సమావేశం కామ్రేడ్ మార్తి నేని పాపారావు అధ్యక్షతన జరిగింది.సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల ,శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మళ్ళీ పార్లమెంటు ఎన్నికల్లో అదే పాత నినాదాల కు కొత్త రంగులు ను అద్ది భూతద్దంలో పెట్టి హామీల వర్షం కురిపిస్తుందని ఆరోపించారు.ప్రధాని నరేంద్ర మోడీ గత ఎన్నికల ముందు స్విస్ బ్యాంకులో దాచిన నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున ఇస్తానని చెప్పి పది సంవత్సరాలు కావస్తున్న ఏ ఒక్క ఖాతాలో 15 లక్షలు పడలేదని ఆరోపించారు. రైతులకు వ్యతిరేకమైన రైతు నల్ల చట్టాలను తీసుకొచ్చి సంవత్సరంన్నర కాలంలో ఢిల్లీలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ధర్నాలు చేస్తున్న కాలంలో 750 మంది రైతులను చంపిన ఘనత మోడీ ప్రభుత్వానిదే అని ఆరోపిస్తూ ఆయనకు రైతుల ఉసురు తాకుతుందని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపో తుంటే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ,లక్షల కుటుంబా లను రోడ్డుపాలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను బిజెపి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా చేసి కార్మికులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు.మతాల పేరుతో మణిపూర్ లో మైనార్టీ , క్రైస్తవులపై దాడులు చేసి మహిళలను వివస్త్రలుగా చేసి మారణ హోమం సృష్టిస్తుంటే మోడీ ఎందుకు మాట్లాడరని, ఆ రాష్ట్రానికి ప్రధానమంత్రి కాదా అని ఆయన ప్రశ్నించారు.మహబూబా బాద్ జిల్లాలోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని మేము రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని చెప్పిగతంలో హామీ ఇచ్చి ఇప్పటివరకు ఉక్కు ఫ్యాక్టరీ ఊసే ఎత్తని బిజెపికి ఓట్లు అడిగే నైతికహక్కు లేదని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల చేతిలో బిజెపికి గుణపాఠం తప్పదని సాదుల శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి రాజన్న, కేసముద్రం,నెల్లికుదురు మండలాల సిపిఎం పార్టీ మండల కార్యదర్శులు మోడెం వెంకటేశ్వర్లు, పేరుమాండ్ల తిలక్ బాబు, వివిధ మండలాల ,మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకూబ్ రెడ్డి ,చాగంటి కిషన్, వేల్పుగొండ సావిత్ర, కావటి నరసయ్య, గొడిశాల వెంకన్న,ఇసం పెల్లి సైదులు,పేరుమండ్ల బాబు గౌడు, నరసయ్య, సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు, కదిరి రాజు, ముద్ర కోల శ్రీను, లక్ష్మి ,నరసమ్మ, రాజు ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ టెన్షన్.. టెన్షన్..

### మావోయిస్టు అడ్డాలను చుట్టుముట్టిన పోలీసులు

**నినాదం న్యూస్ చత్తీస్ ఘడ్ :** భారీ ఎన్‌కౌంటర్ తర్వాత ఛత్తీస్‌గడ్ బస్తర్ అడవుల్లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. టెన్షన్ సిచ్యువే షన్స్ కంటిన్యూ అవుతు న్నాయి. టెన్షన్..టెన్షన్..ఏ క్షణంలో ఏం జరుగుతుం దోనన్న ఆందోళన కొనసాగుతోంది.ఎన్‌కౌంటర్ తర్వాత కూడా భద్రతాబలగాల కూంబింగ్ కొనసాగుతోంది. బస్తర్ అడవులను జల్లెడ పడు తున్నాయి భద్రతాబల గాలు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన 29మంది నక్సలైట్ల డెడ్‌బా డీలకు కాంకేర్‌లో పోస్ట్‌మార్టం నిర్వహించారు. ఎన్‌కౌంటర్ సమయంలో 70మందికిపైగా నక్సల్స్ ఉన్నట్లు అంచనా వేస్తున్నారు పోలీసులు. కాల్పుల్లో చనిపోయిన మావోయిస్టుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**4 గంటలు హోరాహోరీగా కాల్పులు....** డీఆర్జీ, బీఎస్ఎఫ్ జవాన్లు కలసి ఈ ఆపరేషన్ చేసినట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. భద్రతాబలగాలు నక్సల్స్‌ను చుట్టుముట్టగానే ఎదురుకా ల్పులు జరిగాయని.. నాలుగు గంటల పాటు హోరాహోరీగా కాల్పులు జరిగినట్లు చెప్పారు.

ఘటనా స్థలంలో ఏడు ఏకే 47లు, మూడు LMGలు, మూడు ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, రెండు పిస్టల్స్, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, రెండు 303 రైఫిళ్లు స్వాధీనం చేసుకున్నారు.ఎన్‌కౌంటర్ సమయలో ఘటనాస్థలంలో పలువురు మావోయిస్ట్ అగ్రనేతలు ఉన్నట్లు ఉన్నట్లు తెలు స్తోంది. మృతుల్లో మావోయి స్ట్ నార్త్ బస్తర్ డివిజన్‌కు చెందిన డివిజనల్ కమిటీ సభ్యులు శంకర్, లలిత ఉన్నట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన తలపై 25లక్షల రివార్డ్. ఎన్‌కౌంటర్‌లో ఏపీకి చెందిన అగ్రనేత సుగులూరి చిన్నన్న అలి యాస్ శంకర్‌రావు ఉన్నారు. ఆయనపై 25 లక్షల రివార్డు ఉంది. ఇద్దరు తెలంగాణ వాసులను కూడా గుర్తించారు.జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగకు చెందిన సిరిపెల్లి సుధాకర్ అలియాస్ శంకర్ రావుతో పాటు ఆయన భార్య, ఆదిలాబాద్ జిల్లా హత్నూర్‌కు చెందిన దాస ర్వర్ సుమన అలియాస్ రజిత కూడా మృతి చెందినట్లు తెలుస్తోంది.

**సమాచారం ఇస్తే 5లక్షల నగదు, ఉద్యోగం...** లోక్‌సభ ఎన్నికల వేళ జరిగిన బస్తర్ ఎన్‌కౌంటర్ సంచలనం సృష్టిస్తోంది. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతాబలగాలు ఆపరేషన్ బస్తర్‌ను కంటిన్యూ చేస్తున్నాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతాల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది. మావోయిస్టుల సమాచారం అందించినవారికి 5లక్షల నగదు, ఉద్యోగం ఇస్తామంటూ ప్రకటించారు ఛత్తీస్‌గడ్ పోలీసులు.

## అంగన్వాడి కేంద్రాలలో కుళ్ళిపోయిన గుడ్లు..

**చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ప్రశాంత్ డిమాండ్**



**పరకాల ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** పిల్లలకు బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల్లో సరఫరా చేసే గుడ్లు కుళ్ళిపోయి దుర్వాసన వస్తున్నాయని అధికారులు పర్యావేక్షణ లేకపోవడం వల్లే ఇలా జరుగు తుందని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం పరకాల పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లను సంద ర్శించడం జరిగింది. పౌష్టికారం కోసం అందిస్తున్న గుడ్లు, కుళ్లిపోయాయని, ఆరోగ్యంగా ఉండాలని, పౌష్టికాహారం అందిస్తున్నామని ప్రభుత్వం చెప్తుంటే దుర్వాసన కూలిపోయిన గుడ్లు తిని ఏ రకంగా ఆరోగ్యంగా ఉంటారని ఇవి తినడం వల్ల అనారోగ్యాలను బారిన పడుతున్నారని, పట్టణంలోనే ఇలాంటి సమస్య వస్తుంటే గ్రామాలలో పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదని, అధికారుల పర్యవేక్షణ కరువైందని, కుళ్లి పోయిన గుడ్లు సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్ చేశారు

## పేదలకు అండగా ఉండే సిపిఎంను గెలిపించండి



**నూతనకల్ ఏప్రిల్ 18 నినాదం న్యూస్:** ప్రజల హక్కుల కోసం ఉద్యమాలు, పోరాటాలు చేసే సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర సిపిఎం కమిటీ కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి గురువారం మండల విలేకరుల సమావేశంలో అన్నారు. ప్రజలకు కష్టం,నష్టం వచ్చిన అండగా నిలబడే పార్టీ ఒకే ఒక్క సిపిఎం పార్టీ అని అసెంబ్లీ ఎన్నికల్లో బూటపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దన్నారు. అదేవిధంగా ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దండుకున్న బీఆర్ఎస్ కు ఈ పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని,మతోన్మాద బిజెపిని ఓడించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 19న ఎంపీ అభ్యర్థి ఎండి జాంగిర్ నామినేషన్ కార్యక్రమంలో వేలాదిమంది పాల్గొనాలని భువనగిరిలో జరిగే నామినేషన్ కార్యక్రమానికి పోలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోట గోపి, నరసింహారావు, రజిత, నూతనకల్,మద్దిరాల మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, కాటేపల్లి భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ, మధు, శంకర్, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

నినాదం

## సంపాదకీయం

# వివేకంతో ఓటేసే సమయమిది!

దేశంలో శుక్రవారం తొలిదశ సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ జరుగబోతున్నది. మరో ఐదేళ్ల పాటు మనమంతా ఎవరి పాలనలో ఉండాలో..ఎవరైతే ప్రజలకు, దేశానికి అవసరమో గుర్తించి ఓటేయడం అలవాటు చేసుకోవాలి. ఓటును అమ్ముకోవడమా లేక నమ్ముకోవడమా అన్నది భారతీయులు గుర్తించాలి. ఉన్నంతలో ఎవరు మంచో ..ఎవరు చెడో బేరీజు వేయాలి. ఆయా రాంగాలను తీసుకుని చర్చ చేయాలి. లేదా తెలిసిన వారితో చర్చించాలి. ఏడుదశల్లో జరిగే ఎన్నికల్లో అన్ని పార్టీల రంగు,రుచి ప్రజలకు తెలుసు. ప్రాంతీయ పార్టీలతో పాటు, జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిల పాలన కూడా చూశాం. ఇందులో ఎవరు ప్రజలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారో అన్నది చూడాలి. ఎందుకంటే గత పదేళ్ల మోడీ పాలనను బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది. అలాగే అంతుకుముందు పదేళ్ల యూపిఎ పాలనను కూడా బేరీజు వేసుకోవాలి. మోడీ పదేళ్ల పాలనలో నిరుద్యోగం పెరిగిందే తప్ప తగ్గలేదు. నిరుద్యోగం రూపుమాపే చర్యలు తీసుకోలేదు. ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై జాతీయస్థాయి ఉద్యమం చేసేంతగా సమస్యలు ఏర్పడ్డాయి. విపక్షాలను కూడా ప్రజలు నమ్మడం లేదు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తున్నారా..అంటే అదీలేదు. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్ధానికి కదిలినా ప్రజలు నమ్మడం లేదు. ఎందుకంటే రాష్ట్రాల్లో ఇష్టం వచ్చినట్లుగా పాలన చేస్తూ...అప్పుల ఊబిలోకి నెడుతూ.. డబ్బుల పందేరాన్ని సంక్షేమం, అభివృద్ధిగా చూపస్తున్న పాలకులు తీరును గుర్తించాలి. దేశంలో వివిధ సమస్యలపై ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసి పోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం ద్వారా పాలకుల దుర్నీతిని ఎండగట్టాలి. ఇప్పుడు ఓటుకాలం కనుక మనం ఆలోచించి ఓటేయాల్సి ఉంది. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతకృతను క్యాష్ చేసుకోవాలని బిజెపి చూస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో రేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు వస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై లెఫ్ట్ అనుబంధ సంస్థలు ముందునుంచీ ఉద్యమిస్తున్నా ఫలితం కానరావడం లేదు. ప్రజలు ఈ సమస్యలపై ఎవరికి వారు అంచనా వేసుకోవాలి. ఎవరికి ఓటు వేస్తే మన జీవితాలు, దేశం పదిలంగా ఉంటుందో ఆలోచన చేయాలి. గతంలో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వచ్చిన ఆఫలితం దక్కలేదు. ఈ సమస్యలన్నీ పోటీ చేస్తున్న అభ్యర్థుల ముందుంచాలి. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితి దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిరది. 2022 నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ ప్రగ్భాలు పలుకుతున్నాడని, కానీ మరోపక్క గత ఏడాదిన్నరలో గ్రామీణ ప్రాంతాల వారి ఆదాయం తగ్గిందని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని విపక్షాలు గుర్తుచేశారు. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. దేశంలో రైతుల వద్ద భూములను బలవంతంగా లాక్కొంటున్నారు. నరేగా కేటాయింపులను 50శాతం తగ్గించారని, ఫలితంగా 20 రోజుల మాత్రమే పని ఉంటుందని అన్నారు. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారని, బిజెపి వారిపై దాడి చేస్తోందని విమర్శిస్తున్నారు. రైతులు, కార్మికులు సమస్యలతో సతమతమవుతున్నారని, మోడీ పాలన అన్ని రంగాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శలు పెరిగాయి. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోందని, ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారు. దేశం మొత్తంగా తిరోగమనంలో వుందని, అన్ని రంగాలను ధ్వంసం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. నిరుద్యోగం పెరిగిందని, ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటీకరణ చూశారు. కార్పొరేట్ శక్తులను ప్రభుత్వ పాలనలోకి తీసుకొచ్చేందుకు మోడీ తహతహలాడుతున్నారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు.ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయని మండిపడుతున్నారు. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. టోకు ధరల సూచి ఆందోళనకరంగా ఉంది. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. ఈక్రమంలో ప్రజలు ఈ సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి. ఎవరు గెలిస్తే మాకేంటన్న ధోరణి నుంచి బయటపడాలి. ఆలోచన చేయాలి. వివేకంతో ఓటేయాలి.

# కేంద్ర నిర్ణయాలతో ప్రజల్లో ఆందోళన

### మండిపడుతున్న ప్రజలు, ప్రతిపక్షాలు
### బిజెపి లక్ష్యంగా పోరాటంలో ముందున్న పార్టీలు

**న్యూఢిల్లీ:** బిజెపిని ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఈ ఎన్నికల్లో కసలివచ్చే పార్టీలతో ఇండియా కూటమి పోటీ చేస్తోంది. తాజాగా వ్యవసాయ విధానంపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. సమాఖ్య స్ఫూర్తికి బిజెపి విఘాతం కలిగిస్తుందని విపక్ష పార్టీలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. సాగునీటి విధానాల్లో కేంద్రంలోని ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఉమ్మడి ఎపి నేతలు మండిపడుతున్నారు. 2,21,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం ఉన్నా.. 1,80,000 మెగావాట్లను మాత్రమే దేశం వినియోగించుకుంటోందని, సగం దేశం చీకట్లో మగ్గుతోందని ఆరోపిస్తున్నారు.. మిగులు విద్యుత్‌ను కూడా వినియోగించుకోలేని దౌర్భాగ్యంలో ఉన్నామని అంటున్నారు. దేశంలో 70వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నాయని, కానీ, సాగునీటిని పూర్తిగా వినియోగించుకోవడం లేదని మండిపడుతున్నారు. జాతీయ ప్రత్యామ్నాయం కోసం ఇదే సరైన సమయమని దేశంలోని అనేక పార్టీలు యోచిస్తున్నాయి. కాంగ్రెస్ కూడా ఇందుకు వ్యూహం పన్నుతోంది. విద్యుత్ మీటర్ల బిగింపును ఇప్పటికే వ్యతిరేకిస్తున్నారు. టిఆర్ఎస్..దీనిపై ఘాటుగానే కేంద్రాన్ని తూర్పారబట్టింది. ఎపిలో మాత్రం విద్యుత్ మీటర్ల బిగింపును ప్రభుత్వమే ముందుకు తీసుకుని వెళుతోంది. వ్యవసాయం రాష్ట్రాల సబ్జెక్టు అయినా వాటిని సంప్రదించకుండా ఆర్డినెన్స్‌లు తేవడం సమాఖ్య వ్యవస్థకు విఘాతం అని విపక్షాలు ముక్తకంఠంతో నినదిస్తున్నాయి. రైతులను కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు బానిసలుగా మార్చేలా కేంద్రం కుట్రలుచేస్తోందని మండిపడుతున్నారు. రైతులకు ఇప్పుడు దక్కుతున్న కనీస మద్దతు ధర దక్కదు. ఆహార భద్రతకు ముప్పు తెస్తాయి. వ్యవసాయ రంగానికి, రైతులకు, ప్రజలకు నష్టం చేసే విధానాల వెనుక కార్పొరేట్ల ఆశ్రితపక్షపాతం కనిపిస్తోందని విపక్షాలు ముక్తకంఠంతో నినదిస్తున్నా కేంద్రం మెదలు వంచలేక పోతున్నాయి. తమది రైతు ప్రభుత్వమని చెబుతున్న వైసిపి...కేంద్రంలో బిజెపితో అంటకాగేందుకు, రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టేందుకు వెనుకాడడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు అధ్యక్ష పాలనకు బిజెపి పావులు కదుపుతోందన్న వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం జాతీయ పార్టీలే పోటీ చేసే అవకాశం ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికలకే ప్రాంతీయ పార్టీలు పరిమితం కావాల్సి ఉంటుంది. జాతీయ పార్టీలుగా పాలన చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజల అవసరాలు గుర్తించడంలో విఫలమయ్యాయని ఇతర పార్టీలు పదేపదే విమర్శిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వంపై అందరికీ వ్యతిరేకత ఉన్నా గంట కట్టేదెవరన్న పద్దతిలో రాజకీయాలు నడుస్తున్నాయి.



# అట్టడుగు వర్గాలకు చేయూత ఏదీ

### శ్రామికులకు అండగా పోరాటాలు

**న్యూఢిల్లీ:** సామాజిక న్యాయం అంటే సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం. అంటరానితనం, కుల వివక్ష అంతం కావాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' రూపొందడం విధానాల మార్పు ద్వారానే సాధ్యం. గిరిజనులు కేంద్రీకరించివున్న 30 మండలాల్లో సగం ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడంలేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికులకు కనీసవేతనం 18 వేలు చెల్లించడంతో పాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం. అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండిరచడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించింది. యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పాయ్ ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తో పాటు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 2014లో హామీనిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుంది. సంపన్నుల కొమ్ముకాసే చర్యలవల్ల కొద్దిమంది కోటీశ్వరుల వుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి. అది ప్రత్యామ్నాయ రాజకీయ విధానాల ద్వారానే సాధ్యం.

## సిఎం జగన్‌పై రాయి దాడి కేసు - వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

విజయవాడ, : సీఎం జగన్‌పై రాయిదాడి కేసులో అనుమానితుడిని విజయవాడ అజిత్‌సింగ్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం యువకుడిని కోర్టులో హాజరుపర్చారు. సీఎంపై రాయి విసిరింది అతనేనని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు పోలీసులు సింగ్‌నగర్ వడ్డెర కాలనీకి చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. మరో వైపు.. రాయి దాడి వ్యవహారంపై విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలైంది. పోలీసుల అదుపులో ఉన్న ఆరుగురి వివరాలు తెలపాలంటూ న్యాయవాది సలీం ఈ పిటిషన్ వేశారు. న్యాయవాది కమిషనర్‌ను నియమించాలని పేర్కొన్నారు. ఇంకెవరిని ఇరికిస్తారో అనే భయంతో కాలనీ వాసులు కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. రెండు, మూడు వీధులు జన సంచారం లేక నిర్మానుష్యంగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో పోలీసుల అదుపులో ఉన్న అనుమానితుల వివరాలు తెలపాలంటూ న్యాయవాది సలీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# ఎపిలో విస్తృతంగా సోదాలు

### భారీగా లిక్కర్ డంప్ స్వాధీనం

**ఒంగోలు:** దేశవ్యాప్తంగా ఎన్నికల వేళ సోదాలు విస్తృతంగా చేపట్టారు. ఎన్నికల్లో డబ్బుతో పాటు మాదక ద్రవ్యాలు, ఇతర తాయిలాల ప్రభావాన్ని నిరోధించేందుకు శక్తికి మించి పని చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీలో చేపట్టిన తనిఖీల్లో.. ప్రకాశం జిల్లాలో అక్రమంగా పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన లిక్కర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్శి నియోజకవర్గం ముండ్లమూరులోని గవర్నమెంట్ మద్యం షాపు నుంచి కారులోకి మద్యం కేసులు డంప్ చేస్తుండగా.. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడి చేసి 20 కేసులను పట్టుకున్నారు. కారు డ్రైవర్ శ్రీరామ్ కొండయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా.. మండలంలోని పెదఉల్లగల్లు పంచాయతీ పరిధిలోని లక్ష్మీ నగర్‌కు తీసుకెళ్తున్నట్లు చెప్పాడు. ఆ ప్రాంతంలో నివాసం ఉండే ఈరంరెడ్డి మాలకొండారెడ్డి ఇంట్లో తనిఖీ చేయగా 223 లిక్కర్ కేసులు బయటపడ్డాయి. ముండ్లమూరు, పెదఉల్లగల్లు, మారెళ్ల గ్రామాల్లోని గవర్నమెంట్ లిక్కర్ షాపుల నుంచి ఈ మద్యాన్ని నిందితులు సేకరించారు. ఈ స్కెచ్‌కు సూత్రధారిగా భావిస్తున్న మేడం రమణారెడ్డి, లిక్కర్ నిల్వ చేసిన మాలకొండారెడ్డి, మద్యం రవాణా చేసేందుకు యత్నించిన డ్రైవర్ కొండయ్య, వీరికి సహకరించిన చిన్నబాల అనే వ్యక్తి, మూడు షాపుల్లో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు గండి జక్రయ్య, షేక్ అంజిబాబు, గోపిరెడ్డి వెంకటరెడ్డిలతో పాటు ఆరుగురు సేల్స్‌మన్‌పై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్ వెల్లడిరచారు. రమణారెడ్డి, అంజిబాబులు తప్ప మిగిలిన వారిని అరెస్టు చేశామన్నారు. 11,825 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ.20.63 లక్షలు ఉంటుందని అధికారులు వివరించారు. ప్రభుత్వం అక్రమ నిల్వ, సరఫరాపై సీరియస్‌గా ఉందని.. పైగా ఎన్నికల సీజన్ నడుస్తుందని? ఎవరు తప్పుడు పనులు చేసినా కఠిన సెక్షన్లు పెట్టి లోపల వేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

(ఆధ్యాత్మిక చింతన )

## మనిషి మస్తిష్కం ప్రత్యేకం!

**జ్ఞాన భండారం మనిషి మస్తిష్కం. కరుణ కురిపించేవి కళ్లు,మంచి బోధనలు చేసేది నోరు, సేవలు చేసేవి చేతులు, రక్షణ కల్పించేవి బాహువులు, అక్కున చేర్చుకునేది హృదయం. శక్తిని, యుక్తిని, అనురక్తిని ఇచ్చేవి ఇతర అవయవాలు. వీటన్నింటి మూలాలు పాదాల్లో కేంద్రీకృతమై ఉంటాయని వైజ్ఞానిక శాస్త్రం చెబుతోంది. ఆ పాదాలు ఎల్లవేళలా భూమితో అనుసంధానమై ఉంటాయి. అన్ని శక్తులకు ఆలవాలమైన భూమి నుంచి నిత్యం వెలువడే సానుకూల తరంగాలు పాదాల్లోనే నిబిడీ కృతమై ఉంటాయి. అంటే పాదాలు మనిషిలోని అన్ని శక్తులకూ ఆలంబనలు. అందుకే పాదాలకు నమస్కరిస్తే మూర్తీభవించిన అన్ని లక్షణాలకూ ఏకకాలంలో నమస్కారం చేసినట్టే. అధర్వణ వేదంలో పాదనమస్కార విధులు, ప్రయోజనాల వివరణ ఉందన్నది వేద వేత్తలు చెబుతున్న మాట. పెద్దలు మనకంటే ఎక్కువ కాలం ఈ భూమిపై జీవించారు. ఎక్కువ జ్ఞానాన్ని, అనుభవాన్ని గడిరచారు. అనేక శక్తులను కూడగట్టుకున్నారు. కాబట్టి, వారి పాదాలకు గౌరవసూచకంగా నమస్కరిస్తే, వారి మార్గాన్ని అనుసరిస్తున్నామనే సంకేతాన్ని వారికి ఇచ్చినట్లు అవుతుంది. అది నిరహంకార తత్వానికి నిదర్శనం.**



# ఎపిలో వేడెక్కిన రాజకీయం

### నోటిఫికేషన్ రాకతో మరింత సందడి
### అమరావతిపైనే విపక్షం దృష్టి

**అమరావతి:** ఎన్నికల సందడి మొదలయ్యింది. ఇప్పటికే ప్రధాన పార్టీల నేతలు ప్రచారంతో హోరెత్తిస్తున్నాయి. నామినేషన్లు వేసేందుకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ క్రమంలో ఎపిలో చంద్రబాబు, జగన్ పాలనను బేరీజు వేసుకుని ప్రజలు తమ ఓటు హక్కును ఎవరికి వేయాలని ఇప్పటి నుంచే చర్చించాలి. ఇందులో ఇరు పార్టీలకు పరోక్షంగా బిజెపి మద్దతు ఉండనే ఉంది. ఇప్పుడు బిజెపి టిడిపితో కూడా కలసి రాజకీయం చేస్తోంది. అందుకే రాజకీయ పార్టీల నేతలు చెప్పే మాటలు గుడ్డిగా నమ్మరాదు. ఎందుకంటే సాక్షాత్తు ప్రధానమంత్రి ప్రారంభించిన రాజధాని అమరావతి నిర్మాణం గందరగోళంలో పడిరది. ఐదేళ్లుగా రాజధాని లేకున్నా.. దాన్ని నిర్మించకున్నా బిజెపి కిమ్మనలేదు. ఇక్కడి స్థానిక నేతలు విమర్శలు చేసినా కేంద్రంలోని పెద్దలు మాత్రం నోరు మెదపలేదు. కారణం జగన్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారమే కారణం. అందుకే కేంద్రం నోరు విప్పలేదు. పోలవరంలో ముంపునకు గురైన లక్షలాది ఆదివాసులకు సరైన పరిహారం అందక కన్నీళ్లు పెట్టుకున్నా కూడా జాతీయ ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్న బిజెపి సడిచేయలేదు. వరదలు వచ్చినప్పుడు నిర్వాసితుల నానా కష్టాలు పడ్డా కేంద్ర రాష్ట్రాలు చోద్యం చూశాయి. పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీ కరణ చేస్తున్నా జగన్ నోరు మెదపలేదు. కనీసం ఉక్కును కాపాడుకునేందుకు పోరాడలేదు. రాయలసీమ జిల్లా కర్నూలులో హైకోర్టు కల నెరవేరలేదు. వెనుకబడ్డ ప్రాంతాలు ఉత్తరాంధ్ర రాయలసీమల కు ప్రత్యేక ప్యాకేజీ అందనేలేదు. కృష్ణపట్నం ఓడరేవు చౌకగా అమ్మేశారు. తీర ప్రాంతమంతా కాలుష్య కారక ఫార్మా కంపెనీలు, ఇతరత్రా పరిశ్రమలతో మత్స్యకారులు, తీర ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నా పట్టింపు లేకుండా పోయింది. వీటికి తోడు అణువిద్యుత్ ప్రాజెక్టులు ఆంధ్ర ప్రజల నెత్తిన పెనుభూతంగా వేలాడు తున్నాయి. కులం ప్రాతిపదికన గ్రామాల్లో ఓట్లు చీల్చేస్తున్నారు. కులాలు, ప్రాంతాలుగా ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్నారు.అలాగే డబ్బులకు, మందు సీసాలకు ప్రజలు అమ్ముడు పోవడంతో ఓట్లను రాబట్టుకోవచ్చన్న దురాలోచనలో నేతలు ఉన్నారు. ఈ దుస్థితి నుంచి బయటపేడందుకు ప్రజలు ఆలోచన చేయాలి. తమ ఓటు విలువైందని గుర్తించాలి. తప్పకుండా ఓటు వేయడంతో పాటు సమర్థులా కాదా అన్న వివేచనతో ఓటు చేయాలి.



## ప్రజాసేవలో ఉండే నాయకుడు

# లక్ష్మారెడ్డిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):**
మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా గురువారం 125 - గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్, బేకరీ గడ్డ, ఎన్టీఆర్ నగర్లలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవులతో సంబంధం లేకుండా గత 20 ఏళ్లుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు, ఎన్నో ఉపాధి కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తే మన బస్తీలు, కాలనీలు రెట్టింపు వేగంతో అభివృద్ధి చెందుతాయన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు మన ప్రాంతానికి చెందినవారే కాదు, ఇక మన సమస్యలు వారికి ఎట్ల తెలుస్తాయి, ఎట్లా పరిష్కరిస్తారు. పార్లమెంట్లో తెలంగాణ గొంతుకై నిలిచేందుకు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి అభివృద్ధిని కోరుకుంటూ ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజల సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరుస శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు విజయ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్, ఇబ్రహీం, చెట్ల వెంకటేష్, మూసా ఖాన్, దిలీప్, బాబీ చౌదరి, బోయిని మహేష్, వీరన్న, లింగం, కరుణాకర్, మనీ, ఊర్మిళ, రమాదేవి, సాజిదా బేగం, శివ శెట్టి తదితరులు పాల్గొన్నారు.





## కేంద్రంలో ముచ్చటగా మూడోసారి బీజేపీ ప్రభుత్వం

### -బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 నినాదం న్యూస్:**
కేంద్రంలో ముచ్చటగా మూడవసారి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రావాలని బిజెపి బలపరిచిన చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ధారూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ధారూర్ మండలంలోని హరిదాస్ పల్లి, చింతకుంట గ్రామాల్లో ఇంటింటికి బిజెపి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది, పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తూ కరోనా లాంటి కష్ట సమయంలో కూడా ప్రపంచ దేశాలు అందించలేని సేవలు భారత ప్రభుత్వం అందించిందని నిత్యవసర సరుకులు కూడా ఉచితంగా ఇచ్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కుతుందని దేశ ప్రజలే తన కుటుంబం గా భావించే భారతీయ జనతా పార్టీనీ బలపరుస్తూ బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేసి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుకున్నారు, ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పాండు గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, ధారూర్ మండల అధ్యక్షులు ఎం రమేష్, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయి గౌడ్, సీనియర్ నాయకులు విశ్వనాథం, మండల ఉపాధ్యక్షులు మహేష్, సీనియర్ నాయకులు అనిల్ గౌడ్, రమేష్, శివ మరియు వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్నవారిని జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు తీసుకువెళ్లవద్దు

### -జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 నినాదం న్యూస్:**



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జాతీయ ఉపాదిహామీ పథకం క్రింద చేపట్టిన పనులకు అనారోగ్యంతో ఉన్న లేబర్ ను ఎట్టిపరిస్థితిలో పనిలోకి తీసుకోవద్దని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం టెలి కాన్ఫరెన్సు ద్వార మాట్లాడుతూ జిల్లాలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా డిజిట్ నోటిఫికేషన్ విడుదల అయినదని, అట్టి నోటిఫికేషన్ ను ప్రతి ఏంపిడిఓ, తహసిల్దార్, ఆర్డిఓ, ప్రతి గ్రామపంచాయతి కార్యాలయం నందు డిస్ప్లే చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. లేబర్ మొబిలైసేషన్ జరగాలి, వేసవికాలంను దృష్టిలో ఉంచుకొని అనారోగ్యంతో బాధపడే లేబర్ ను పనిలో తీసుకోరాదని, యాక్టివ్ గా ఉన్న లేబర్ ను పనిలోకి తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ పొలాలకు వెళ్ళే రోడ్లను బాగు చేయడం, ముండ్ల పొదలు తొలగించడం, ఇరిగేషన్, నీటి పొదుపుకు సంబంధించిన పనులు గ్రామాలకు ఉపయోగపడే పనులు జరగాలని, ఇప్పటి వరకు పూర్తి అయిన పనులకు తప్పని సరిగా ఎఫ్ టిఓ జనరేట్ చేయాలనీ అన్నారు. ప్రణాళిక ప్రకారం పనులు చేస్తే లక్ష్యం చేరుకోవచ్చని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులో డిఆర్డి ఏ శ్రీనివాస్, డిపిఓ జయసుధ , సంబంధిత అదికారులు తదితరులు ఉన్నారు.

## 20న ధారూర్ మండల కేంద్రంలో బిజెపి ప్రజా ఆశీర్వాద సభ

### -బిజెపి వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 నినాదం న్యూస్:**



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేపట్టిన ప్రజా ఆశీర్వాద సభ 20 తేదీ శనివారం నాడు ధారూర్ మండల కేంద్రంలోని %వా=% ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కే మాధవ రెడ్డి, జిల్లాకు సంబంధించిన నాయకులు పాల్గొంటారని బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### -కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు దిశా నిర్దేశం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :**
మే నెలలో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొనుటకు మైనార్టీ నేతలు తీసుకోవలసిన చర్యలపై పార్టీ ముఖ్య నేతలు దిశా నిర్దేశం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ మెట్రో ఫంక్షన్ హాల్ ల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ అన్ని డివిజన్ల మైనారిటీ నాయకుల సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, అన్ని డివిజన్ల మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే నెలలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు.

## వివాహ వేడుకలకు హాజరైన కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచు పల్లి కమ్యూనిటీ హాల్లో హనుమయ్య, రూత్విక ల వివాహ వేడుకలకు గాజులరామారం 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారయ్య, నవాబ్, గోవర్ధన్ రెడ్డి, డి.యల్, విజయ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం

**కాప్రా, ఏప్రిల్ 18(నినాదం న్యూస్):**
ప్రజలు ఏదో ఒక పని మీద బయటకువస్తారని, వారికి దాహం తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆలోచన రావడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ పోచమ్మ గుడి ఎదురుగా ఉన్న శ్రీ సాయి రేడియేటర్స్ అధినేత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా హర్షించదగ్గ విషయమని చలివేంద్ర నిర్వహకులు శ్రీనివాస్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కనకరాజ్ గౌడ్, మహేష్ గౌడ్, తాళ్ల వెంకటేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, రఘు గౌడ్, సాయిబాబా గౌడ్, శ్రీశైలం, వెంకటేష్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.




## నిత్యం ప్రమాదాలమయం గాజులరామారం కూకట్పల్లి రోడ్డు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):**
గాజులరామారం సర్కిల్ నుండి కూకట్పల్లి వెళ్లే ప్రధాన రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారి ఎంతోమంది అమాయక ప్రజల జీవితాలు ఉసూరు మంటున్నాయి. గాజులరామారం సర్కిల్ లోని పలు కాలనీల ప్రజలు, జీడిమెట్ల వైపు నుంచి వచ్చే ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని స్కూల్స్ కి, ఆఫీస్ కి వెళ్లాల్సిన పరిస్థితి. గాజులరామారం నుండి కుకట్పల్లి వరకు ఉన్న 30 ఫీట్ల రోడ్ లో ద్విచక్ర వాహనాలు కార్లతో 100 ఫీట్ల రోడ్ లో ఉండే ట్రాఫిక్ ఉంటుంది. అధిక రద్దీతో ఈ రహదారులు ఉన్నప్పటికీ కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ రోడ్డును విస్తరించడం మర్చిపోయారు. గాజులరామారం నుండి కూకట్పల్లి వరకు గత కొన్ని సంవత్సరాల క్రితమే 100 ఫీట్ల రోడ్డుగా మార్చుటకు మార్కింగ్ చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. కూకట్పల్లి నుండి జీడిమెట్ల కనెక్టివిటీ ఉన్న ఈ రహదారి గుండా వివిధ కంపెనీల బస్సులు, స్కూల్ బస్సులు, ఆటోలు, టూ వీలర్స్ తో పాటు వివిధ రకాల వాహనాలతో ఈ రహదారి ప్రతిరోజు రద్దీగా ఉంటుంది . రోడ్డు విస్తరణ విషయాన్ని పాలకులు అధికారులు పూర్తిగా పక్కన పెట్టడం వలన ప్రజల ప్రాణాలు పోవడానికి కారకలవుతున్నారు. మూడు నెలల వ్యవధిలోనే ముగ్గురి ప్రాణాలను పొట్టలు పెట్టుకున్న ఈ రోడ్డు విస్తరించాలని ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని , అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



### సొంటి రెడ్డి పున్నారెడ్డిని

## మర్యాదపూర్వకంగా కలిసిన సాయికుమార్ పంతులు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీలో చేరిన సాయికుమార్ పంతుల గురువారం టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పున్నారెడ్డికి శాలువా కప్పి మిఠాయిలు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు.



## మల్కాజిగిరి పార్లమెంట్ నుండి ఈటల గెలుపు ఖాయం

**మల్కాజిగిరి, ఏప్రిల్ 18(నినాదం న్యూస్):**
మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ అన్నారు. గురువారం ఈటెల నామినేషన్ వేసే ముందు వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీ లను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వ అసమర్థత ను వివారిస్తామని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మూడవసారి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకే ప్రజలు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన ప్రజలు, నాయకులు





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను గురువారం తన నివాసం వద్ద పలు బస్తీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. బీఆర్ఎస్, బీజేపీ లకు చెందిన పలువురు నాయకులు శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని ఆయన సూచించారు.

## గుర్తుతెలియని వాహనం డీ ఇంటర్ విద్యార్థి మృతి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):**
జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి మల్లారెడ్డి నగర్ నుండి మహాదేవపురం వెళుతున్న రహదారిలో లక్ష్మణ్ అనే ఇంటర్ విద్యార్థిని గుర్తుతెలియని బస్సు ఢీకొట్టడంతో విద్యార్థి కింద పడిపోవడంతో తలపై నుండి బస్సు టైర్ వెళ్లగా విద్యార్థి లక్ష్మణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి పోస్టుమార్టం కొరకు తరలించినట్లు సమాచారం.

## వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్లు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ సత్య గౌరీ కన్వెన్షన్ లో రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ వాస్తవ్యులు లక్కోజి మురళీకృష్ణ కుమార్తె శ్రావణి, రాజేష్ ల వివాహ వేడుకలకు కుత్బుల్లాపూర్ కార్పొరేటర్లు రావుల శేషగిరి, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, చింతల్ డివిజన్ అధ్యక్షులు రఫీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ల తో పాటు మధుకర్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, సింగారం మల్లేష్, సోమేష్, నవీన్, మహేందర్ రెడ్డి, ప్రసాద్, రాజు, మోహన్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణలో అధికారులు కఠినంగా వ్యవహరించాలి

- విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి
- రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్ ):**
కీసర పోలీస్ స్టేషన్ అధికారులతో గురువారం రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్ క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కీసర స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ తో పాటు, ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష ను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ ఐపిఎస్, ఏసిపి నరేందర్ గౌడ్, కీసర పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శలు - ఆశీర్వాదాలు



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18(నినాదం న్యూస్):**
మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామం సమీప మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను తిలకించారు. ఖమ్మం నగరంలోని గుర్రం జగన్మోహన్ ఫంక్షన్ హాల్, మరిపెడ బంగ్లాలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్లో ఇటీవల మృతి చెందిన వనపెంటి నాగిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

## ఘనంగా శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18(నినాదం):**



అత్యంత వైభవో పేతంగా జరగడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులకు ఏర్పాట్లు చేసేందుకు అధికారులకు కేటాయించిన విధులను సమన్వయంతో పూర్తి చేసి భక్తుల మన్ననలు పొందారని ఆమె తెలిపారు. ఉత్సవాలు దిగ్విజయంగా జరుగుటలో భక్తులు ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించారని అన్నారు. మహెూత్సవ వేడుకల సమాచారం ఎప్పటి కపుడు భక్తులకు అందించిన పాత్రికేయులను కలెక్టర్ అభినందించారు.

## రామరాజ్యం కోసం ఓటు వేయండి

**- మూడోసారి మోడీని ప్రధానమంత్రి చేద్దాం**

**-బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు**



**ఖమ్మం ఏప్రిల్18, ( నినాదం న్యూస్):**
రామరాజ్య స్థాపన కోసం బిజెపికి ఓటు వేయాలని మరోసారి మోడీని గెలిపించాలని బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఎంపీఅభ్యర్థి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో రెండుసార్లు ప్రధానిగా మోడీ తన సత్తా చాటారని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టుల కంచుకోటగా చెప్పుకుంటున్న జిల్లా అభివృద్ధి చెందలేదని ఈసారి తనకు అవకాశం ఇస్తే జిల్లాను అభివృద్ధి రంగంలో ముందు ఉంచుతానని కేంద్ర నిధులతో జిల్లాను అభివృద్ధి పథంలో ఉంచుతానని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు కేంద్ర పథకాలు ఇంటింటికి తీసుకెళ్తానని దేశంలో మరోసారి మోడీ ప్రధాని కావడం లక్ష్యంగా ఇప్పటికే ప్రతి కార్యకర్త కృషి చేస్తున్నారని, మోడీ తోటే దేశ అభివృద్ధి సాధ్యమని రేపు నామినేషన్ కు కేంద్ర మాజీ హెూం శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఖమ్మం రానున్నట్లు తెలిపారు. రాజ్ నాథ్ సింగ్ రకకు పలు మండలాల నుంచి భారీ సంఖ్యలో జనం హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను మరచి ప్రజలను మోసం చేసి పాలన కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ మునిగిపోయే నావా అని రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కలలు కంటున్నాడు అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యమని అది మోడీ తోనే సాధ్యమని మోడీని ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని మరోసారి మోడీ నినాదంతో ముందుకు వెళు న్న తనను గెలిపించాలని జిల్లా ప్రజలను కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, కిసాన్మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, సన్నే ఉదయ్ ప్రతాప్, అల్లిక అంజయ్య, గెంటెల విద్యాసాగర్, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, శ్యామ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి కోసం మోడీని ప్రధానమంత్రి చేద్దాం

**- పాపటపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో గుత్తా**



**ఖమ్మం ఏప్రిల్18, ( నినాదం న్యూస్):**
దేశ అభివృద్ధి కోసం మోడీ కృషి చేస్తున్నారని, వచ్చే లోకసభ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి మూడోసారి కూడా మోడీని ప్రధానమంత్రి చేద్దామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం అయినా పాపటపల్లి గ్రామంలో బిజెపి శ్రేణుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే ప్రపంచ స్థాయిలోనే భారతదేశాన్ని ముందంజలో ఉంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు కోటేరు మోహన్ రెడ్డి, వెంకన్న నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన కమిషనర్ హనుమంతరావు

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):**



భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయ వంతంగా నిర్వహించారని రాష్ట్ర సమాచార పౌర సంబం ధాలు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. చర్యలు చేపట్టారని, సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహెూత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. సీతారాముల కల్యాణం రోజున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మహా పట్టాభిషేకం వేడుకలకు గవర్నర్ సిపి రాధాకృష్ణన్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారన్నారు.

# చత్తీస్‌గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్


- **సరిహద్దు ప్రాంతాల్లో అలజడి**
- **తప్పించుకున్న నక్సల్స్ కోసం వేట**



**మణుగూరు ఏప్రిల్ 18 ( నినాదం న్యూస్) :** చత్తీస్గడ్ రాష్ట్రంలో కాంకేర్ అడవి ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్ తో మావోయిస్టు పార్టీ తెలంగాణ చతిస్గడ్ రాష్ట్రాల్లో ఉనికికి ప్రమాదం ఏర్పడింది. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టులు ప్రతీకార దాడులకు పాల్పడే అవకాశం ఉండడంతో ఏజెన్సీ గ్రామాల్లో అలజడి మొదలైంది. ఎన్ కౌంటర్ ప్రాంతం నుండి సరిహద్దులు ఉన్న తెలంగాణ రాష్ట్రంలోనికి నక్సల్స్ ప్రవేశించే అవకాశం ఉండటంతో. గోదావరి పరివాహక ప్రాంతాలైన పినపాక మణుగూరు భూపతిరావుపేట టీ కొత్తగూడెం కొండయ్య గూడెం మల్లె పల్లి ప్రాంతాల్లో పోలీసులు గట్టి నిగా ఏర్పాటు చేశారు. దీంతో ఏజెన్సీ గ్రామాల్లో నివసించే వాసుల్లో కంటిమీద కునుకు లేకుండా పోతుంది. ఎప్పుడు ప్రమాదం ఉంచుకొస్తుందేమోనని ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ఏజెన్సీ వాసులు బ్రతకాల్చి వస్తుంది. దీంతో అనేక ఏజెన్సీ గ్రామాల్లో ప్రజల్లో భయాందోళన మొదలైంది. పార్లమెంట్ ఎన్నికలు నేపథ్యంలో భారీ ఎన్కౌంటర్ జరగటం రాజకీయ వర్గాల్లో ఆందోళన కలిగిస్తుంది. ఎన్నికలను బహిష్కరించి న నక్సల్స్ కు రెండు రాష్ట్రాల్లో భారీ ఎదురుదెబ్బ తగిలినట్లు పరిశీలికలు భావిస్తున్నారు. ఐదు దశాబ్దాల కాలంలో మావోయిస్టులకు ఇటువంటి ఎదురు దెబ్బ తగలడం ఇదే ప్రథమం అని ప్రజలు భావిస్తున్నారు. ఈ ఎన్కౌంటర్లో 29 మంది నక్సల్స్ మృతి చెందడం రాజకీయ వర్గాల్లో ఆందోళనగా ఉన్నట్లు తెలుస్తుంది. ఎన్నికల నేపథ్యంలో రాజకీయ నాయకులు ప్రచారాలు నిర్వహించేందుకు భయపడుతున్నట్లు విశ్వసినీ వర్గాల సమాచారం బట్టి తెలుస్తుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో నివాసముంటున్న అధికార పార్టీ నాయకులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా పోలీసులు హుకుం .జారీ చేసినట్లు సమాచారం. నేటి నుంచి ఎన్నికలు నామినేషన్ ప్రారంభం కావడంతో పోటీ చేసే అభ్యర్థులను టెన్షన్ పెరిగిపోతుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించేందుకు నేతలు పోలీసులు ద్వారా ముందస్తు సమాచారం మేరకు ప్రచారం నిర్వహిస్తున్నారు. కాగా చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన గిరిజన గూడేలపై గట్టిగా నిఘ ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది.

**గోదావరి నదిలో పూర్తిగా తగ్గిన నీటి ప్రవాహం....**
తెలంగాణ చత్తీస్గడ్ రాష్ట్రాలను అనుసంధానం చేసే గోదావరి జీవనది లో నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోయింది. దీంతో రెండు రాష్ట్రాలకు రహదారి ప్రయాణం సులువుగా వెళ్లె అవకాశం ఉంది. దీని ద్వారా మావోయిస్టు నక్సల్స్ ఏ టైం లో నైనా తెలంగాణలో ప్రవేశించే అవకాశం ఉంది. దీంతో రాజకీయ నాయకుల్లో గుండెల్లో దడ మొదలైంది ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు మద్యం ప్రవాహం ఎక్కువగా ఉండేది. కానీ అందుకు విరుద్ధంగా పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బు మద్యం ప్రభావం కనిపించకపోవడంతో. పార్టీ నాయకుల్లో కార్యకర్తల్లో ఎన్నికల వేడి కనిపించడం లేదు. ఇప్పటి వరకు ఎటువంటి ఆర్భాటం లేకుండానే ఎన్నికల ప్రక్రియ కొనసాగడం ఇదే మొదటిసారి అని తెలుస్తుంది. దీంతో ఈసారి జరిగే ఎన్నికలు డబ్బు మద్యం లేకుండా ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే అవకాశం ఉన్నట్లు రాజకీయ నాయకులు పరిశీలకులు భావిస్తున్నారు.

## రెండు సుప్రీం తీర్పులు పాలకులకు చెంపపెట్టు



నినాదం న్యూస్.ఇటీవల దేశంలోనే స్వతంత్ర సంస్థల పాత్ర ల గురించి , ప్రజాస్వామ్యం మనుగడ గురించి , దేశంలో పెరుగుతున్న నియంతృత్వ పోకడలు , చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో దేశంలోని అత్యున్నత న్యాయస్థానం ( సుప్రీం కోర్టు) ఇచ్చినా రెండు సుప్రీం తీర్పులు మన పాలకులకు చెంపపెట్టు అని ఒక విద్యావేత్త , న్యాయనిపుణులు మహమ్మద్ అసద్ తన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ. సమకాలిన సామాజిక , రాజకీయ , ఆర్థిక , మౌలిక సమస్యలపై మాట్లాడారు. దశాబ్ద కాలంగా పెరిగిన నిరుద్యోగం , నిత్యవసర వస్తువుల ధరలు , దేశ సంపద కొందరి జేబు లలో చేరడం, పేదరికం పెరగడం , అంతులేని అసమానతలు చోటు చేసు కోవడం . ప్రశ్నించిన వారిని దేశ ద్రోహులుగా చిత్రీకరించడం, పరమత అసహనం చెలరేగటం. గత దశాబ్ద కాలంగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి కారణమన్నారు. రైతుల ఆందోళన , రైతుల చట్టా లు , సీఏ ఏ అమలు చేయబోవడం , మణిపూర్ మంటలు , ఆర్టికల్ 370 రద్దు .హిందుత్వవాదం పై పార్టీ ఆలోచనలు, ప్రకటనలు . మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడం వారి లక్ష్యం గా ఉందని అన్నారు.ఈ డి , సిబిఐ వంటివి ప్రతిపక్ష నాయకుల పై దాడులు చేయడానికి ,వారిని అరెస్టు చేసి , జైల్లో పడేయాడానికి తప్ప మరే పని లేదూ స్వతంత్రంగా పనిచేయాల్సిన ఎన్నికల సంఘం సైతం కేంద్రంలోని బిజెపి ఆదేశాల మేరకు పనిచేస్తోందన్నారు. తాను మాత్రమే కాకుండా దేశంలోనే ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఈ విషయాలపై వ్యక్తం చేస్తున్న ఆందోళన ఒక ఎత్తుగా ఉంటే. మన దేశంలోని పరిస్థితులపై పాశ్చాత్య దేశాలు కూడా స్పందిస్తున్న తీరు మన ప్రజాస్వామ్యాన్ని విఘాతంగా పాలకుల తీరు తెన్నులు ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. ఉదాహరణకు ఎలక్షన్ బాండ్లు ఇందులో ఎలాంటి పారదర్శకత లేదని పైగా ఇది రాజ్యాంగ వ్యతిరేకమని. మన దేశ ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా పేర్కొన్నప్పటికీ కేంద్ర లోని బిజెపి ప్రభుత్వ పెద్దలు కాదని అనడం వారి ఉద్దేశాలు, చిత్త శుద్ధి ఏ విధంగా ఉన్నాయే మనం గమనించ వచ్చుని మొహమ్మద్ అసద్ వివరించారు. ప్రాథమిక హక్కుల ఆర్టికల్ 19 (1)( ఎ ) నూ అనుసరించి. ఈ పథకం సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఇది రాజ్యాంగ విరుద్ధం అని పేర్కొంది.విరాళాలు ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం తగదు. బ్లాక్ మని నిర్మూలనకు ఎలక్ట్రో బాండ్స్ ఒక్కటే మార్గం కాదూ , రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడం క్విడ్ ప్రో కో నే..అలాగే ఈ వీ ఎం, వీవీ ప్యాట్ స్లిప్స్ కూ సంబంధించి. ఓట్ల లెక్కింపులో తేడాలు ఉన్నాయని దాఖలైన పిటిషన్ పై సుప్రీం తమ స్పందన తెలుపాలని కేంద్ర ఎన్నికలసంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి ఆదేశించిందని అసద్ చెబుతూ ఈ మధ్య కాలంలో చండీ ఘడ్ మేయర్ ఎన్నికలలో మొత్తం 35 మంది సభ్యులలో ఆప్, కాంగ్రెస్ కూటమి కీ మెజార్టీ ఉండగా , సునాయాసంగా మేయర్ పీఠంనూ దక్కించుకొని అవకాశం ఉన్న సమయంలో విపక్షానికి చెందిన బిజెపి అభ్యర్థి మేయర్ కావడం వెనుక ఏమి జరిగిందో సీసీ కెమెరా సాక్షిగా బయటపడటం. అందరికీ తెలిసిందే. ఇక్కడ మరోసారి గతంలో వలే బ్యాలెట్ పద్ధతిలో ఎన్నిక జరిగితే , తిరిగి గెలుపొందే విధంగా బిజెపి వ్యూహాన్ని అమలు కాకుండా సుప్రీంకోర్టు.ఆప్ కాంగ్రెస్ కూటమి అభ్యర్థి నీ మేయర్ గా ప్రకటిస్తూ.బిజెపి అభ్యర్థి మేయర్ ఎన్నిక కొట్టివేసింది. మొదటిది ఎన్నికల బాండ్ , రెండవది మేయర్ ఎన్నికల ప్రకటన విషయంలో సుప్రీం తీర్పు మరోసారి ప్రజాస్వామ్యం , కోర్టుల పట్ల విశ్వాసాన్ని ప్రోదీ జేసింది. అదేవిధంగా ఈవీఎం , వివి పాట్స్ విషయంలో కూడా సుప్రీంకోర్టు విపక్షాలు, ప్రజలు ఆశీస్సుస్తున్నట్లు. తీర్పువచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో మార్క్సిస్ట్ - లెనినిస్ట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ నుంచి పోటీ



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18(నినాదం న్యూస్):**
ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాఎం దండా లింగయ్య , గ్రామీణ పేదల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాఎం పడిగ యర్రయ్య మాట్లాడుతూ మే 18 , 2024న జరిగే పార్లమెంటు ఎన్నికలలో ఖమ్మం మహబూబాద్ నుండి పోటీ చేస్తున్నారని మా అభ్యర్థులకు ఓటువేసి బలపరచవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు . భూమి , ప్రజాస్వామ్యం , స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న కమ్యూనిస్టు విప్లవకారులను బలపరచాలని అన్నారు .కేంద్రంలో గత పదేళ్ళుగా అధికారంలోవున్న బిజెపి మనదేశ ప్రజలను కొల్లగొట్టి బడా పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాద అనుకూల విదేశీ పెట్టుబడికి, భూస్వామ్యవర్గానికి దోచిపెట్టే విధానాలను అనుసరిస్తున్నది. ప్రపంచాధిపత్యం కోసం, యుద్ధంకోసం, దోపిడికోసం పరుగులు పెడుతున్న అమెరికా అగ్రరాజ్యం ప్రయోజనాలకు ఊడిగం చేస్తుందన్నారు . విదేశీ పెట్టుబడికి వరప్రసాదంగా మారిందనీ అన్నారు .పెద్ద సంఖ్యలోవున్న గ్రామీణ పేదలను , పట్టణ పేదలను దిక్కుతోచని స్థితికి నెట్టింది . ఈ పరిస్థితి అభివృద్ధినిరోధక కాంగ్రెస్ రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రావటానికి బాటలు వేసింది . అందువలన ఈ పార్టీపై ఎటువంటి భ్రమలు పెట్టుకున్నా ప్రయోజనం ఏమీ వుండదు . భూస్వామ్య విధానాన్ని రద్దుచేసి దున్నేవానికి భూమి పంచినప్పుడు , తమ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతున్న ప్రజలకు ప్రజాస్వామిక హక్కులు గ్యారంటీ చేసినప్పుడు. అమెరికా అగ్రరాజ్య ప్రభావంనుండి బయటపడి స్వతంత్ర విదేశాంగ విధానం అనుసరించినప్పుడు మాత్రమే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయి . అంటే భూమి , ప్రజాస్వామ్యం , స్వాతంత్ర్యం కోసం చేసే పోరాటం ద్వారా మాత్రమే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయి . ఈ లక్ష్యాలను సాధించటానికి యుసిసిఆరయం - యల్ , విప్లవ ప్రజాఉద్యమాన్ని నిర్మించటానికి కృషిచేస్తున్నది . ఈ విప్లవ ప్రజాఉద్యమం ఈ క్రింది నినాదాల ఆధారంగా సాగుతుంది భారతదేశం 'క్వాడ్ నుండి బయటకు రావాలి. ఇండో పసిఫిక్ వ్యూహం అని పిలవబడుతున్నదానిని తిరస్కరించాలి . ప్రపంచాధిపత్యంకోసం అమెరికా రూపొందించుకున్న వ్యూహానికి సేవచేసేదిగా కాకుండా స్వతంత్రమైన ఆర్థికవిధానాలను అనుసరించాలి . ప్రస్తుతమున్న అర్ధఫ్యూడల్, అర్ధవలస రాజకీయ . ఆర్థికవ్యవస్థను మార్చటానికి జాతీయ ప్రజాస్వామిక , విప్లవ శక్తులందరికి సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని గ్యారంటీచేయాలి . మా ఎన్నికల క్యాంపెయిను సందర్భంగా విస్తృత ప్రచారాన్ని నిర్వహించి ఈ నినాదాలను ప్రజలకు వివరించి వారి రాజకీయ చైతన్యస్థాయిని పెంచటానికి కృషిచేస్తాము . పై నినాదాల ప్రాతిపదికగా పాలక వర్గాల ప్రజావ్యతిరేక , అభివృద్ధినిరోధక విధానాలను , ఎన్నికల సందర్భంగా వారు అవలంబించే ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులను ఎండగడతాము అని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కాఎం కాల్తి రామచంద్రయ్య , ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ రాష్ట్ర కార్యదర్శి కాఎం కల్తి లెనిన్ , గ్రామీణ పేదల సంఘం కమిటీ సభ్యులు కాఎంఅక్తర్ ఉన్నిసా , కాఎం సంధ్య , నవోదయ సాహితీ సాంస్కృతిక సంస్థ కమిటీ సభ్యులు కాఎం పోలూరి రాము పాల్గొన్నారు .

## రంగుల మార్పే కానీ పార్టీలన్నీ ప్రజావ్యతిరేకమే

- **అభివృద్ధినిరోధక మతతత్వ బిజెపిని ఓడించండి**
- **భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం**



**ఖమ్మం, ఏప్రిల్ 18, ( నినాదం న్యూస్ ):**
రంగుల మార్పే కానీ పార్టీలన్నీ ప్రజావ్యతిరేకమేనని, దేశంలో అభివృద్ధి నిరోధక, విదేశాంగ విధానాలు అనుసరిస్తున్న మతతత్వ బిజెపిని ఓడించి, భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న కమ్యూనిస్టు విప్లవకారులను గెలిపించాలని భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు-లెనినిస్టు) ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు దండా లింగయ్య, గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ ఎర్రయ్య లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా పద్ధతిలో ప్రచారం, సమస్యల పరిష్కారం కోసమే పోరాటం చేస్తామని అన్నారు. తెలంగాణాలో యుసిసిఆర్ (యం-యల్) 11 లోక్ సభ స్థానాలలో పోటీ చేస్తుందన్నారు. ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా దండా లింగయ్య, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా పడిగ ఎర్రయ్యలు పోటీ చేస్తున్నామన్నారు. గత పదేళ్ళుగా ప్రజలను పీల్చిపిప్పిచేసే తనవిధానాలతో బీజేపి ప్రజలందరినీ రెండవశ్రేణి పౌరులుగా జీవించే స్థితికి దిగజార్చిందన్నారు. మరొకవైపు తన మతోన్మాద విధానాలతో ముస్లిం ప్రజానీకాన్ని మూడవశ్రేణి పౌరులుగా దిగజార్చటానికి ఒకపద్ధతి ప్రకారం ప్రయత్నిస్తున్నదన్నారు. మిలటరీ పాలనను, సాయుధ బలగాల పాలనను మరింత బలోపేతంచేసి బిజెపి ఆయాప్రాంతాల్లో నివసిస్తున్న వివిధజాతుల ప్రజానీకాన్ని అణచివేస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశమంతటా అప్రకటిత ఎమర్జెన్సీ (అత్యవసరపరిస్థితి) పాలనను అమలులోకి తెచ్చిందన్నారు. 18వ లోక్సభకు జరుగబోతున్న ఎన్నికలలో అభివృద్ధి నిరోధక బిజెపిని ఓడించాలన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో మా అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విలేకరుల సమావేశంలో కల్తీ రామచంద్రయ్య, కల్తీ లెనిన్, నవోదయ కళాకారుడు రాము, తండూరు సంధ్య, షేక్ అక్బర్ మున్నీసా బేగం, గడ్డి వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలే అజెండగా ప్రజల్లోకి : ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18 ( నినాదం న్యూస్):**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో పార్టీ నేతలతో కీలక సమీక్ష నిర్వహించారు. ఎంపీ అభ్యర్థులతో పాటు పార్టీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్లు, పార్టీ కార్యవర్గ సభ్యులు, ముఖ్యనేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా అభ్యర్థులతో పాటు ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కు కేసీఆర్ బీఫామ్ అందజేశారు. ఎన్నికల్లో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు, అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా బస్సు యాత్ర రూట్మ్యాప్పైన, పార్లమెంట్ ఎన్నికల ప్రచార సరళిపై , వారితో విస్తృతంగా చర్చించారు.సరికొత్త పందా లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు నామ తెలిపారు. రైతు సమస్యలు అజెండాగా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ దిశా నిర్దేశం చేశారని తెలిపారు. ఉదయం పూట పొలం బాట పట్టి ఎండిన పంట పొలాలను పరిశీలించిన తర్వాత రోడ్డు షోలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు. పలు చోట్ల భారీ బహిరంగ సభలకుకూడా ప్లాన్ చేసినట్లు నామ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఖర్చు కోసం అభ్యర్థులకు నియమావళి ప్రకారం రూ.95 లక్షల చెక్కులను అందజేశారు.ఇంకా ఈ సమావేశంలో జిల్లా కు చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు,ఖమ్మం జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు, జిల్లాకు చెందిన మాజీ శాసన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం



**ఖమ్మం, ఏప్రిల్ 18, ( నినాదం న్యూస్ ):**
లోకసభ సాధారణ ఎన్నికలలో భాగంగా సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత ప్రధానమని లోకసభ ఎన్నికల జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ తెలిపారు. గురువారం జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి తో కలిసి నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్) శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టి, సూక్ష్మ పరిశీలకులకు విధులపై అవగాహన కల్పించారు. లోకసభ ఎన్నికల నిమిత్తం 270 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు ఆయన అన్నారు. సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల ప్రక్రియలో కళ్లు, చెవుల వంటి వారని, ఎలాంటి అవాంతరాలకు చోటు లేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటు, పోలింగ్ ప్రక్రియను గమనిస్తూ, ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్న సంబంధిత రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సూక్ష్మ పరిశీలకులకు విధుల గురించి అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ పంపిణీ

**-ఎన్నారై దంపతులు బానోత్ వంశీకృష్ణ, దివ్యశ్రీ**

**ఆళ్లపల్లి ఏప్రిల్ 18 నినాదం న్యూస్:**
కారేపల్లి నివాసి బానోతు చిన్నకోటి మంగమ్మ చిన్న కుమారుడు బానోత్ వంశీకృష్ణ దివ్యశ్రీ, ఎన్నారై దంపతులు మౌక్తిక నైరా మొదటి పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని మర్కోడు కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీ ఎస్ చంద్రాపురం పాఠశాలకు స్పోర్ట్స్ టీషర్ట్స్ అందజేయగా విద్యాశాఖ అధికారి పెండకట్ల కృష్ణయ్య చేతుల మీదుగా విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతమైన చంద్రాపురం పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని మా అందరి తరపున దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ అమెరికాలో మొదటి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న చిన్నారికి కాంప్లెక్స్ మా తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబులాల్, శాంతారావు, భూక్య రమేష్, భూక్య సురేష్, అంగోత్ రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం విజయవంతం చేయాలి

**పరకాల, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో 22వ తేదీన జరగబోయే నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరై విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల శాసన సభ్యులు బూత్ కమిటీల నిర్మాణం మరియు మండల కమిటీల నిర్మాణం బలోపేతం చేయడానికి చర్చించడం జరిగింది. మరియు 22వ తేదీన మహదేవ్ కన్వెన్షన్ హాల్ పరకాలలో జరిగే నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ సమావేశం ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది. అలాగే వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డా"కడియం కావ్యని భారీ మెజారిటీతో



గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మార్క కిరణ్. అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రవణ్.పరకాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటీ కృష్ణకాంత్.పరకాల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ సుమన్.ఆత్మకూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి మహిపాల్ రెడ్డి.గీసుగొండ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్.నడికూడ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అప్పం కుమార్.దామెర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల సుధాకర్.డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుపాకి సంతోష్.సంపత్.జిల్లా నాయకులు అల్లం శ్రీరామ్ కుమార్.పరకాల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రాంప్రసాద్.శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా ముమ్మరంగా పనుల నిర్వహణ..



**పరకాల, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో భానుడు భగభగతో దంచి కొడుతున్న ఎండలకు గ్రామ ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా ఎస్ డి ఎఫ్ నిధులు ఆరు లక్షల 50 వేలు మంజూరు చేయగా అట్టి పనులు చక చక జరుగుచున్నాయి. అట్టి పనులను మండల పంచాయతీ అధికారి భాస్కర్ పరిశీలించి పనులు త్వరగా పూర్తి కావాలని గ్రామ ప్రజలకు మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు..



**పరకాల, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా చల్లా ధర్మారెడ్డి ఆహ్వానించారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన .మంగలపల్లిరాజయ్య, కుమారస్వామి ,నగేష్,రమేష్ గులాబీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది . పార్లమెంటు ఎన్నికల్ల ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతిరెడ్డి మధుసుదన్ రెడ్డి,నాయకులు ఆముదాలపల్లి అశోక్,పల్లెబోయిన రాజు, ఆలేటి రవీందర్,బుర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం తప్పని తిప్పలు...



**కోదాడ, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
గ్రామాలలో నీటి ఎద్దడి లు ఏర్పడుతున్నాయి. అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలోని 1వ వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉందని అవార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస అవసరాలు తీర్చుకునేందుకు నీళ లేవని, తమ వీధిలో డ్రైనేజీ పక్కనే ఉన్న పైపులైన్ కోసం తీసిన గుంతలో నీటిని తోడుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇదే విషయమై స్థానిక కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి వివరణ అడగగా... ఒకటో వార్డులో నీటి సమస్యను పరిష్కరిస్తామని, ప్రస్తుతం గురువారం సెలవు పై ఉన్నానని. నేడు ఒకటో వార్డును పరిశీలిస్తానన్నారు.

# గ్రామాలకు పట్టు కొమ్మలు గ్రామీణ వైద్యులే..

- తొర్రూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కూచిపూడి జగదీష్
- తొర్రూరు గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఎస్సై జగదీష్ జన్మదిన వేడుకలు

**తొర్రూరు, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
గ్రామాలలోని ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారంటే అది గ్రామీణ వైద్యుల వల్లనేనని... గ్రామాలకు పట్టుకొమ్మల లాంటి వారు గ్రామీణ వైద్యులని తొర్రూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.హెచ్.ఓ) కూచిపూడి జగదీష్ అన్నారు. బుధవారం తొర్రూరు ఎస్సై కూచిపూడి జగదీష్ పుట్టినరోజు సందర్భంగా ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల అధ్యక్షుడు ధర్మారపు హనుమంతు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి వైద్యం అందించకుండా ప్రథమ చికిత్స చేసి పట్టణంలోని హాస్పిటల్ లకు పంపించాలని అన్నారు. గ్రామీణ వైద్యులు ప్రిస్క్రిప్షన్‌పై మెడిసిన్ రాయకూడదని... నిబంధనలు పాటిస్తూ ప్రథమ చికిత్స మాత్రమే



చేయాలని గ్రామీణ వైద్యులకు సూచించారు. ఈ జన్మదిన వేడుకలలో ఆర్.ఎం.పి, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపురపు వెంకన్న, తొర్రూరు మండల గౌరవ అధ్యక్షుడు సింగారపు భీమయ్య, ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి, గద్దల వెంకటేష్, కొమ్మనబోయిన యాకయ్య, సందీప్, శ్రీను, అనిల్, నజీర్ తదితర గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# నన్ను విమర్శించే అర్హత కోమటిరెడ్డి సోదరులకు లేదు

- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
తాను నిఖార్సయిన ఉద్యమకారుడినని, ఫైటర్‌ను, ప్రజల కోసం ఎన్ని సార్లు అయిన జైల్ కి పోయే దమ్మున్న నాయకుణ్ణి.నన్ను విమర్శించే అర్హత కోమటిరెడ్డి సోదరులకు లేదని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి సోదరులకు నడిమంతరపు సిరి వచ్చి కింద మీద ఆగడం లేదని కోమటిరెడ్డి సోదరులకు బ్రోకర్లు అని పేరుంది.జిల్లా రాజకీయాల్లో వెధవ లు వీళ్ళు నల్గొండ జిల్లా అన్నదాతలను మోసం చేసి, సాగర్ నీళ్లను ఆంధ్రకు అమ్మి అప్పటి సీఎం వైస్సార్ వద్ద ముడుపులు తీసుకున్న వేదవ లు కోమటిరెడ్డి సోదరులని విమర్శించారు.నాడు వైస్సార్ ఇచ్చిన భిక్షతో బ్రతికోనోళ్లు వీళ్ళు. వీళ్ళు కేసీఆర్ పై అవాకులు చవాకులు



మాట్లాడుతున్నారు. జాగ్రత్త బిడ్డ లాగు విప్పి కొడతాం. నోరు అదుపులో పెట్టుకోవాలి. రేవంత్ బూడ్లు తుడుస్తున్నారు కోమటిరెడ్డి అన్నదమ్ములు. రేవంత్ సంక నాకుతూ పబ్బం గడుపుతున్నారు. కేసీఆర్ జోలికి వస్తే తన్ని తరిమిస్తామంటూ హెచ్చరించారు. సమావేశంలో నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతన అవసరం...

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి వెంకటేష్..

**మిర్యాలగూడ, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు మిట్టపల్లి వెంకటేష్ అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని చిల్లాపురం గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు సుమారు 1500 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవనం సాగించాలని సూచించారు.ఈ ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున కాంగ్రెస్ యువనేత మిట్టపల్లి వెంకటేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సాతునూరి వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు అప్పారావు, సాతునూరి అప్పారావు, అంజయ్య, ఉపాధ్యక్షులు



కోట శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జానపాటి శ్రీనివాస్, అనుముల శ్రీనివాస రెడ్డి,మల్లికంటి రేణుబాబు, పట్టణ రైస్ మిల్లర్లు గుడిపాటి నవీన్, లకుమారపు వరుణ్. కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభీష్టం మేరకే కాంగ్రెస్‌లో చేరిక

**డోర్నకల్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరడానికి,ప్రజల అభీష్టం మేరకే బీఆర్ఎస్ పార్టీని వీడి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరినట్లు మరిపెడ మున్సిపాలిటీ 9 వ వార్డ్ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి వారి స్వగృహంలో విలేకరుల సమావేశంలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని నాకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే బాధ్యతలను



నెరవేరుస్తూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చేరే విధంగా పని చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అలవాల ఉపేందర్,దేవరశెట్టి లక్ష్మీనారాయణ,వెంకన్న, కారం పూరి ఉప్పలయ్య ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## శారదా విద్యాలయంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు...



**పరకాల, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణంలోని ప్రముఖ విద్యాలయం అయిన "శారదా విద్యాలయం" హై స్కూల్ లో ఫ్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా పాఠశాల ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు రంగు రంగు దుస్తువులతో అందంగా అలంకరణతో డాన్సులు, పాటలు, ఆటలు వివిధ సాంసృతిక కళాభాలతో-అందరిని అలరించారు. మై మరిపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ నేటి బాలలే రేపుట పౌరులు తయారవుతారు తల్లిదండ్రులు మరపుల మాటలు విని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిల్లలకు సూచనలు ఇచ్చారు. ' గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పిల్లలకు . గ్రాడ్యుయేషన్స్ సర్టిఫికెట్స్ అందించి పిల్లలను -అభినందించారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుజిని, నిరోష. భార్గవి, మంజు, స్వప్న, వనిత, హైమ, రజిత, ప్రవీణ, విద్యార్థినీలు . పాల్గోన్నారు,

## జయసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**పరకాల, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో సత్తా చాటి 103 ర్యాంక్ సాధించిన హనుమకొండ చెందిన రావుల జయసింహ రెడ్డికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.గురువారం హన్మకొండలోని భరతసింహ రెడ్డి నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందచేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట శుభాకాంక్షలు తెలిపిన వారిలో చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సూదాటి వేంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సీమంతం వేడుకలు



**చింతపల్లి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడీ కేంద్రంలో గురువారం సీమంతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం పరిధిలోని ఇరువురు గర్భిణి స్త్రీలకు సిడిపిఓ లావణ్య కుమారి సమక్షంలో సాంప్రదాయ బద్ధంగా సీమంతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుగుణ, అంజమ్మ , అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఆర్. పద్మావతి, హెల్పర్ హసీనా, చిన్నారుల తల్లులు ,తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు కృషి చేయాలి



**చింతపల్లి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం అధికారులు కృషి చేయాలని ఎంపి పి. కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి సకాలంలో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాల్లో ప్రైవేటు బోరు బావులను అద్దెకు తీసుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న ట్యాంకులను శుభ్ర పరచాలని ఆమె చెప్పారు. బోరు బావుల మోటర్లు కాలిపోయిన సమయంలో వెంటనే మరమ్మతులు చేయించాలని అన్నారు. ఏది ఏమైనా వేసవికాలంలో నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి నీటి ఎద్దడిని నివారించాలని అమె కోరారు. సర్వసభ్య సమావేశానికి ప్రతి ఒక్క అధికారి హాజరుకావాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు యాచారం యాదయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపీడీవో సుజాత, తాసిల్దార్ పి. విజయకుమార్, పి ఆర్. డి ఇ. ఇ. జీవన్ సింగ్, ఎంపీ ఓ.పి. ప్రవీణ్ శ్రీధర్, ఎంపీటీసీలు నల్లవెల్లి సదానందం, కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, ఎల్లంకి వరలక్ష్మి అశోక్, నేనావత్ సునిత, కాంబాలపల్లి స్వాతి యాదగిరి, కొర్ర చందు నాయక్ , వివిధ శాఖల అధికారులు ,కార్యదర్శులు , తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల సమస్యలను అతి త్వరలో పరిష్కరిస్తాం...

- మార్నింగ్‌వాక్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల

**మిర్యాలగూడ, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ అతి త్వరలో పరిష్కరిస్తామని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిలు హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం మిర్యాలగూడ పట్టణానికి వచ్చిన అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలసి రాజీవ్ గాంధీ స్టేడియంలో మార్నింగ్ వాక్ కి వచ్చిన వారిని కలిసి మాట్లాడి పట్టణ పరిస్థితులను తెలుసుకున్నారు. పట్టణ ప్రజలు



ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. అనంతరం ప్లే గ్రౌండ్ ఆడిటోరియంలో క్రీడాకారులను కలిశారు. అక్కడనుండి కాలినడకన ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ నందు గల కార్మికుల అడ్డాలో కార్మికులను కలిసి మాట్లాడారు. రైతు బజార్లో రైతులు, కొనుగోలుదారులతో మాట్లాడారు.బస్టాండ్ ముందుగల సంతోష్ టీ స్టాల్ లో నాయకులతో కలిసి టీ సేవించారు. అనంతరం రెడ్డి కాలనీలో గల అమ్మ హోటల్లో అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ వచ్చేనెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మిర్యాలగూడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక ఓట్లు వచ్చేలా కృషి చేయాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కోదాడ ప్రాంత వాసులు చిత్రాలు తీయడం అభినందనీయం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
సమకాలిన రాజకీయాలపై, విశ్లేషణాత్మకమైన వెబ్ సినిమా నిర్మించడం అభినందనీయమని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పెన్షన్స్ భవన్లో ప్రస్తుత రాజకీయాలపై నిర్మాతలురోద్దవేని. శ్రీనివాస్, బుడిగం.లికిత్ కుమార్, పూజిత్ కుమార్, దర్శకులు ,సాయి నిఖిల్ లు , నిర్మించిన వ్యవస్థ రెండవ భాగం నాయకుడు షార్ట్ ఫిలింను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు తో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ ప్రాంతానికి చెందిన కళాకారులు సందేశాత్మకమైన చిత్రాలను నిర్మిస్తూ ప్రజలందరి ఆదిరాబిమానాలు పొందడం పట్ల చిత్ర బృందం యూనిట్ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు. వ్యవస్థ మొదటి విభాగం పూర్తిస్థాయిలో విజయవంతం కావడంతో, వ్యవస్థ రెండో భాగంలో భాగంగా నాయకుడు చిత్రాన్ని నిర్మించినట్లుగా తెలిపారు. కాగా ఈ షార్ట్ ఫిలిం లో కోదాడకు చెందిన బుడిగం నరేష్, దేవరకొండ రమేష్, గుండపునేని ప్రభాకర్ రావు,ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, అఖిల్, పుల్లారావు, శరత్, కమతం. వెంకటయ్య, సత్యనారాయణ లు నటులుగా నటించారు. సాయి శ్రీనివాస్ ఈ చిత్రానికి కెమెరామెన్‌గా పనిచేశారు.

## రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు గెలిస్తే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందా..?



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
చిట్యాల గ్రామంలో మండల ఉపాధ్యక్షుడు కాటమొని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి, వనపర్తి మండల ఇంచార్జ్ పెద్దిరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ గెలవడం కోసం అబద్ధపు హామీలు ఇచ్చిందని, ప్రతి మహిళకు 2500 రూపాయలు లక్షరూపాయలతో పాటు కళ్యాణలక్ష్మికి తులం బంగారం ఇస్తా రైతుకు 15000 మరి రేవంత్ 2 లక్షల రుణమాఫీ కోసం 34 వేల కోట్లు ఒకే సంవత్సరంలో ఎలా అమలు చేస్తారని ప్రజలతో అన్నారు. జీరో కరెంటు బిల్లు హామీ అమలయ్యిందా ఇవన్నీ అమలుచేయమంటే కేసీఆర్ చిప్ప చేతికిచ్చాడంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తూ పార్లమెంట్ ఎన్నికలకై రేవంత్ మళ్ళీ కొత్త అవతారం ఎత్తారని 17 సీట్లు గెలిస్తే అన్నీ అమలు చేస్తా అంటే,మనం తెలంగాణలో గెలిపిస్తే 40 సీట్లున్న కాంగ్రెస్ అధికారంలోకి వస్తదా అని మోకాలికి బోడగుండుకు ముడి పెట్టి మాట్లాడుతున్నారు. ఎంపీ ఎన్నికలకు రేవంత్ ఇచ్చిన హామీలకు ఏమీ సంబంధం లేదని కాంగ్రెస్ కి ఓటు వేస్తే దాని విలవ జీరో నేనని పేదవాళ్ల బ్రతుకులు మరింత బాగుపడాలంటే.. సుస్థిర పాలన కొనసాగాలంటే.. అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భరత్ ప్రసాద్ నరేంద్ర మోడీకి మద్దతుగా నిలబడాలని అభ్యర్థించారు.ప్రచారంలో మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు సీనియర్ నాయకులు జంగిడి బాలరాజు పరిక శ్రీనివాసులు బూత్ కమిటీ అధ్యక్షులు జంగిడి యాదగిరి దేశినేని భాస్కరరావు చెంబుల రమేష్ బి ఎల్ ఏ లు గుటగాడి ఆంజనేయులు వాకిటి అనిల్ కుమార్ పెద్ద ముక్కుల వెంకటేష్ మండ్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**



వేసవి కరాటే శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా ఆధ్వర్యంలో వచ్చేనెల 2 నుంచి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 26వ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరాల బ్రోచర్లను గురువారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏళ్ల నుంచి కింగ్ షోటోకాన్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో వేసవిలో ఉచిత కరాటే శిక్షణ శిబిరాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు. పట్టణంలోని విద్యార్థులు, యువకులు కరాటే శిబిరంలో పాల్గొని శిక్షణ పొందాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సెల్ఫ్ డిఫెన్స్, ఫిట్ నెస్ పై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కింగ్ షోటో కాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ ఈ ఏడాది 26వ వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరాలను జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణ, షాసాబ్ గుట్టలోని అల్ నూర్ స్కూల్లో వచ్చేనెల 2 తేదీ నుంచి జూన్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు శిబిరాలు ఉంటుందని, శిబిరంలో కరాటే, కిక్ బాక్సింగ్, జూడో, బాక్సింగ్, యోగా, సెల్ఫ్ డిఫెన్స్, ఫిజికల్ ఫిట్ నెస్ పై శిక్షణ అంజేస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. మిగతా వివరాల కోసం 9849301171 నంబర్ ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ సంఘం ప్రతినిధి చెన్న వీరయ్య, నాయకులు సీజే బెనహర్, సాదుల్లా జునేది, శాంతన్న యాదవ్, ప్రవీణ్ కుమార్, సీనియర్ కరాటే విద్యార్థి ఆర్ష్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కారానికి కృషి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కోదాడ, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి నిర్వహించిన ఆత్మీయ సన్మాన సమావేశం అనంతరం మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలు ప్రధానంగా హెల్త్ కార్డులతో 100 శాతం వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించే విధంగా కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేసిందన్నారు హెల్త్ కార్డులు ఇచ్చినప్పటికిని ఏ వైద్యశాలలో కార్డుల ద్వారా ఉద్యోగులు ఉచిత వైద్యం పొందలేక పోయారన్నారు. విశ్రాంత ఉద్యోగుల వైద్యం విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.



ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రితో విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర నాయకత్వంతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి, మాజీ మంత్రి జానారెడ్డి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి రఘువీర్ రెడ్డి, మాట్లాడుతూ తప్పకుండా విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెల సీతారామయ్య తమ సంఘం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీరా రెడ్డికి పూర్తి మద్దతునిస్తుందని వెల్లడించారు. పలు సంఘ సమస్యలను మంత్రి,ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేల సీతారామయ్య జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోలు రాంబాబు కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు కోశాధికారి అమృత రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ మాజీ డిసిసిబి అధ్యక్షులు పాండురంగారావు పలు మండలాల విశ్రాంత ఉద్యోగుల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## అబద్ధాలతో ప్రజలను మోసం చేసిన మోడీ

- టీపీసీసీ ఆదివాసీ విభాగం చైర్మన్ బెల్లయ్య నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
గత పదేళ్లుగా ప్రధాని నరేంద్రమోదీ అబద్ధాలతో ప్రజలను మోసం చేశారని టీపీసీసీ ఆదివాసీ విభాగం చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న మోదీ గిరిజనులు, ఆదివాసీలకు ఉపయోగపడే ఒక చట్టం కూడా చేయలేదని ఆరోపించారు. నరేంద్రమోదీ గిరిజన వ్యతిరేకి అని నిరూపితమైందన్నారు. పదేళ్ల పాలనలో తాను చేపట్టిన పథకాల చెప్పి ఓట్లు అడగితే అభ్యంతరం లేదు కాని, కాని రామాలయం పేరు మీద ఓట్లు వేయమని అడగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దేశ ప్రధానమంత్రుల్లో ఫెయిలూర్ ప్రధానిగా మోదీ నిలిచారని ఎద్దేవాచేశారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లూ అంటూ బీజేపీ ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్నదని, 150కి మించి గెలవలేని పరిస్థితి ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో 10 సీట్లు రావని, నార్త్ రాష్ట్రాల్లో బీజేపీ నిలబడలేని స్థితిలో ఉందన్నారు. దేశంలోని ప్రజలందరూ మోదీని ఓడగట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 300కుపైగా సీట్లతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించనుందని తెలిపారు. నేడు (శుక్రవారం) మహబూబ్నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్




కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిధిలోని గిరిజనులు, ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్కు 80శాతం గిరిజనులు ఓట్లు వేశారని, ఎంపీ ఎన్నికల్లో 90శాతం ఓట్లు వేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ లింగంనాయక్, రాష్ట్ర కన్వీనర్లు గోపాల్ నాయక్, గంగ్యానాయక్, జిల్లా కోఆర్డినేటర్ రాంచందర్ నాయక్, పట్టణ అధ్యక్షులు రవినాయక్, మండల అధ్యక్షులు తులసిరాం నాయక్, నాయకులు శంకర్ నాయక్, శ్రీనునాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక రోగాల నివారణకు ఆయుర్వేద వైద్యం ఒక నేస్తం



**చింతపల్లి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
దీర్ఘకాలిక రోగాల నివారణకు ఆయుర్వేద వైద్యం ఒక నేస్తం లాంటిదని డాక్టర్ ఇందిర అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో గురువారం ఆమె మాట్లాడారు. ప్రతి నెల మొదటి గురువారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆయుర్వేద వైద్య శిబిరం ఎంతో విజయవంతంగా జరుగుతుందని అన్నారు. ప్రతివారం ఆలయానికి వస్తున్న భక్తులు తమ సమస్యలను పరిష్కారం కోసం ఆయుర్వేద మందులను వినియోగించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆయుర్వేద వైద్యం తీసుకున్న తర్వాత తమకు ఆరోగ్యంగా ఉందని పలువురు చెప్పడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆమె అన్నారు. దీర్ఘకాలిక రోగాల బారిన పడిన ప్రతి ఒక్కరు ఆయుర్వేద వైద్యాన్ని ఒక నేస్తంగా భావించి, ఆరోగ్యంగా ఉండాలని ఆమె అన్నారు. ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం
చేసుకోవాలని అమె కోరారు.

## టీఆర్ఎస్ నేతలను చేర్చుకోవద్దని కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

- వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఇంటి ముందు తీవ్ర ఉద్రిక్తత
- ఎమ్మెల్యే ఇంటిముందు మండల అధ్యక్షుడు సూసైడ్ అటెంప్ట్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఇంటి ముందు గురువారం త్రీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి గోపాల్పేట మండలానికి చెందిన టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఇద్దరు నాయకులను పార్టీలో చేర్చుకునే విషయంపై మండలానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేతో సంప్రదింపు జరుపగా ఎంపీ ఎన్నికల నేపథ్యంలో టిఆర్ఎస్ నాయకులను పార్టీలోకి తీసుకోవాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలియడంతో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అనుచరుడుగా ముద్రపడ్డ గోపాల్పేట మండలం పార్టీ అధ్యక్షుడు తాడిపత్రి గ్రామ మాజీ సర్పంచ్ గణేష్ గౌడ్ మరికొంతమంది ఎమ్మెల్యే ఇంటి వద్దకు వెళ్లి టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మమ్మల్ని ఇబ్బందులకు గురిచేసి కేసులు పెట్టించి ఇప్పుడు అధికారం రాగానే వాళ్లను పార్టీలోకి చేర్చుకోవద్దంటూ ఎమ్మెల్యే ఇంటి వద్ద వాదనకు దిగారు ఈ నేపథ్యంలో గణేష్ గౌడ్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టె తెచ్చి నన్ను అంటి పెట్టండి అంటూ ఎమ్మెల్యే మెగా రెడ్డికి అగ్గిపెట్టె ఇవ్వబోయాడని



పోలీసులు వెంటనే స్పందించి గణేష్ గౌడ్ ను దూరం తప్పించి అగ్గిపెట్టె తీసేసుకున్నారు ఈ సందర్భంలో పార్టీ శ్రేణుల మధ్య కొత్త సేపు తోపులాట జరిగింది పోలీసులు కలగజేసుకొని పరిస్థితిని అదుపులోనికి తీసుకొచ్చారు అలాగే స్థానిక ఎమ్మెల్యే చేరికలపర్వాన్ని చిన్నారెడ్డి మొదలుపెట్టినప్పుడు మీరు అడగలేదని అడగడంతో సరైన సమాధానం రాలేదని ఎమ్మెల్యే అనుచర వర్గం పేర్కొంటున్నారు వనపర్తి జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు మొదలయ్యాయని పార్టీ శ్రేణులు వాపోతున్నారు.

## గొర్రెల కాపరుల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

- డీడీల డబ్బులు అకౌంట్లోకి రావడం సంతోషం
- జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం చైర్మన్ శాంతన్నయాదవ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
గొర్రెల కాపరుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం చైర్మన్ శాంతన్న యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో గొర్రెల యూనిట్ల కోసం జిల్లా వ్యాప్తంగా 16వేలకుపైగా డీడీలు కట్టగా కేవలం 1370 మందికి మాత్రమే వచ్చిందన్నారు. దీంతో డీడీలు కట్టిన గొర్రెల కాపరులు, కురుమ యాదవులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, చాలా మంది అప్పులు తెచ్చి డీడీలు కట్టినట్లు తెలిపారు. ఇటు గొర్రెల యూనిట్లు రాక అటు డబ్బులు రాకపోవడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ డ్డికి విన్నవించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో డీడీల డబ్బులు అకౌంట్లోకి వచ్చినట్లు తెలిపారు. డీడీలు రావడానికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు యాదయ్య యాదవ్, నర్సింలు యాదవ్, చందుయాదవ్, వెంకటేశ్ యాదవ్, నాచ శ్రీనివాస్ యాదవ్, రమేశ్ యాదవ్, గోవింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ సంపదను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
రాజా రామేశ్వరరావు పాలిటెక్నిక్ భవనాన్ని కాపాడడానికి మూడు సంవత్సరాలు గా చేస్తున్న పోరాటం ఫలించి గత ప్రభుత్వంలో 22 కోట్లు మంజూరు కావడానికి స్వాగతిస్తూ వచ్చిన ప్రభుత్వం జీవో నెంబర్ మార్చి మళ్లీ 22 కోట్లు ఇవ్వడానికి కూడా స్వాగతిస్తున్నాము కానీ ఇంతవరకు ప్రారంభం కానీ పనుల వల్ల రాబోకాలంలో ఆ భవనానికి జరిగే నష్టం ఊహించనిది కనుక వెంటనే ప్రారంభించి భవనాన్ని కాపాడాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందన్నారు గురువారం ప్రపంచ వారసత్వ కట్టడాల దినోత్సవ సందర్భంగా, పాలిటెక్నిక్ కళాశాలకు చేరుకొని అక్కడి కట్టడాలను పరిశీలించి శాంక్షన్ అయిన 22 కోట్ల నిధులను వెంటనే పిలిచి భవనం మరమ్మత్తు వెంటనే ప్రారంభించాలని పాలిటెక్నిక్ భవనాన్ని కాపాడాలని అఖిలపక్ష ఐక్యవేదిక పిలుపునిచ్చారు. అలాగే గతంలో ఉన్న పాలిటెక్నిక్ హాస్టల్ భవనాలను మరమ్మత్తులు చేసి కొత్త భవనం ప్రారంభం అయ్యే వరకు విద్యార్థులకు ఆ పాత భవనాలను కేటాయించాలని కోరారు ఎందుకంటే తెలంగాణలోనే అతిపెద్దదైన వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు వసతి గృహాలు లేక బయట మూడువేల నుండి 5000 వరకు చెల్లించి ప్రైవేటు వసతి గృహాలలో ఉండ దాన్ని ఖండిస్తున్నామని వచ్చే అకాడమీక్ మొదలయ్యే ముందు విద్యార్థులను వసతి గృహాలకు అనుమతి ఇవ్వాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు శివకుమార్, భాస్కర్ ,దేవేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయం కింద జమ పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

**నాగర్ కర్నూలు పార్లమెంట్ వ్యయ పరిశీలకులు సౌరభ్**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి తరపున ప్రచారానికి ఖర్చుచేసే రూపాయి ఎన్నికల వ్యయం కింద జమ చేసేవిధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ వ్యయ పరిశీలకులు సౌరభ్ ఆదేశించారు. నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన సౌరభ్, 2013 బ్యాచ్ ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్ , ఛత్తీస్ ఘడ్ అధికారి గురువారం ఉదయం వనపర్తి జిల్లాలో పర్యటించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పెబ్బేరు వద్ద ఎన్నికల వ్యయ పరిశీలకులను కలిసి పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు. అనంతరం వనపర్తి శివారులోని మెట్టుపల్లి వద్ద విధులు నిర్వహిస్తున్న స్టాటికల్ సర్వలియన్స్ బృందం ను కలిసి వారి పనితీరును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకుల నుండి జరిగే లావాదేవీలు అధికమొత్తంలో డబ్బు లావాదేవీల పై ఎలాంటి నిఘా పెట్టారు, లిక్కర్ కంట్రోల్ విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి సమీకృత కంట్రోల్ రూమ్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరీ కమిటీ సెంటర్ ను పరిశీలించారు.ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన పరిశీలకులు ప్రచారానికి పార్టీ ద్వారా, అభ్యర్థి తరపున ఖర్చు చేసే ప్రతి పైసా ను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమ చూపెట్టాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు వస్తె వెంటనే తన ఫోన్ నెంబర్ 8019832010 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఎన్నికల్లో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కించి మదింపు చేయడం జరుగుతుంది ఖర్చులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన ఎఫ్ ఎస్ టి, ఎస్.ఎస్.టి. , వి.ఎస్ టి బృందాల పనితీరు, ఎక్సైజ్ శాఖ ద్వారా చేపట్టిన చర్యలు, బ్యాంకు లావాదేవీల పై నిఘా, మీడియా ద్వారా చేసే ప్రచార ఖర్చుల లెక్కింపు తదితర అంశాలను వ్యయ పరిశీలకులను విశదీకరించారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా వచ్చే ఫిర్యాదుల, సి.విజిల్




యాప్ ద్వారా ఇప్పటి వరకు వచ్చిన 7 ఫిర్యాదుల పరిష్కారం, వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు సమీకృత కంట్రోల్ రూం లో ఏర్పాటు చేసిన సాంకేతికతను దగ్గరుండి వివరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ప్రత్యేక కలెక్టర్ భూసేకరణ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

- నిర్లక్ష్యం వల్లే గర్భిణీ స్త్రీ మృతి
- గర్భిణీ మహిళా మృతిపై విచారణ జరిపించాలి
- శ్రీలత మెటర్నటి నర్సింగ్ హెూమ్‌ను సీజ్ చేయాలి
- ఆసుపత్రి యజమాన్యంపై హత్య కేసు నమోదు చేయాలి
- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్



**కరీంనగర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
గర్భిణీ స్త్రీలు పేద రోగులు వివిధ రోగాలతో ప్రైవేట్ హాస్పటలకు ఆశ్రయిస్తే సకాలంలో వైద్యులు వైద్యం అందించకపోవడం వల్ల రోగులు చనిపోతున్నా వైద్య అధికారులు పట్టించుకోవడం లేదని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ ఆరోపించారు. బుధవారం రోజున శ్రీలత నర్సింగ్ హెూమ్ లో మరణించిన శిరీష అనే గర్భిణి మహిళ మృతిపై విచారణ జరిపించాలని ఆసుపత్రిని వెంటనే సీజ్ చేయాలని కోరుతూ బుధవారం రోజున ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా డిఎంఎచ్ ఓ డాక్టర్ సుజాత కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ, కరీంనగర్ మండలంలోని తీగలకుంట పల్లికి చెందిన వర్షిని పురిటి నొప్పులు రావడంతో ప్రసూతి కోసం నగరంలోని శ్రీలత మెటర్నటి నర్సింగ్ హెూమ్ ప్రైవేట్ ఆసుపత్రిలో వారం క్రితం అడ్మిట్ అయిందని కాగా డెలివరీ చేసిన ఆరు రోజులకే ఆపరేషన్ వికటించి మహిళా మృతి చెందిందని వారు ఆరోపించారు. సోమవారం వరకు ఆరోగ్యంగానే ఉన్న వర్షిని డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నిన్న మరణించడం దిగ్భ్రాంతికలిగించిన విషయమని డాక్టర్ల నిర్లక్ష్యమే దీనికి నిదర్శనమన్నారు. సంబంధిత డాక్టర్లను ఆమె మృతి గల కారణాలను అడిగితే వివరణ ఇవ్వకుండా దాటవేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నర్సింగ్ హెూమ్, మల్టీ స్పెషాలిటీ సూపర్ స్పెషాలిటీ సంతాన సౌఫల్య కేంద్రాలు లాంటి రకరకాల పేర్లు పెట్టి అర్హులైన వైద్యులు లేకుండా వారి యొక్క పట్టికలో అర్హులైన వైద్యులు ఉన్నారని చూపిస్తూ రోగులను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. పార్కింగ్ స్థలాలు ఫైర్ సేఫ్టీ, హాస్పటల్ అనుమతులు అర్హులైన వైద్యులు లేకున్నా హాస్పటల్ నడుపుతున్నారని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన నేటి వరకు ఆస్పత్రిలు తనిఖీ నిర్వహించకపోవడం వల్ల ప్రైవేట్ ఆస్పత్రిలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి సకాలంలో వైద్యం అందక రోగులు చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి బంధువులు లతా నర్సింగ్ హెూమ్ ముందు ఆందోళనలు నిర్వహిస్తే గుట్టు చప్పుడు కాకుండా చనిపోయిన మహిళ బంధువులకు డబ్బులు ఇచ్చి సెటిల్మెంట్లు చేస్తున్న పరిస్థితి జిల్లా కేంద్రం నెలకొల్పిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితులు రావద్దంటే ముందస్తుగా వైద్యాధికారులు ఒక తనిఖీ బృందమ్ ఏర్పాటుచేసి నిజనిర్ధరణ కమిటీ పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై ఆసుపత్రులను సీజ్ చేస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని ఆయన అన్నారు. కరీంనగర్ నగరంలో విచ్చలవిడిగా అర్హులు లేని వైద్యులు ప్రైవేట్ హాస్పిటల్లో నెలకొల్పి వైద్యాన్ని వ్యాపారంగా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా శ్రీ లత నర్సింగ్ హెూమ్ ఆదర్శ హాస్పిటల్ లో చనిపోయిన బాలింత మహిళ ఎలా చనిపోయిందో న్యాయవిచరణ జరిపి ఇటువంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా అధికారులను కోరారు. జిల్లా వైద్యాధికారులు ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో కుమ్మక్కై చర్యలు తీసుకోవడం లేదని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వెంటనే శ్రీలత నర్సింగ్ హెూమ్ సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచాల మురళి,శ్రీనివాస్,నరేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
మనకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన,తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , డీసీసీ అధ్యక్షులు, మనకొండూర్ ఎమ్మెల్యే డా కావ్వంపల్లి సత్యనారాయణ , ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, మనకొండూర్ మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ,మాజీ ఎమ్మెల్యే కోడూరి రవీందర్ గౌడ్ , డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన వెలిచాల రాజేందర్ రావు ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

# గైడియల్ ఒలంపియాడ్ పరీక్షలో జ్యోతి విద్యార్థుల ప్రతిభ



**జగిత్యాల, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్, ఐఐటి అకాడమీ చెందిన విద్యార్థులు గత నెల నిర్వహించిన గైడియల్ ఒలింపియాడ్ పరీక్షలో పి.అనిరుద్ 6వ తరగతి గైడియల్ సైన్స్ ఒలింపియాడ్ లో స్టేట్ 9 వ ర్యాంక్, సుబియ ఆఫ్రా 7వ తరగతి గైడియల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో డిస్ట్రిక్ట్ 1వ ర్యాంక్, సిహెచ్ కీర్తన 7 వ తరగతి గైడియల్ మాథ్స్ ఒలింపియాడ్ లో డిస్ట్రిక్ట్ 4వ ర్యాంకులు సాధించారు. వీరిని పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనికారావు, రజితరావు, అజితారావు ,ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల బరిలో సివిల్ ఇంజనీర్ మానస రెడ్డి

- వినూత్నంగా ప్రచారం చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి
- యువత రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రచారం
- యువతను రైతులను ఓటు బ్యాంకుగా చూస్తున్న పార్టీలు
- ఉచిత విద్య వైద్యం రైతులకు గిట్టుబాటు ధర తన లక్ష్యం
- ఒక్క అవకాశం ఇవ్వండి పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక నవుతా.
- ఈ ఎన్నికల్లో యువత ఓట్లే కీలకమంటున్న మానసరెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
కరీంనగర్ పార్లమెంట్ బరిలో యువ మహిళ సివిల్ ఇంజనీర్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో నిలబడి తన ప్రచారాన్ని వినూత్నంగా విస్తృతంగా కొనసాగిస్తున్నారు. నిరుపేద రైతు కుటుంబం లో పుట్టి పెరిగి కష్టాలు కన్నీళ్లే తన ఆస్తులుగా మలుచుకొని సివిల్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తూ నేటి నిరుద్యోగ యువతకు రైతులకు తన వంతుగా ఏదైనా చేయాలని సంకల్పంతో కరీంనగర్ పార్లమెంటు బరిలో ఇండిపెండెంట్ పోటీ చేస్తున్నారు. అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఇల్లంతకుంటకు వచ్చిన మానసరెడ్డి మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీలు తమ అవసరం కోసం నిరుద్యోగులను రైతులను వాడుకుంటున్నారని గెలవకముందు ఇచ్చిన మాటను గెలిచిన తర్వాత అమలు చేసిన దాఖలాలు లేవని ఆమె అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతను రైతులను ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప వారి లక్ష్యాలను అర్థం చేసుకునే నాయకులే లేరని ఆమె అన్నారు. రాష్ట్రంలో దేశంలో రోజురోజుకీ నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని రైతులు తాము పండించిన పంటను దళారులకు నష్టానికి అమ్ముకొని కష్టాలను మింగుతున్నారని ఆమె చెప్పారు. ఏ ఫ్యాక్టరీ అయినా తాము తయారుచేసిన వస్తువుకు వారే ధరను నిర్ణయించుకుంటారని ఒక రైతు మాత్రం తాను పండించిన పంటకు ధరను నిర్ణయించుకోలేని దీనస్థితిలో ఉన్నారని ఆమె అన్నారు. ఈసారి కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల బరిలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనకు ఏ పార్టీతోని ఏ వ్యక్తులతోని విభేదాలు లేవని అయినప్పటికీ సోషల్ మీడియాలో తన పోస్టులను తన వీడియోలను డిలీట్ చేయిస్తున్నారని రైతు సమస్యలపై మాట్లాడడమే నేను మాట్లాడడం తప్ప లేక నిరుద్యోగ యువతీ యువకులకు అండగా ఉంటానని చెప్పడం నేరమా ఒక్కసారి ఆలోచించండి అని ఆమె అన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకను అవుతానని ఆమె అన్నారు. ఆ శ్రీరామచంద్రుడి ఆశీర్వాదంతో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం ప్రజల దీవెనలతో ముందుకు సాగుతున్నానని ఎవరికి భయపడనని గెలుపు ఓటములు సహజమని ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మార్పు తీసుకొస్తానని ఆమె అన్నారు. తనకు ప్రజల అండదండలే ఉన్నాయని ఆస్తిపాస్తులు లేవని ప్రజా ఆశీర్వాదంతోనే ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తున్నానని మీ అందరి ఆశీర్వాదంతో ముందుకు వెళు తున్నానని ఆమె అన్నారు. ఆమె వెంట స్థానిక నాయకులు బోళ్ళ స్వామి వంశీ తదితరులు ఉన్నారు.

# నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**జగిత్యాల, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. గురువారం జిల్లాలోని బీమారం, మేడిపల్లి మండలాల్లోని భీమారం, లింగంపేట, మేడిపల్లి, కొండాపూర్ గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి నీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. కేంద్రంలోని వారికి ఓ ఆర్ ఎస్ పాకెట్స్ లను పంపిణీ చేశారు. ఆయన వెంట ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# రెట్టింపు మెజారిటీతో బండిని గెలిపిద్దాం

**కరీంనగర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
గ్రామాల్లోని ఇంటింటికి తిరుగుతూ ప్రతీ ఒక్క ఓటర్ ను కలవాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి బీజేపీ ముఖ్యనాయకుల,సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా, ముఖ్య అతిథిగా హాజరైన జయశ్రీ మాట్లాడుతూ భారత దేశ సంక్షేమం కోసం నరేంద్ర మోదీ అమలుచేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు వివరించాలని కోరారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులను కూడా వివరించాలని పేర్కొన్నారు. కార్యకర్తలకు పని విభజన చేసి బూత్ ను పటిష్టపరచాలని కోరారు. నేదునూర్ గ్రామానికి సంబందించిన బిసి యువజన మండల అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు కాల్వ మల్లేశం కు కండువా కప్పి పార్టీ లోకి చేర్చుకున్నట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కోమల ఆంజనేయులు,ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, మాజీ ఎంపీపీ దొంగల రాములు,రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి,సాయిని మల్లేశం,అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,వివిధ మండలాల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,నగునూరి శంకర్,రాపాక ప్రవీణ్,ఎనుగుల అనిల్, కొలిపాక రాజు,జిల్లా నాయకులు మియ్యాపురం లక్ష్మణాచారి,మావురపు సంపత్,ఎర్రోజు లక్ష్మణ్,కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బామాండ్ల రాజు, పున్నం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# డిగ్రీ కళాశాల మైదానంలో బెంచీలు ధ్వంసం

- బెంచీలు ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలి
- పోలీస్ స్టేషన్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యుల పిటిషన్



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
జమ్మికుంట ప్రభుత్వం డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్ ట్రాక్ పక్కన ఉన్న బెంచీలను ధ్వంసం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు. బుధవారం సాయంత్రం 7:30 సమయంలో మద్యం మత్తులో వాహనం నడిపి డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్ ట్రాక్ పక్కనే ఉన్న బెంచ్ లను ధ్వంసం చేయడం జరిగిందనీ పోలీసులు వెంటనే గుర్తు తెలియని వాహనం వ్యక్తిని కనుక్కొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. అదేవిధంగా సాయంత్రం వేళలో కళాశాల మైదానంలో మద్యం బాబులు విచ్చల విడిగా మద్యం సేవిస్తున్నారనీ గ్రౌండ్ కు ఆనుకొని పక్కనే ప్రభుత్వ గర్ల్స్ హాస్టల్ ఉందనీ వెంటనే పోలీస్ సిబ్బంది అప్రమత్తమై ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రతిరోజు పెట్రోలింగ్ చేయాలని కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీరాముడి పట్టాభిషేకం



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
అపర అయోధ్యగా పేరొందిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీసీతారాముల పట్టాభిషేకం వేడుకను అర్చకులు వైభవోపేతంగా జరిపించారు. శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కళ్యాణ మండపం ఆవరణలో అందంగా అలంకరించిన వేదికపై సుగంధ పరిమళ పుష్పాలంకృతులైన శ్రీ సీతారాముల ఉత్సవ మూర్తులను కొలువు తీర్చగా మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్ఛరణల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు, శేషం వంశీధరాచార్యుల ఆధ్వర్యంలో వేద పండితులు శేషం సీతారామాచార్యులు శ్రీ సీతారాములకు పట్టాభిషేకం మహెూత్సవ వేడుకను వైభవోపేతంగా జరిపించారు. శ్రీ సీతారాముల పట్టాభిషేక మహెూత్సవ వేడుకకు హాజరైన భక్తుల రామనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తుల కు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో కందుల సుధాకర్ ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు కావటి మోహన్, రవి, రాజయ్య, మల్లారెడ్డి, రమేష్, ప్రవీణ్, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం వ్యాఖ్యలను న్యాయస్థానం సుమోటోగా తీసుకోవాలి

- మంత్రి పొన్నంపై బీజేపీ నేతలు ఎస్.కుమార్, సంగప్ప, గుగ్గిళ్ల ఫైర్



**కరీంనగర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
లిక్కర్ స్కాం నిందితుడు వ్యాపారవేత్త శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.500 కోట్ల విలువైన ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇవ్వగానే బెయిల్ వచ్చిందంటూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించింది. ఎలక్ట్రోరల్ బాండ్స్ కు, బెయిల్ కు సంబంధమేందని ప్రశ్నించింది. పొన్నం వ్యాఖ్యలు న్యాయ స్థానాన్నే అవమానించేలా ఉన్నాయని మండిపడింది. పొన్నం తీరును చూస్తుంటే ఆయనకు పిచ్చి పట్టినట్లుందని అనుమానం వ్యక్తం చేసింది. తక్షణమే ట్రీట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. న్యాయ స్థానం సైతం పొన్నం వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఎవరెన్ని కుట్రలు చేసినా బండి సంజయ్ కుమార్ 4 నుండి 5 లక్షల బంపర్ మెజారిటీతో ఎంపీగా గెలిచి చరిత్ర సృష్టించ బోతున్నారని ధీమా వ్యక్తం చేసింది. ఈరోజు కరీంనగర్లోని ఎంపీ కార్యాలయంలో ఎస్.కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, కుమ్మరి శంకర్, మధుకర్, రమణారెడ్డి తదితరులు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత ఎస్ కుమార్ మాట్లాడుతూ,కాంగ్రెస్ రాష్ట్ర నేతలు అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. చివరకు సుప్రీంకోర్టుపై కూడా మాట్లాడే పరిస్థితి వచ్చింది. మంత్రి పొన్నం ప్రభాకర్ న్యాయ వ్యవస్థపై కూడా అభాండాలు మోపుతున్నారు. తన స్థాయికి మించి బీజేపీ నేతలపై మాట్లాడుతు న్నారు. బూతులు మాట్లాడితే, తిడితే పేరొస్తుంద నుకుంటే పొరపాటు. బీఆర్ఎస్ నేతలు కూడా గతంలో ఇట్లనే మాట్లాడితే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ నేతలది కూడా బీఆర్ఎస్ యూనివర్శిటీలోనే చదువుకున్నట్లున్నారు. లిక్కర్ స్కాంలో నిందితుడు శరత్ చంద్రారెడ్డి రూ.500 కోట్ల విలువైన ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇచ్చినందుకు ప్రతిఫలంగానే బెయిల్ వచ్చిందని పొన్నం మాట్లాడటం సిగ్గు చేటు. ఎలక్ట్రోరల్ బాండ్స్ కు, బెయిల్ కు సంబంధమేంది పొన్నం వ్యాఖ్యలను న్యాయ వ్యవస్థ సీరియస్ గా తీసుకోవాలి కరీంనగర్ ఎంపీ ఎన్నికల్లో బండి సంజయ్ 4 నుండి 5 లక్షల మెజారిటీతో గెలవబోతున్నారని తేలడంతో పొన్నంకు భయం పట్టుకుంది. కాంగ్రెస్ నుండి అభ్యర్దే కరువయ్యారు. ఈ ఆందోళనతోనే పొన్నం ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నరు. దేశంలో ఏ సర్వే చూసినా నరేంద్రమోదీ ప్రభుత్వానికి 400 సీట్లు వస్తాయని తేలడంతో కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నరు. అని వ్యాఖ్యానించారు. అనంతరం సంగప్ప మాట్లాడుతూ, ఎవరైనా మంత్రి అయితే వారి గౌరవం పెరిగేలా వ్యవహరిస్తారు.. కానీ పొన్నం ప్రభాకర్ మాత్రం మంత్రి కాగానే తన స్థాయిని తానే తగ్గించుకునేలా మాట్లాడుతున్నరు. బీజేపీపైన, మోదీపైన, ఎంపీపైన అడ్డగోలుగా మాట్లాడుతున్నరు. పొన్నం ప్రభాకర్ నీ స్థాయి ఏమిటో కరీంనగర్ ప్రజలను అడిగితే తెలుస్తుంది. కరీంనగర్ లో నీకు రాజకీయ భవిష్యత్తు లేదని తెలిసి హుస్నాబాద్ పారిపోయినవ్. నువ్వా ప్రధాని గురించి మాట్లాడేది. దేశ సేవ కోసం కుటుంబాన్ని పక్కన పెట్టిన మహానేత. ఆయనపై అవినీతి ఆరోపణలు చేస్తావా ఎలక్ట్రోరల్ బాండ్స్ కాంగ్రెస్ సహా అన్ని పార్టీలకు వచ్చినయ్. రాజకీయాల్లో నల్లధనం ఉండకూడదనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం దేశ చరిత్రలోనే సంచలనమైన ఎలక్ట్రోరల్ బాండ్స్ విధానాన్ని తీసుకొచ్చారు. నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ విధానం తీసుకొస్తే నల్లధనంపై ఆధారపడ్డ కాంగ్రెస్ అల్లాడిపోయింది. డీజిల్ కు కూడా పైసల్లేవని గగ్గోలు పెడుతోంది సుప్రీంకోర్టు ద్వారా శరత్ చంద్రారెడ్డికి బెయిల్ వచ్చింది. కానీ పొన్నం వ్యాఖ్యలు సుప్రీంకోర్టునే అవమానించినట్లున్నాయి. వెంటనే గౌరవ సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి. సుమోటోగా తీసుకుని పొన్నంపై చర్యలు తీసుకోవాలి. జైల్లో వేయాలి. బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత పొన్నం లేదు. నిజాయితీ రాజకీయాలకు, ప్రజాసేవకు నిదర్శనం బండి సంజయ్. మోదీ, బండి సంజయ్ లను విమర్శించడమంటే ఆకాశంపై ఉమ్మేసినట్లే ఉంటుందని గుర్తుంచుకుని మాట్లాడాలి,గుగ్గిళ్ల రమేశ్ మాట్లాడుతూ,బండి సంజయ్ చేసిన పోరాటాలవల్లే ఈరోజు కేసీఆర్ సర్కార్ ను ప్రజలు గద్దె దింపారు. గుడ్డిలో మెల్లగా పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వచ్చారు. అంతే తప్ప గత ఐదేళ్లలో ఏనాడూ కాంగ్రెస్ కానీ, పొన్నం కానీ పోరాటాలు చేయలేదు పైగా పొన్నం బీఆర్ఎస్ తో కుమ్మక్కై చీకటి ఒప్పందాలు చేసుకుని పనిచేస్తున్నారు. కరీంనగర్ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కాంగ్రెస్ నుండి డమ్మీ అభ్యర్థిని నిలబెడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బండి సంజయ్ 4 లక్షల బంపర్ మెజారిటీతో గెలవడం తథ్యం. అని పేర్కొన్నారు.

# ఆపరేషన్ వికటించి మహిళ మృతి



**కరీంనగర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
కరీంనగర్ రూరల్ మండలంలోని తీగలగుట్టపల్లికి చెందిన వర్షిణికి పురిటి నొప్పులు రావడంతో ప్రసూతి కోసం శ్రీ లత ఆసుపత్రిలో వారం రోజుల క్రితం అడ్మిట్ అయి ఓ బాబుకు జన్మనిచ్చింది. కాగా డెలివరీ చేసిన ఆరు రోజులకు ఆపరేషన్ వికటించి మహిళ మృతి చెందిందని మృతురాలి బంధువులు శ్రీ లత ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. నిన్నటి వరకు బాగానే ఉన్నా వర్షిణి డాక్టర్ల నిర్లక్ష్యం వలననే చనిపోయిందని చట్టపరమైన విచారణ జరిపి న్యాయం చేయాలన్నారు. ఈ విషయం పై డాక్టర్ లను వివరణ కోరగా తమకేం సంబంధం లేదని దాటవేశారు. ఆసుపత్రి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అవని

## ఊపిరితిత్తులను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి!



కొంత మందికి సీజన్ ఏదైనా శ్వాస తీసుకోవడంలో తరచూ ఇబ్బంది తలెత్తుతుంది. వీరిలో ఊపిరితిత్తులు బలహీనంగా ఉంటాయి. వాయు కాలుష్యం స్థాయిలు పెరుగుతున్న కొద్దీ ఊపిరి తిత్తుల అనారోగ్యం కూడా పెరుగుతుంది. ధూమపానానికి బానిసలైతే ముందుగా దాన్ని మానేయడానికి ప్రయత్నించాలి. లేదంటే ఊపిరితిత్తులు మరింత పాడైపోతాయి. జీవనశైలిలో మార్పులతో పాటు ఆహారంలో కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. రోజు వారి మెనూలో కొన్ని ప్రత్యేక వంటకాలను చేర్చుకోవడం ద్వారా ఊపిరి తిత్తుల ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఎలాంటి ఆహారాలు తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం.. దగ్గు, జలుబుని తగ్గించేందుకు అల్లాన్ని ఎక్కువగా వంటల్లో వినియోగిస్తుంటాం. అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణా లు కూడా అధికంగా ఉంటాయి. ఇది శ్వాసకోశం నుంచి విషపదార్థాలను బయటకు పంపిస్తుంది. అల్లంలో మెగ్నీషియం, పొటాషియం, బీటా కెరోటిన్, జింక్ వంటి విటమిన్స్, ఖనిజాలు వంటి ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి. ఆస్తమా సమస్య ఉంటే వెల్లుల్లి తప్పక తినాలి. ఎందుకంటే ఇందులో ఉండే అల్లిసిన్ అనే నిర్దిష్ట పదార్థం యాంటీబయాటిక్ గా పనిచేస్తుంది. వెల్లుల్లి ఊపిరితిత్తుల క్యాన్సర్ నుంచి ఉపశమనం కలిగిస్తుంది. శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు పసుపు సహజ ఔషధంగా పనిచేస్తుంది. ప్రతి రోజు శరీరంలో కొంత మొత్తంలో పసుపు తీసుకుంటే ఊపిరితిత్తులు శుభ్రంగా ఉంటాయి. పసుపు రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడుతుంది. బరువు తగ్గడానికి గ్రీన్ టీని క్రమం తప్పకుండా తాగాలి. ఆరోగ్యకరమైన ఊపిరితిత్తుల నుంచి బరువు తగ్గడం వరకు గ్రీన్ టీలో అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుంది.







# కొబ్బరి నీరా..? నిమ్మరసమా..?

## మండే ఎండల్లో ఏ పానీయం ఎనర్జీ డ్రింక్‌గా పనిచేస్తుంది





వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతతో చాలా మంది ప్రజలు డీహైడ్రేషన్ సమస్యను ఎదుర్కొంటారు. ఈ సీజన్‌లో ఎప్పటికప్పుడు హైడ్రేటింగ్ డ్రింక్ తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. హైడ్రేటింగ్ డ్రింక్స్ విషయానికి వస్తే, ప్రజలకు ముందుగా గుర్తుకు వచ్చేది నిమ్మకాయ నీరు.. కొబ్బరి నీరు.. ఈ రెండు ద్రవపదార్థాలు డీహైడ్రేషన్ సమస్య నుంచి శరీరాన్ని రక్షించడానికి ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. అయితే, ఈ రెండింటిలో ఏది మంచిదని ప్రజలు తరచుగా ఆలోచిస్తుంటారు.. వేసవి కాలంలో శరీరంలో హైడ్రేషన్‌ను నిర్వహించడం అవసరం.. దీని కోసం మనం ఎప్పటికప్పుడు ఎనర్జీ డ్రింక్స్ తాగడం ఉత్తమం.. ఇలాంటి పరిస్థితుల్లో కొందరు కొబ్బరి నీళ్లు తాగితే మరికొంత మంది నిమ్మరసం తాగేందుకు ఇష్టపడుతుంటారు. కావున ఈ రెండింటిలో ఏది మంచిదో ఇప్పుడు తెలుసుకోండి..

**కొబ్బరి నీళ్లు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు..**

కొబ్బరి నీళ్ల గురించి మాట్లాడుకున్నట్లయితే.. ఇది హైడ్రేషన్ కోసం ఉత్తమంగా పనిచేసే ఎలక్ట్రోలైట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కొబ్బరి నీళ్లలో పొటాషియం, సోడియం, కాల్షియం, ఎలక్ట్రోలైట్స్, మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. ఇది శరీర ద్రవాలను సమతుల్యం చేయడానికి, కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. కొబ్బరి నీళ్లలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీకు తక్షణ శక్తిని ఇస్తాయి. నిమ్మకాయ నీటి ప్రయోజనాలు.. లెమన్ వాటర్ తక్కువ కేలరీల పానీయం.. నిమ్మరసంలో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక సీజనల్ వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. ఇది కాకుండా, ఇది మీ జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. నిమ్మకాయ ఆమ్లంగా ఉన్నప్పటికీ, ఆల్కలీన్ లక్షణాలను కలిగి ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరం స్థాయిని నిర్వహించడానికి పనిచేస్తుంది. వేసవిలో నిమ్మరసం తాగడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. నిమ్మ నీరు లేదా కొబ్బరి నీరు, హైడ్రేషన్‌కు ఏది మంచిది? వేసవి కాలంలో మీ శరీరాన్ని డీహైడ్రేషన్ నుండి రక్షించుకోవడానికి మీరు నిమ్మరసం.. కొబ్బరి నీరు రెండింటినీ తాగవచ్చు. ఒకవైపు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ లోపాన్ని భర్తీ చేస్తే, మరోవైపు నిమ్మరసం సహజంగా శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. ఎలక్ట్రోలైట్స్ సహాయంతో, మీరు వ్యాయామం చేయడానికి ముందు లేదా వ్యాయామం చేసిన తర్వాత కూడా అల సిపోరు. ఖాళీ కడుపుతో నిమ్మనీరు.. కొబ్బరి నీళ్లు తాగడం వలన కలిగే ప్రయోజనాలు.. నిమ్మకాయ నీటిలో ఉండే విటమిన్ సి శరీరం నుండి ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించడంలో సహాయపడుతుంది. వేసవి కాలంలో మీరు అధిక చెమట కారణంగా త్వరగా అలసిపోతారు. అటువంటి పరిస్థితిలో మీరు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కొబ్బరి నీటిని తాగడం ద్వారా మీ రోజును ప్రారంభించవచ్చు. అంతేకాకుండా.. రోజంతా రిఫ్రెష్‌గా, యాక్టివ్‌గా ఉండేందుకు మీరు రోజులో ఎప్పుడైనా నిమ్మకాయ నీటిని సిద్ధం చేసుకొని త్రాగవచ్చు.. ఇవి డీహైడ్రేషన్ బారి నుంచి కాపాడి.. ఆరోగ్యంగా ఉంచుతాయి.

## యాపిలా మజాకా.. డయాబెటిస్ రోగులు రోజూ ఒకటి తింటే ఏమవుతుందో తెలుసా..?

రోజూ ఓ యాపిల్ తింటే డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన అవసరం రాదని పేర్కొంటుంటారు.. ఈ మాట ఎక్కడో ఓ చోట వింటూనే ఉంటాం.. వైద్యులు కూడా తరచూ ఇలాంటి విషయాన్నే చెబుతుంటారు. అయితే, నిజంగానే యాపిల్స్ తినడం వల్ల చాలా రోగాలను దూరం చేసుకోవచ్చు. డాక్టర్ల సూచన ప్రకారం.. డయాబెటిస్‌లో కూడా ఆపిల్ చాలా మేలు చేస్తుంది.. డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచేందుకు పనిచేస్తుంది.. అంటే.. షుగర్ ను కంట్రోల్ చేసేందుకు యాపిల్ బాగా ఉపయోగపడుతుందని సర్వేలో కూడా తేలింది. వాస్తవానికి మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా పండ్లు తినాలి. తియ్యటి పండ్లు.. మామిడి, అరటి, దానిమ్మ సహజ చక్కెర ఎక్కువగా ఉండే







వాటిని తినడం ప్రమాదమే.. ఈ పండ్లలో గ్లూకోజ్ ఎక్కువగా ఉండటం వల్ల మధుమేహం వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ డయాబెటిస్ ఉంటే.. షుగర్ స్థాయి పెరుగుతుంది.. తినకూడని పండ్ల జాబితాలో ఆపిల్ లేదు. రోజూ ఒక యాపిల్‌ను క్రమం తప్పకుండా తినే మధుమేహ రోగి తన రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్ ఉంచుకోవచ్చని అధ్యయనంలో తేలింది. ఎందుకంటే..యాపిల్స్ తక్కువ గ్లైసెలిక్ కలిగి ఉంటాయి. ఫలితంగా యాపిల్స్ తినడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. అదనంగా, ఆపిల్లో ఫైబర్, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. పండులో కొవ్వు ఉండదు. కాబట్టి యాపిల్ ఫ్యాట్ కట్టర్‌గా కూడా ఉపయోగపడుతుంది.

## పిల్లలకు ఏ వయసు నుంచి గుడ్డు తినిపించాలి?

### -రోజుకు ఎన్ని గుడ్లు తింటే మంచిది?





గుడ్డు సూపర్ ఫుడ్ అంటారు. దీనిలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా పిల్లలకు గుడ్డు తనిపిస్తే అందులోని ప్రోటీన్, ఖనిజాలు, ఇతర అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ చాలా మందికి తమ పిల్లలకు ఏ వయసు నుంచి గుడ్డు తినిపించాలి? రోజుకు ఎన్ని గుడ్లు ఇవ్వాలి? అనే సందేహం మిగిలిపోతుంది.

**పిల్లలకు ఏ వయస్సు నుండి గుడ్లు తినిపించాలి?**

నిజానికి.. ఆరు నెలల తర్వాత పిల్లలకు గుడ్లు ఇవ్వడం ప్రారంభించవచ్చు. ఈ వయస్సు నుంచి వారికి ఎక్కువ పోషకాహారం అవసరం. గుడ్డులో పుష్కలంగా ప్రోటీన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి పిల్లల ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

**రోజుకు ఎన్ని గుడ్లు తినాలి?**

బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చినప్పటి నుంచి గుడ్లు ఇవ్వడం ప్రారంభించాలి. అయితే మొదట్లో సగం గుడ్డు మాత్రమే తినిపించాలి. నెమ్మదిగా అలవాటు చేయాలి. దీనితో పాటు మరికొన్ని ఆహారాలు కూడా తినిపించాలి. తద్వారా పిల్లలకు అలెర్జీ ఉందో లేదో తెలుసుకోవచ్చు. క్రమంగా పిల్లవాడు పెరుగుతున్నప్పుడు సగం గుడ్డుకు బదులుగా మొత్తం గుడ్డు ఇవ్వడం ప్రారంభించాలి. బిడ్డకు ఏడాది వయస్సు వచ్చినప్పటి నుంచి ప్రతిరోజూ మొత్తం గుడ్డు తినిపించవచ్చు. ఇది బిడ్డ ఎదుగుదలకు సహాయపడటమే కాకుండా పిల్లల ఎముకలను బలపరుస్తుంది.

**గుడ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు**

గుడ్లలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది పిల్లల కండరాలను బలపరుస్తుంది. అంతే కాకుండా ఇందులో ఉండే విటమిన్ ఎ, డి, ఇ పిల్లల ఎముకలతో పాటు కళ్లకు బలం చేకూరుస్తాయి.


**గుడ్డులోని ఏ భాగాన్ని ఆహారంగా ఇవ్వాలి?**

మీ చిన్నారికి మొదటిసారి గుడ్లు ఇస్తున్నట్లయితే పసుపు భాగంతో ప్రారంభించాలి. ఆపై క్రమంగా గుడ్లను తినడం ప్రారంభించినప్పుడు మొత్తం గుడ్డుకు ఆహారంగా ఇవ్వొచ్చు.

**గుడ్లు తినిపించేటప్పుడు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి**

కొంతమంది పిల్లలకు గుడ్లు అంటే ఎలర్జీ రావచ్చు. కాబట్టి మొదట కొద్దిగా మాత్రమే గుడ్డు తినిపించాలి. అలెర్జీ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. పిల్లలకు ఎప్పుడూ తాజా గుడ్లు మాత్రమే తినిపించాలి. ఎక్కువ కాలం ఉంచిన గుడ్లు ఇవ్వకూడదు.

## పరుగులు పెడుతున్న పసిడి.. తొలిసారి రాకార్డు స్థాయికి ధర.!



బంగారం, వెండి ధరలు పరుగులు తీస్తున్నాయి. రోజురోజుకు సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. ఇప్పటికే ఆల్‌టైమ్ హైకి చేరిన బంగారం ధరలు మంగళవారం మార్కెట్‌లో మరోసారి భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ నేపథ్యంలో దేశీయ మార్కెట్లలో తీవ్ర ప్రభావం పడుతోంది. పెరుగుతున్న ధరలతో బంగారం సామాన్యులకు అందకుండాపోతోంది. అయితే, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా మదుపరులు బంగారంపై పెట్టుబడుల వైపు దృష్టి సారిస్తున్నారు. దీంతో డిమాండ్ పెరిగి.. ధరలు పెరుగుతున్నాయి. దేశీయ మార్కెట్లలో మంగళవారం బంగారం ధర ఆల్‌టైం రికార్డు స్థాయికి చేరింది. తొలిసారిగా రూ.75వేలకు చేరువైంది. 22 క్యారెట్ల బంగారంపై రూ.900 పెరిగి తులం రూ.67,950కి చేరింది. 24 క్యారెట్ల పసిడిపై రూ.980కి పెరిగి తులానికి రూ.74,130కి చేరింది. పెరిగిన ధరల ప్రకారం దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే%శా% చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రూ.68,700లు పలుకుతోంది. ఇక 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రూ.74,950లకు చేరింది. ఆర్థిక రాజధాని ముంబయి నగరంలో 22 క్యారెట్ల తులం బంగారం రూ.67,950 లు ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రూ.74,130కి చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.68,100లు ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.74,280లు పలుకుతోంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,950లు ఉంటే.. 24 క్యారెట్ల బంగారం రూ.74,130కి చేరింది.

## ఆ రెండు బ్యాంకుల

# క్రెడిట్‌కార్డు యూజర్లకు షాక్

బ్యాంకింగ్ విషయంలో పెరిగిన టెక్నాలజీ చాలా సేవలు యూజర్లకు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డుల వల్ల రోజువారీ లేదా నెలవారీ బిల్లుల చెల్లింపు మరింత సులభమైంది. అయితే టెలికమ్యూనికేషన్, విద్యుత్, గ్యాస్, నీరు, ఇంటర్నెట్ సేవలు, కేబుల్ సేవల వంటి యుటిలిటీ బిల్లులను చెల్లించే వారి సంఖ్యం బాగా పెరిగింది. కానీ యస్ బ్యాంక్ లేదా ఐడీఎఫ్ ఫస్ట్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లను వినియోగదారులకు ఆయా బ్యాంకులు షాక్ ఇవ్వనున్నాయని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అతి త్వరలో ఈ చెల్లింపులు చేయడం మరింత ఖరీదైనదిగా మారుతుందని తెలుస్తుంది. క్రెడిట్ కార్డుల ద్వారా యుటిలిటీ బిల్లుల చెల్లింపుపై సర్‌ఛార్జ్ విధించాలని రెండు బ్యాంకులు నిర్ణయించాయి. ఈ నిబంధన మే 1 నుంచి అమల్లోకి వస్తుంది. అంటే రెండు బ్యాంకుల క్రెడిట్ కార్డుల ద్వారా యుటిలిటీ బిల్లులు చెల్లించడంపై సర్‌చార్జి చెల్లించాల్సి ఉంటుంది. అంతకుముందు, చాలా బ్యాంకులు యుటిలిటీ బిల్లులు, బీమా, అద్దె చెల్లింపులపై రివార్డ్ పాయింట్లు ఇవ్వడం నిలిపివేశాయి. ఈ పెంపు గురించి వివరాలను తెలుసుకుందాం. యస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ద్వారా ఒక స్టేట్‌మెంట్ సైకిల్‌లో రూ. 15,000 కంటే ఎక్కువ బిల్లు చెల్లింపులపై 1 శాతం సర్‌ఛార్జ్, జీఎస్టీ విధిస్తుంది. అయితే యస్ బ్యాంక్ ప్రైవేట్ క్రెడిట్ కార్డ్ ద్వారా





చెల్లింపుపై ఎటువంటి సర్‌ఛార్జ్ ఉండదు. ఐడీఎఫ్‌సీ క్రెడిట్ కార్డ్ ద్వారా ఒక స్టేట్‌మెంట్ సైకిల్‌లో రూ. 20,000 కంటే ఎక్కువ బిల్లు చెల్లింపులపై ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ 1 శాతం సర్‌ఛార్జ్, జీఎస్టీను విధిస్తుంది. అయితే యుటిలిటీ సర్‌ఛార్జ్ యొక్క ఈ నియమం మొదటి ప్రైవేట్ క్రెడిట్ కార్డ్, ఎల్ఐసీ క్లాసిక్ క్రెడిట్ కార్డ్, ఎల్ఐసీ సెలెక్ట్ క్రెడిట్ కార్డ్‌లకు వర్తించదు. ఆయా కార్డులతో అద్దె లావాదేవీలపై సర్‌ఛార్జ్‌లను ప్రవేశపెట్టిన తర్వాత క్రెడిట్ కార్డ్ జారీ చేసేవారు ఇప్పుడు ఈ పద్ధతిని యుటిలిటీ లావాదేవీలకు విస్తరిస్తున్నారు. ముఖ్యంగా ఈ సేవలు బ్యాంకుకు తక్కువ మార్జిన్ వ్యాపార వర్గం కాబట్టి యస్ బ్యాంక్, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ తర్వాత ఇతర బ్యాంకులు సర్‌ఛార్జ్‌లను ప్రవేశపెడుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. వ్యక్తిగత క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగించి యుటిలిటీ లావాదేవీలు చేసే వారికి వ్యాపార ఖర్చులు ఉంటున్నాయని, క్రెడిట్ కార్డు వినియోగదారులు వాటిపై రివార్డ్‌లను సంపాదిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దుర్వినియోగాన్ని అరికట్టడానికి బ్యాంకులు యుటిలిటీ లావాదేవీలపై సర్‌ఛార్జ్‌లను అమలు చేస్తున్నాయి.

# మార్కెట్

## వివాదాల్లో నెస్లే కంపెనీ..

## పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం





స్విట్జర్లాండ్ దిగ్గజం నెస్లే మరోసారి వివాదాల్లో చిక్కుకుంది. 2015లో మ్యాగీకి సంబంధించి కంపెనీ వివాదాల్లో చిక్కుకుంది. స్విస్ కంపెనీలపై నిఘా పెట్టే వెబ్‌సైట్ 'పబ్లిక్ ఐ' విచారణ తర్వాత ఇప్పుడు ఆ సంస్థ మళ్లీ వివాదంలోకి వచ్చింది. భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న రెండు బేబీ ఉత్పత్తుల్లో కంపెనీ భారీ మొత్తంలో చక్కెరను ఉపయోగిస్తుందని నెస్లేపై జరిపిన విచారణలో వెల్లడైంది. ఐరోపా, బ్రిటన్, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో ఈ ఉత్పత్తులను విక్రయించినప్పుడు వాటిలో చక్కెర మొత్తం ఉండదు. ఈ వివాదం తర్వాత కంపెనీ షేర్లలో క్షీణత నెలకొంది. గురువారం ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ షేర్లు 3.5 శాతం పడిపోయాయి. ఇంతకీ ఆ వివాదం ఏంటో తెలుసుకుందాం.

నెస్లే స్విట్జర్లాండ్‌లోని ప్రసిద్ధ సంస్థ, దాని ఉత్పత్తులు భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అమ్ముడవుతున్నాయి. ఇప్పుడు పిల్లల ఆరోగ్యంతో నెస్లే ఆడుకుంటుందా అనేది ప్రశ్న తలెత్తుతోంది. ఇది అంతర్జాతీయ ప్రమాణాల ఉల్లంఘన అని మేం చెప్పడం లేదు. సూచించిన నిబంధనల ప్రకారం, బేబీ మిల్క్, సెరెలాక్ వంటి ఉత్పత్తులకు అదనపు చక్కెరను జోడించడం అనేది ఊబకాయం, దీర్ఘకాలిక వ్యాధులను నివారించే లక్ష్యంతో అంతర్జాతీయ మార్గదర్శకాలను ఉల్లంఘించడమే.

**అసలు విషయం ఏమిటి?**

వాస్తవానికి స్విస్ కంపెనీ పబ్లిక్ ఐ తన ఉత్పత్తులను పరిశోధించినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పేద దేశాలలో పిల్లల ఉత్పత్తులకు కంపెనీ ఎక్కువ చక్కెరను జోడిస్తుందని, అభివృద్ధి చెందిన దేశాలలో చక్కెర మొత్తం అస్సలు ఉండదని లేదా అతితక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. అయితే అన్ని నిబంధనలను పాటిస్తున్నామని కంపెనీ చెబుతోంది. ఈ విషయం పబ్లిక్ ఐ ద్వారా పరిశోధించబడినప్పుడు, కంపెనీ తన ఉత్పత్తులలో చేర్చిన విటమిన్లు, ఖనిజాల వంటి వాటి గురించి ఉత్పత్తిపై సమాచారం ఇస్తున్నట్లు కనుగొన్నారు. కానీ చక్కెర సమాచారం వెల్లడించలేదు.

**నెస్లేకి భారత్ పెద్ద మార్కెట్**

భారతదేశంలో నెస్లే బేబీ ఉత్పత్తుల అమ్మకాలు తగ్గినందున ఈ విషయం భారతదేశానికి కూడా ముఖ్యమైనది. గణాంకాల ప్రకారం, 2022 సంవత్సరంలో నెస్లే భారతదేశంలో రూ. 20,000 కోట్ల కంటే ఎక్కువ విలువైన సెరెలాక్ ఉత్పత్తులను విక్రయించింది. భారతదేశంలో విక్రయించే బేబీ ఉత్పత్తులలో సాధారణంగా 3 గ్రాముల చక్కెర ఉంటుంది. అయితే బ్రిటన్, జర్మనీ, యూరప్ వంటి అభివృద్ధి చెందిన దేశాల గురించి మాట్లాడినట్లయితే, ఇక్కడ చక్కెర మొత్తం జీనో శాతం. %ఔనూ% ప్రకారం, అధిక చక్కెర ఊబకాయానికి కారణమవుతుంది. ముఖ్యంగా పిల్లలకు చక్కెర ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేయడం వల్ల చిన్నవయసులోనే ఊబకాయం బారిన పడుతున్నారు.

# మ్యూచువల్ ఫండ్స్ కేవైసీ నిబంధనల్లో మార్పులు

**ఆ పని చేయకపోతే ఇక అంతే..!**

భారతదేశంలో పెట్టుబడిదారులు ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మ్యూచువల్ ఫండ్స్‌లు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే ఇటీవల మ్యూచువల్ ఫండ్స్ ఖాతాదారులకు కేవైసీ నిబంధనల్లో మార్పులు తీసుకొచ్చారు. ఈ మార్పులు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. కేవైసీ అప్‌డేట్ చేసుకోని చాలా మంది పెట్టుబడిదారు లావాదేవీలు ఇప్పటికే స్తంభింపజేశారు. కేవైసీ రిజిస్ట్రేషన్ కోసం ఆమోదించబడిన అధికారికంగా చెల్లుబాటు అయ్యే పత్రాలు (ఓవీడీ) తగ్గించడం వల్ల చాలా మంది పెట్టుబడిదారులు చెల్లని కేవైసీ స్థితితో ఉన్నారని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇలాంటి వారు సంబంధిత పత్రాలను అందించిన కేవైసీ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో మ్యూచువల్ ఫండ్స్ ఖాతాదారులు కేవైసీ అప్‌డేట్ గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం.





**కేవైసీను అప్‌డేట్ చేయాల్సింది ఎవరు?**

చెల్లని కేవైసీ స్థితి కలిగిన పెట్టుబడిదారులు కాలం చెల్లిన పత్రాల కారణంగా వారి లావాదేవీలు ఆగిపోయినట్లు కనుగొనవచ్చు. ఆమోదయోగ్యమైన పత్రాలను ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడీ వంటి అధికారికంగా చెల్లుబాటు అయ్యే పత్రాలు ద్వారా కేవైసీను అప్‌డేట్ చేసుకోవచ్చు.

**తప్పనిసరి పునః కేవైసీ ప్రక్రియ**

చెల్లని కేవైసీ స్థితి కలిగిన వారు తప్పనిసరిగా ఓవీడీలను మ్యూచువల్ ఫండ్ హౌస్ కేవైసీ రిజిస్ట్రేషన్ ఏజెన్సీ (కేఆర్ఏ) లేదా మ్యూచువల్ ఫండ్ ప్లాట్‌ఫారమ్‌ను సమర్పించడం ద్వారా కొత్త కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా చేయించుకోవాలి.

**కేవైసీ రిజిస్టర్డ్ స్టేటస్**

కేవైసీ రిజిస్టర్డ్ స్టేటస్‌తో ఫిజికల్ ఆధార్ లేదా నాన్-ఆధార్ ఓవీడీల ద్వారా పొందిన పెట్టుబడిదారులు, కేవైసీ చెల్లుబాటు అయ్యే స్థితికి అప్‌గ్రేడ్ చేస్తే తప్ప కొత్త ఫండ్ హౌస్లను యాక్సెస్ చేయడంలో పరిమితులను ఎదుర్కొంటారు.

చెల్లని కేవైసీ స్థితి పరిణామాలు

ఓవీడీయేతర పత్రాలను ఉపయోగించి కేవైసీలు నమోదు చేసిన లేదా ధ్రువీకరించని ఈ-మెయిల్/మొబైల్ వివరాలను కలిగి ఉన్న పెట్టుబడిదారులు ఇప్పుడు ఇప్పటికే ఉన్న ఎస్ఐపీలను నిర్వహించడం లేదా తాజా పెట్టుబడులు చేయడంతో సహా లావాదేవీలు చేయలేరు. దీన్ని సరిదిద్దడం ద్వారా ఆమోదించబడిన ఓవీడీలను మ్యూచువల్ ఫండ్ హౌస్లు, కేవైసీ రిజిస్ట్రేషన్ ఏజెన్సీలు (కేఆర్ఏ) లేదా మ్యూచువల్ ఫండ్ ప్లాట్‌ఫారమ్స్‌కు సమర్పించడం ద్వారా కొత్త కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి.

**కేవైసీ అప్డేట్ కోసం ప్రాసెస్**

మ్యూచువల్ ఫండ్ హౌస్లు, కేవైసీ రిజిస్ట్రేషన్ ఏజెన్సీలు లేదా మ్యూచువల్ ఫండ్ ప్లాట్ఫారమ్‌కు అధికారికంగా చెల్లుబాటు అయ్యే పత్రాలను సమర్పించడం ద్వారా 'హెరీల్డ్'లో ఉన్న కేవైసీ స్థితిని కలిగి ఉన్న పెట్టుబడిదారులు మొత్తం కేవైసీ ప్రక్రియను మళ్లీ పొందాలి. నవీకరించబడిన కేవైసీ స్థితి ధ్రువీకరించిన తర్వాత పెట్టుబడిదారులు తమ లావాదేవీలను పునఃప్రారంభించవచ్చు.

**భవిష్యత్ కేవైసీ అంచనాలు, ఆందోళనలు**

ఏప్రిల్ 30 తర్వాత కేఆర్ఏలు, కేవైసీలు, పాన్‌ల మధ్య అసమతుల్యతలను పరిశీలించడం పెట్టుబడిదారులకు మరింత భయాన్ని కలిగిస్తుంది. అస్తవ్యస్తమైన కేవైసీ ల్యాండ్ స్కేప్ విషయంలో సవాళ్లు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రత్యేకించి ఇచ్చిన పాన్‌కు వ్యతిరేకంగా పేరు పుట్టిన తేదీ ఉంటే సమస్య మరింత ఎక్కువగా ఉంటుందని ఆందోళన చెందుతున్నారు.

# నినాదం కథనానికి స్పందన

- కథనం వేరు... స్పందన వేరు...
- కాంటలు ఉన్నాయన్న అధికారులు

**మంథని, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలిక ఊడినట్టు ఉంది పౌర సరఫరా, తూనికలు కొలతల శాఖ అధికారుల తీరు...గ్రామాల్లో రైతుల నుండి దళారులు కొంటున్న ధాన్యంలోని తుకాల్లో తేడాలు ఉన్నాయన్నది నినాదం దినపత్రిక కథనం. మరి అధికారులకు పత్రిక కథనం ఎలా అర్థం అయిందో ఏమో కాని.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా ఎలాంటి తప్పు లేదని ఓ ప్రకటన ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. ఇది వింతగా ఉన్నా...బుధవారం సదరు శాఖ అధికారులు స్పందించిన తీరు ఇదే.. వివరాల్లోకి వెళితే రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పీ ఏ సి ఎస్, డీ సి ఎం ఎస్ ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ఆలనా పాలన చేసేవాళ్ళుకరువయ్యారు. దీనితో రైతులు తమ పంటలను బయట దళారులకు అమ్ముకుంటున్నారు. ఇందులో దళారులు తమ చేతి వాటం ప్రదర్శిస్తూ గొలుసు కాంటలను వాడుతూ మోసం చేస్తున్నారనే విషయం క్షేత్ర స్థాయిలో పరిశీలన అనంతరం కథనం ప్రచురితం అయింది. ఏదో తమ శాఖ మీద ఆరోపణలు వచ్చాయని భావించిన అధికారులు గురువారం ముత్తారం మండల కేంద్రంలోని హమాలి సంఘాల వద్దకు వెళ్లి గొలుసు కంటలు ఉంటే తూకం వెయ్యవద్దన్ని చెప్పారు. అసలు రైతులను మోసం చేస్తున్న వ్యాపారులను వదిలి కంటలు పెట్టె వారికి చెప్పడం విడ్డురంగా ఉందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికయినా సదరు అధికారులు కండ్లు



తెరిచి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. కాగా మండలంలో పదుల సంఖ్యలో వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా బహిరంగంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నా ఈ అధికారుల కంటికి కనపడక పోవడం కొస మెరుపు...

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి



**మంథని, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి అన్నారు. మంథని మున్సిపల్ వార్డు సందర్శనలో భాగంగా మున్సిపల్ పరిధిలోని గంగాపురి లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో తిరుగుతూ స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీలో రోడ్లు ఉన్నప్పటికి డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా చెడిపోయిందని దీనివల్ల మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచి దుర్వాసన వస్తుందని, దీనివల్ల దోమలు పెరిగి ఆసుపత్రి పాలైతున్నామని తెలిపారు. అలాగే బోర్లు వున్న కూడా సరిగా పనిచేయడం లేదని స్థానిక ప్రజలు తెలిపారు. స్పందించిన మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తమకున్న సమయం తక్కువ అయినప్పటికీ పూర్తిస్థాయిలో సమస్యల నిర్మూలన కృషి చేస్తానని కొత్త డ్రైనేజీ ల నిర్మాణానికి బోర్ల కు మోటార్ల ను బిగించి ట్యాంకుల ద్వారా నల్లాలు ఏర్పాటుచేసి నీటి కొరత లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుర్ర లింగయ్య స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన..

**మంథని, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**



మంథని వసుమతి రెనీ హాస్పిటల్ బంగారు స్వామి నేతృత్వంలో మంథని మున్సిపాలిటీ శ్రీరామ్నగర్ లో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు.బిపి షుగర్ పరీక్షలు ఉచితంగా చేశారు.ఈ శిబిరంలో వైద్యులు ఎంబిబిఎస్ డాక్టర్ మునిరుద్దీన్ పాషా ఆసుపత్రి సిబ్బంది వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ , శ్రీనివాస్ రమణ రాజు రాజేష్ శ్రీకాంత్ వెంకటరమణ ఆసుపత్రి నిర్వాహకులు ఆర్ల శేఖర్ శ్రీధర్ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి

**సిర్పూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
రాష్ట్ర మంత్రి సీతక్క పేరట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులకు పై చర్యలు తీసుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కాగజ్ నగర్ పట్టణం సర్ సిల్క్ లోని తన నివాసంలో గురువారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిర్పూర్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు మంత్రి సీతక్క పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల వద్ద మంత్రి పేరు చెప్పి లక్షలకు లక్షల రూపాయలు అక్రమ వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కాగజ్ నగర్ పట్టణంలోని ఒక స్త్రీ వైద్య నిపుణురాలిని బెదిరించి రూ.10లక్షలు డిమాండ్ చేశారని తెలిపారు. లోక్ సభ ఎన్నికల ఫండ్ పేరిట సీతక్కకి వాటా ఇవ్వాల్సి ఉంటుందని తెలియజేస్తూ ఈ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు కోనేరు కోనప్ప మరియు రావి శ్రీనివాస్ పై సమగ్ర విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. తన అన్నదాన సత్రాన్ని పునర్ ప్రారంభించాలి కాబట్టి నిధుల సేకరణ కోసం రైస్ మిల్లర్లపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని ఆయన అన్నారు. వివిధ అంశాలలో మంత్రి సీతక్క పేరును వాడుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. సిర్పూర్



నియోజకవర్గంలో రాజ్యాంగేతర శక్తులుగా మారిన ఈ కాంగ్రెస్ నాయకులు అటు ప్రజల వద్ద దోపిడీ చేస్తూనే ఇటు తమ అనుచరులకు కాంట్రాక్టులు ఇవ్వాలని మంత్రి పై ఒత్తిడి తీసుకు వస్తున్నారని, ఇది అందరూ ఖండించాల్సిన విషయమని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయకులు గోలెం వెంకటేష్, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, జిల్లా దళిత మోర్చ నాయకులు ఈర్ల విశ్వేశ్వర్, కొప్పుల శంకర్, సత్పుతే తుకారాం, పవన్ పురోహిత్, మామిడి బాలాజీ, నగపురే మోహన్, కత్తెర్ల భీమేష్, దుర్గం జనార్ధన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తొలిరోజు నాలుగు నామినేషన్లు

- పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ గురువారం విడుదల చేసినట్లు పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ వద్ద నామినేషన్లు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటీని, ఏప్రిల్ 29 వరకు ఉప సంహరణ గడువు ఉంటుందన్నారు. మే 13న పోలింగ్, జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి తొలిరోజు నాలుగు నామినేషన్లు దాఖలయినట్లు రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా దూడ మహిపాల్, డి.రాజ్ కుమార్, నూకల నవీన్, అక్కపాక తిరుపతి లు ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని పేర్కొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి ఆహ్వానం



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శంషీనగర్ లో గల పంచముఖి ఆంజనేయ దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవానికి బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప మనోహర్ కు ఆహ్వాన పత్రిక అందజేసి ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించారు.మంచిర్యాల,చెన్నూరు,బెల్లంపల్లి ఎమ్మెల్యే లు కొక్కిరాల ప్రేం సాగర్ రావు,గడ్డం వివేక్,గడ్డం వినోద్ లు హాజరుకానున్నట్లు తెలిపారు.ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో పంచముఖి ఆలయ కమిటీ సభ్యులు పిన్నిరెడ్డి లక్ష్మణ్ రావ్,ఇందూరి ప్రభాకర్,దెబ్బటి రమేష్,కుంభాల రాజేష్,కోయిల్ కార్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు జరిగే ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు . జిల్లాలో ఓపెన్ 10వ తరగతి పరీక్షల నిర్వహణ కోసం రెండు పరీక్ష కేంద్రాలు, ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 10వ తరగతి ,ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. డిప్యూటీ తహాసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల తరలింపు,



పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని చెప్పారు. పరీక్షల సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, పెద్దపల్లి మునిసిపల్ కమిషనర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి

- గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్

**సుల్తానాబాద్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని గ్రా మీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్ అధి కారులకు ఆదేశించారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సుల్తానా బాద్,జులపల్లి,ఎలిగేడ్,ఓదెల మండ లాల ఉపాధి హామీ పథకం క్షేత్రశాయి సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామాల్లో ఉపా ధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని,జాబ్ కా ర్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని సూచించారు. అలాగే ఎండ తీవ్రతను బట్టి ఉపా ధి పనులు ఉదయంవేళనే చేయించాలని,వారి కి సౌకర్యాల కల్పన నిడా,నీరుఅందించాలని పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి సత్యనారా యణ, ఎంపిడివో దివ్య దర్శన్ రావు హెచ్ ఆర్ మేనేజర్.రమేష్,ఏపీవో లు,జేఈ లు,టి ఏలు ,ఫీల్డ్ అసస్టెంట్లుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపే లక్ష్యం

**సుల్తానాబాద్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**



పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపే తన లక్ష్యం అని మాజీ ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడు,పార్లమెంట్ ఎన్నికల ని యోజకవర్గ ఇన్చార్జి కలవల శ్రీనివాస్ స్పష్టం చే శారు. ఈ మేరకు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ విభా గం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇన్చార్జిగా మాజీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షు లు కలవల శ్రీనివాస్ని ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షు డు నగరిగారి ప్రీతంనియమించారు.తన నియా మకానికి సహకరించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఐటీ అండ్ ఇండస్ట్రియల్ మంత్రి వర్య లు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షులు ప్రీతం కి కలవల శ్రీని వాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బీమా పరిహారం అందజేత

**సిర్పూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండలం గురుడుపేట గ్రామానికి చెందిన అలం సురేష్ కు రూ.2 లక్షలు చెక్కును కౌటాల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నరసింహస్వామి గురువారం అందజేశారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద ఆలం మీరాబాయి 436 రూపాయలు చెల్లించారు. ఇటీవల ఆమె అకాల మరణం పొందగా ఎస్బిఐ లైఫ్ సంస్థ ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయల బీమాపరిహారం చెక్కును ఆమె తనయుడు సురేష్ కు మేనేజర్ అందజేశారు. కౌటాల శాఖలో ఖాతాలు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరు ఇటువంటి బీమాను చేసుకోవడం వలన దురదృష్టవశాత్తు మరణం సంభవించిన యెడల వారికి బీమా సౌకర్యం ఉంటుందని అందరూ తప్పకుండా బీమా చేసుకోవాలని మేనేజర్ నరసింహస్వామి తెలియజేశారు. బ్యాంకు ద్వారా అందించబడే వివిధ ఇన్సూరెన్స్, పొదుపు పథకాలను అందరూ వినియోగించుకొని తద్వారా లభించే ప్రయోజనాలను పొందాలని, తమ కష్టార్జితాలైన



సొమ్మును ప్రైవేటు వ్యక్తుల దగ్గర కాకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్, కౌటాల శాఖలో పొదుపు చేసుకోవడం వలన సక్రమమైన వడ్డీని అందివ్వడం జరుగుతుందని మేనేజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌటాల శాఖ క్షేత్రాధికారి మనోహర్, అకౌంటెంట్ రాజేష్, క్యాషియర్లు గోపీ, భాస్కర్ , బ్యాంకు మిత్ర నీరజ, సీఎస్పీ మోరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్ ను సందర్శించిన మహేందర్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో దినదినం జరుగుతున్న ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్ ను గురువారంజాతీయ సీనియర్ ఖో ఖో క్రీడాకారు డు, పెద్దపల్లి జిల్లా జూడో సంఘం ప్రధాన కార్య దర్శి సిలివేరి మహేందర్ సందర్శించారు.ఈ సం దర్భంగా క్రీడాకారులకు ఖోఖో లో సుల్తానాబాద్ కు ఉన్న ఖ్యాతిని వివరించారు.మాజీ భారత జ ట్టు ఖో ఖో క్రీడాకారుడు,ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ స్ఫూర్తితో క్రీడాకారులు రాణించాలని వారికి సూచించారు. ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్ ను సుల్తానాబా ద్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పి లుపునిచ్చారు.

# పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిపై బీజేపీ యూ టర్న్ తీసుకోనుందా..?

- పెద్దపల్లి అభ్యర్థి మార్పుపై పార్టీ శ్రేణుల్లో హైటెన్షన్
- ఏ క్షణమైనా అభ్యర్థిని ప్రకటించే అవకాశాలు
- గోమాసపై బిజెపి ద్వితీయ శ్రేణి నాయకుల అసంతృప్తి

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ రెండవ శ్రేణి క్యాడర్ను విస్మరించారని,అంతేకాకుండా ఆయన వన్మెన్ షోగా వ్యవహరిస్తున్నారని పార్టీ వర్గాలు గోమాస పై ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. గురువారం నుండి ఈనెల 25వరకు పార్లమెంట్ అభ్యర్థుల నామినేషన్ల పర్వం కొనసాగనుంది. అందుకే పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిత్వానికి బిజెపి బి ఫాం ఇచ్చేందుకు బ్రేక్ వేసినట్లు పార్టీ వర్గాల్లో చర్చలు కొనసాగుతున్నాయి.కాగా మాజీ ఎంపి వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరి తాను ఆశించిన పెద్దపల్లి టికెట్టు దక్కకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేసి పెద్దపల్లి పార్లమెంటు టికెట్ దక్కించుకునేందుకు బిజెపిలో చేరనున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి.గోమాస శ్రీనివాస్ ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తు ద్వితీయ శ్రేణి నాయకులను,కార్యకర్తలను





విస్మరిస్తున్నారని ఆ పార్టీ వర్గాలు ఫిర్యాదులు చేయడంతోనే బిజెపి అధిష్టానం యూ టర్న్ తీసుకోనున్నట్లు తెలుస్తుంది.దీంతో ఇతర పార్టీల నుంచి ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ కు పెద్దపల్లి పార్లమెంట్ లో ఎదురుదెబ్బ తగిలనుందన్న వాదనలు గట్టిగానే వినిపిస్తున్నాయి.ఇప్పటికే పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ పేరును అధిష్ఠానం ప్రకటించింది.వెంకటేష్ నేత పార్టీలో చేరితే గోమాస శ్రీనివాస్ ను బుజ్జగించి ఎంపి అభ్యర్థిగా వెంకటేష్ నేత పేరును ప్రకటించే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయని బలమైన వాదనలు వినిపిస్తున్నాయి.దీంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ సీటును బిజెపి దక్కించుకునేందుకు గట్టి పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తుంది.

**బిజెపి టికెట్ వెంకటేష్ నేతకే దక్కనుందా..?**

లోక్ సభ ఎన్నికల ప్రక్రియ కీలక ఘట్టం నామినేషన్ల పర్వం గురువారం నుండి ఈ నెల 25వరకు కొనసాగుతుంది.బిఆర్ఎస్ పార్టీ గురువారం నుండే పార్లమెంట్ అభ్యర్థులకు బిఫాం లు ఇవ్వనుంది.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా తమ అభ్యర్థులకు బిఫాం లు అందజేయనున్నారు.అనూహ్యంగా పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ బిఫాం ఇచ్చేందుకు బ్రేక్ వేసినట్లు పార్టీ వర్గాల్లో చర్చలు కొనసాగుతున్నాయి.హైదరాబాద్ లో ఓ సామజిక వర్గాన్ని వెంకటేష్ నేత పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని తనకే ఇప్పించాలని కొంచెం గట్టిగానే కోరినట్లు విశ్వసనీయ సమాచారం.దీంతో కాంగ్రెస్ కు పెద్దపల్లిలో షాక్ తగిలేలా సమీకరణాలు కనిపిస్తున్నాయి.బిఆర్ఎస్ లో ఎంపి టిక్కెట్ నిరాకరించడంతో బిఆర్ఎస్ కు గుడ్ బై చెప్పిన వెంకటేష్ నేత పెద్దపల్లి ఎంపి టికెట్ ఆశించి కాంగ్రెస్ లో చేరిన వెంకటేష్ నేతకు పెద్దపల్లి ఎంపి టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ లోను మొండిచేయి చూపడంతో ఇప్పుడు బిజెపిలో చేరెందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు నేత వర్గీయులు చర్చించుకుంటున్నారు.మరో రెండు మూడు రోజుల్లో గోమాస శ్రీనివాస్,వెంకటేష్ నేత ల రాజకీయ భవితవ్యం తేలనుంది.

## ఆ రెండు గ్రామాలకు రోడ్డు క్లియర్

### పరిష్కరించిన మై హెూం



**శంషాబాద్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** ఎట్టకేలకు ముచ్చింతల్, పాలమాకుల రోడ్డు క్లియర్ అయింది. ఇటీవల ఒక చలనచిత్ర షూటింగ్ కోసం చెరువులో ఏర్పాట్లు చేసుకోగా చెరువు నీరు రోడ్డు పైకి వచ్చి నిలిచింది. దీనికి గ్రామంలో నుండి వచ్చే వ్యర్థ జలాలు కూడా తోడు కావ డంతో ఆ రోడ్డు గుండా నడవడానికి అవకాశం లేకుండా పోయింది. దీంతో గ్రామస్తులు ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లారు. స్పందించిన అధికారులు సందర్శించి సమ స్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. సదరు మై హెూం సంస్థ యజ మాని కూడా స్పందించి గ్రామస్తులతో చర్చించారు. సమస్యను పరిష్క రించడంతోపాటు గ్రామస్తులు సహకరిస్తే రోడ్డు వెడల్పు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. అనుకున్నట్లుగానే సదరు సంస్థ యజమాని ఆ నీటిని ఖాళీ చేయించారు. మునుపటి మాదిరిగానే ఈ రోడ్డు గుండా పాలమాకులకు వెళ్లి వచ్చేందుకు దారి సుగమం అయింది. సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలందరూ కలిసిక ట్టుగా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. మై హెూం సంస్థ యజమా ని కూడా గ్రామానికి ఎప్పుడు చేదోడువాదోడుగా ఉంటానని తెలిపారు.

## వాహనాల తనిఖీల్లో నిర్లక్ష్యం చేయద్దు

### రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య



**సుల్తానాబాద్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** వాహనాల తనిఖీల్లో నిర్లక్ష్యం చేయద్దు అని రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు.ఈ మేరకు గురువారం సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి చెక్ పోస్ట్ వద్ద తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి,ఎస్సై శ్రవణ్ కు మార్,ఎస్ ఎస్ సి టీం లీడర్ అనిల్ రెడ్డిలు వాహనాలతనిఖీలను నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారి ఆ దేశాల మేరకు లోక్ సభ ఎన్నికలను పురస్కరిం చుకొని డబ్బులు తరలింపు పై ప్రత్యేక నిఘ ఏ ర్పాటు చేశారు.అలాగే ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎ వరైనా రూ. 50 వేలకు మించి నగదు రూపేనా తరలిస్తే డబ్బులు సీజ్ చేసి కేసులు నమోదు చే స్తామని హెచ్చరించారు. కొత్తవారు ఎవరైనా గ్రా మాలలో సందర్శించిన డబ్బులు పంపిణీ చేప డుతున్న ఎన్నికలఅధికారులతోపాటు పోలీసు లకు సమాచారం అందించాలని కోరారు.ఈ కా ర్యక్రమంలో పోలీస్ సిబ్బంది దుర్గాధర్ ,సతీష్, రమేష్ నాయక్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ నామినేషన్

### పాల్గొన్న బీజేపీ జాతీయ నాయకులు డాక్టర్ లక్ష్మణ్ - ఇసుకేస్తే రాలనంతగా తరలొచ్చిన బీజేపీ శ్రేణులు



**ఉమ్మడిమహబూబ్ నగర్ బ్యూరో, ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** మహబూబ్ నగర్ లోక్ సభ బీజేపీ అభ్యర్థిగా డీకే అరుణ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కళాకారుల ఆటపాటలు, పంజాబీ డోల్ వాయిద్యకారుల విన్యాసాలు, మిన్నంటి జై బీజేపీ నినాదాలు, కార్యకర్తల కోలాహలం నడుమ మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా అరుణమ్మ నామినేషన్ నామినేషన్ దాఖలు చేశారు. పార్ల మెంటు నియోకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వేలాది బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. నామినేషన్ కార్యక్రమాన్ని విజయోత్సవ సభ మాదిరిగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ పార్టీ జాతీయ నాయ కులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ పాల్గొని అరుణమ్మను అత్యధిక మెజరిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నామి నేషన్ వేసేందుకు ఇంటి నుంచి బయల్దేరిన అరుణమ్మ ముం దుగా గోమాల పాద పూజ చేశారు. అనంతరం అక్కడి నుంచి బయల్దేరి కాటన్ మిల్లు వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి ఆల యానికి చేరుకుని స్వామి వారి పాదాల చెంత నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసిన అర్చకులు అరుణమ్మకు ఆ వెంకటేశ్వర స్వామివారి ఆశీర్వాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

**భారీ బైక్ ర్యాలీతో వెళ్లి నామినేషన్...** అశేషంగా తరలివచ్చిన అభిమానుల కోలాహం నడుమ కాటన్ మిల్ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి కలెక్టరేట్ ఆఫీస్ వరకు భారీగా బైక్ ర్యాలీగా బయల్దేరి వెళ్లి ఎన్నికల అధికారి , కలెక్టర్ రవినాయక్ కు రాజ్యసభ ఎంపీ డా.లక్ష్మణ్, ఎమ్మెల్సీ రవీందర్ రెడ్డి తోకలిసి అరుణమ్మ తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అన్నపూర్ణ గార్డెన్స్ నుంచి క్లాక్ టవర్ వరకు భారీ ర్యాలీ నామినేషన్ అనంతరం అన్నపూర్ణ గార్డెన్స్ నుంచి వన్ టౌన్ పోలీస్టేషన్ మీదుగా క్లాక్ టవర్ వరకు భారీ ర్యాఈ నిర్వహించారు. ఈర్యాలీలో బంజారా కళాకారులు, పంజాబీ బ్యాండ్ మేళాల విన్యాసాలు , మహిళల నృత్యాలతో ఆద్యంతం ఆకట్టుకుంది.

**అరుణమ్మకు జననీరాజనం..** అరుణమ్మ నామినేషన్ ర్యాలీకి ప్రజలు , బీజేపీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. సుమారు 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన బీజేపీ సైనికులంతా కాషాయ జెండాలు ,తలపాగాలు ధరించినతీరు ప్రత్యేకంగా ఆకట్టుకుంది. అరుణమ్మతో కలిసి ముందు సాగిన బీజేపీ శ్రేణులు అడుగడుగునా అరుణమ్మపై పూల వర్షం కురిపిస్తూ నీరాజనాలు పలికారు. పాలమూరులో అరుణమ్మ గెలుపు ఖామన్న సంకేతాలనిచ్చారు.

**ఆకట్టుకున్నకళాకారుల ఆటపాటలు...** అరుణమ్మ నామినేషన్ ర్యాలీలో కళాకారుల ఆటపాటలు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచాయి. ముఖ్యంగా గిరిజనుల సంప్రదాయ నృత్యాలు, ఒగ్గు కళాకారుల ఆటపాటలు, పంజాబీ డోల్ః విన్యాసాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

## 5% రిబేట్ పన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 నినాదం:** 5% రిబేట్ పన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో రెవెన్యూ అధికారులు సిబ్బందితో ఏర్పాటు చేసిన పన్ను వసూళ్ల పై సమీక్ష కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 5% పన్ను రిబెట్ చెల్లింపు అంశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 10% అదనపు రిబెట్ వసూలు జరపాలని గత సంవత్సరం రూ .17 కోట్లు వసూళ్లు జరిగాయని, ఈ సంవత్సరం రూ.20 కోట్ల వసూళ్ల లక్ష్యంగా పనిచేయాలని, నిర్దిష్ట లక్ష్యాలు చేరుకోలేని రెవెన్యూ అధికారులు సిబ్బందికి ఈ నెల ఏప్రిల్ 30 తర్వాత షోకాజు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, ముందస్తు సమాచారం లేకుండా విధులకు హాజరు అవుతున్న బిల్ కలెక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు.రిబేట్ వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడానికి కరపత్రాలు పంపిణీ చేయాలని, ప్రధానంగా కమర్షియల్ యాజమాన్యాలకు ఇట్టి చెల్లింపు ప్రయోజనాలను వివరించి చెల్లింపులు జరిపేలా ప్రోత్సహించాలని, పన్నుల చెల్లింపునకై అందజేసిన చెక్కులు బౌన్స్ జరిగితే ఆర్ ఐ లు వారి పై కేసులు నమోదు చేయాలని, క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల తీరును రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్,కృష్ణా రెడ్డి, ఆర్ఓలు సుదర్శన్, యూసూఫోద్దీన్, షాహజాది బేగం, శ్రీనివాస్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ పార్టీ నేతలతో

## తహసిల్దార్లతో ఆర్డీవో సమావేశం

### నేటి నుండి నామినేషన్‌ల ప్రక్రియ మొదలు



**మంథని టౌన్ ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** మంథని నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీ నేతలతో గురువారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ హనుమాన్ నాయక్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలక్షన్ కమీషన్ ఇండియా ద్వారా లోక్ సభ ఎన్నికలు, 2024 షెడ్యూల్ జారీ చేయడం జరిగిందని, షెడ్యూల్ క్రమము నేటి నుండి అనగా, తేది : 18.04.2024 నుండి 25.04.2024 వరకు రిటర్నింగ్ అధికారి, 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటరి నియోజకవర్గము కలెక్టర్ కార్యాలయము, పెద్దపల్లి యందు నామినేషన్లు స్వీకరించబడునని తెలిపారు. రాష్ట్రం అంతట తేది. 13.05.2024 నాడు లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ తదుపరి తేది. 04.06.2024 నాడు కౌంటింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. లోక్ సభ ఎన్నికలను సమర్థవం తంగా నిర్వహించడానికి, మంథని నియోజకవర్గం లో ఎలక్షన్ ఖర్చుల వివరాలను పర్యవేక్షించడానికి, జిల్లా ఎన్నికల అధికారి, పెద్దపల్లి ద్వారా, (3) ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం లను, చెక్ పోస్టుల వద్ద 24 గంటలు పర్యవేక్షించే విధంగా (3) స్టాటిక్ సర్వీలన్స్ టీం లను, వీడియో వీవింగ్ టీం, వీడియో సర్విలన్స్ టీం, ప్రతీ మండలానికి ఒక మాడల్ కోడ్ అఫ్ కండక్ట్ ఆఫీసర్ ను పోలింగ్ స్టేషన్ ల యొక్క పర్యవేక్షనకై (37) సెక్టార్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అన్ని టీం లు వారి వారి విధులను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా, సభలు, సమావేశాలు, ర్యాలీలకై రాజకీయ పార్టీలు ముందస్తుగా తమ ద్వారా అనుమతి తీసుకోవాలని, కనీసం (2) రోజుల ముందుగానే ఆన్లైన్ ద్వారా సువిధా పోర్టల్ లో దరఖాస్తు సమర్పించాలని కోరారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అధిగామంచినట్లు తమ దృష్టికి వస్తే, సి-విజిల్ ఆప్ ద్వారా ఆన్లైన్ లో మరియు కాల్ సెంటర్ నెంబర్ 1950 కి ఫోన్ ద్వారా పిర్యాదు చేయవచ్చని తెలిపారు. పిర్యాదు అందిన వెంటనే సదరు ఎఫ్.ఎస్.టి సిబ్బంది తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, సి.పి.ఐ, బి.జే.పి., బి.ఎస్.పి., టి.డి.పి నాయకులు (10) మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పెంపు అందరి బాధ్యత

### కలెక్టరేట్లో ఇంకుడు గుంతల నిర్మాణం ప్రారంభించిన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** భూ గర్భ జలాల పెంపు అందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ తో కలిసి ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో కురిసే ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టుకుని భూ గర్భ జలాలను పెంపొందించుకోవాలన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో 19 చోట్ల ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వాటర్ హార్వెస్టింగ్ లో భాగంగా ప్రజలంతా ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రవీందర్, డీపీవో ఆశాలత, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, అధికారులు, పాల్గొన్నారు.

## కల్కి, దేవర పంపిణీ హక్కులు

### అస్సలు తగ్గని నిర్మాతలు..



ఎలా ఉంది అని అనడానికి ఇంతకు ముందు టాక్ ఎలా ఉంది? జనాలేమంటున్నారు? అనే మాట నడిచేది... ఇప్పుడు పరిస్థితి మారింది? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత చేసింది? బాక్సాఫీస్ ఏమంటోంది? అనేదే లెక్క... ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో సక్సెస్‌ని డిసైడ్ చేసేది ఎప్పుడూ లెక్కలే అన్నది ట్రేడ్ పండిట్స్ చెప్పే విషయం... ఇప్పటికే జనాల్లోకి వెళ్లిన కల్కి, దేవర చిత్రాల లెక్కలెలా ఉన్నాయి చూసేద్దాం రండి... ఇండస్ట్రీకి అత్యద్భుతంగా కలిసొచ్చిన మే9న ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఇండియన్ ఎపిక్ సైన్స్ ఫిక్షన్ డిస్టోపియన్ చిత్రం కల్కి 2898 ఏడీని రిలీజ్ చేయాలన్నది మేకర్స్ ముందు నుంచీ అనుకున్న మాట. అయితే ఇప్పుడు ఆ డేట్ మీద మరోసారి క్లారిటీ రావాల్సి ఉంది. రిలీజ్ డేట్ విషయం ఎలా ఉన్నప్పటికీ, ప్రీ రిలీజ్ బిజినెస్ నెంబర్స్ మాత్రం రెబల్ ఫ్యాన్స్ లో హుషారు నింపేస్తున్నాయి. డార్లింగ్ ప్రభాస్ కల్కికి తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 200 కోట్లకు పైగా ప్రీ రిలీజ్ లెక్కలు చెబుతున్నారు ట్రేడ్ పండిట్స్. ఆల్రెడీ తెలుగు రాష్ట్రాల్లో ఒకట్రెండు ఏరియాల బిజినెస్ క్లోజ్ అయిందని, డిస్ట్రిబ్యూటర్లు గట్టి ఫిగరే కోట్ చేశారన్నది టాక్. ప్రభాస్ గత లతో పోలిస్తే కల్కి మీద భారీ హెూప్స్ ఉన్నాయి. రీసెంట్ సలార్ సక్సెస్ కూడా ఈ బిజినెస్‌కి ప్లస్ అయింది. ప్రభాస్‌కి సలార్ ప్లస్ అయితే, ఎన్టీఆర్‌కి ట్రిపుల్ ఆర్ ఇచ్చిన హై మామూలుది కాదు. అందుకే మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ దేవర ప్రీ రిలీజ్ లెక్కలు కూడా స్ట్రాంగ్‌గా కనిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో దేవర పార్ట్ ఒన్ ప్రీ రిలీజ్ బిజినెస్ 140 కోట్ల దాకా ఉందన్నది న్యూస్. కొరటాల శివ మేకింగ్ చూసి కాన్ఫిడెంట్‌గా నార్త్ నుంచి డిస్ట్రిబ్యూటర్స్ గా రంగంలోకి దిగారు కరణ్ జోహార్ అండ్ అనిల్ తడానీ. తెలుగు రాష్ట్రాల్లోనూ ఇద్దరు ప్రముఖుల మధ్య ఈ హక్కుల కోసం గట్టి పోటీ ఏర్పడిందన్నది వైరల్ న్యూస్. ఇంతకీ కల్కి, దేవర పంపిణీ హక్కులను దక్కించుకునేదెవ్వరు? లెట్స్ వెయిట్ అండ్ సీ.

## విడుదలకు ముందే పుష్పది రూల్-2

# రికార్డులు





'పుష్ప-2 ది రూల్' సినిమా కోసం ప్రేక్షకలోకం ఏ విధంగా ఎదురుచూస్తుందో తెలియంది కాదు. 'పుష్ప ది రైజ్' తో ప్రపంచ సినీ ప్రేమికులను అలరించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ . 'పుష్ప 2 ది రూల్'తో నిజంగా రూల్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి వినబడుతోన్న బిజినెస్ వార్తలు చూస్తుంటే.. ఇది కదా రూల్ అంటే.. అని అల్లు అర్జున్ ఫ్యాన్స్ కాలర్ ఎగరేస్తున్నారు. రీసెంట్‌గా అల్లు అర్జున్ బర్త్‌డేని పురస్కరించుకుని విడుదల చేసిన టీజర్ రికార్డులు క్రియేట్ చేసి యూట్యూబ్‌లో ట్రెండ్‌సెట్టర్‌గా నిలిస్తే.. తాజాగా ఈ చిత్ర డిజిటల్ రైట్స్ ఆల్ టైమ్ రికార్డ్ ధరకు అమ్ముడైనట్లుగా పరిశ్రమవర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇప్పటికే 'పుష్ప2 ది రూల్' సినిమా నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌ను రికార్డు స్థాయిలో రూ. 200 కోట్లకు అనిల్ తడాని సొంతం చేసుకున్నట్లుగా తెలుస్తుండగా.. ఇప్పుడు డిజిటల్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ సంస్థ రూ. 250 కోట్ల వరకు కోట్ చేసినట్లుగా సినీ సర్కిల్స్‌లో ఓ వార్త వైరల్ అవుతోంది. ఇది నిజమే అయితే మాత్రం అల్లు అర్జున్ ఆల్ టైమ్ రికార్డ్ సాధించినట్టే. ఇంతకు ముందు రూ. 170 కోట్లతో ఆర్ఆర్ఆర్ సినిమా పేరు మీద ఈ రికార్డ్ ఉంది. ఆ రికార్డును చెరిపేస్తూ.. 'పుష్ప 2 ది రూల్' అన్ని భాషలకు కలిపి డిజిటల్ రైట్స్ రూ. 300 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉన్నట్లుగా టాక్ వినబడుతోంది. దీంతో.. ఇదొక్కటి చాలు.. పుష్పరాజ్ రూల్, రూలింగ్‌పై ఎలాంటి క్రేజ్ ఉందో చెప్పడానికి.. అనేలా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తుండటం విశేషం. ఐకాన్‌స్టార్ నటన, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, మైత్రీ నిర్మాణ విలువలు, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్.. ఇలా ప్రతీది 'పుష్ప' సినిమాను ప్రపంచానికి చేరవేశాయి. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పుష్పరాజ్ ఆడే గంగమ్మ జాతర కోసం.. సినీ ప్రపంచమే వెయిట్ చేస్తుందంటే.. అస్సలు ఆశ్చర్యపోవాల్సిన అవసరమే లేదు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పనులన్నీ శరవేగంగా జరుగుతున్నట్లుగా రీసెంట్‌గానే మేకర్స్ ప్రకటించారు.


## అక్కడ ఉంది కబాలి.. విక్రం కష్టం వృధా కాదంతే..!



కోలీవుడ్ విలక్షణ నటుల్లో ఒకరైన విక్రం కొన్నాళ్లుగా ఏమాత్రం ఫాంలో లేరన్న సంగతి తెలిసిందే. ఒకప్పుడు తన సినిమాలతో సౌత్ మొత్తం సెన్సేషనల్ హిట్ అందుకున్న విక్రం ఇప్పుడు సొంతం భాష తమిళంలో కూడా సక్సెస్ అందుకోవట్లేదు. విక్రం సినిమాలు సక్సెస్ అందుకోకపోవడానికి మెయిన్ రీజన్ సినిమాలు అనుకున్న డేట్ కి రాకపోవడమే.. ఈమధ్య విక్రం సినిమాలు ఎందుకో అనుకున్న టైం కు రాలేకపోతున్నాయి. సినిమా రిలీజ్ టైం కు ఏదో ఒక సమస్య రావడం వాయిదా పడటం జరుగుతూనే ఉంది. విక్రం ఫ్యాన్స్ కూడా ఆయన సినిమాల రిలీజ్ విషయంలో జరుగుతున్న ఈ వాయిదాల వల్ల విసిగిపోయారు. అయితే తిరిగి ఫాంలోకి వచ్చేందుకు చియాన్ విక్రం విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు. ప్రస్తుతం విక్రం చేస్తున్న సినిమా తంగళాన్. ఈ సినిమాను కబాలి పా రంజిత్ డైరెక్ట్ చేస్తున్నాడు. అయితే ఈ సినిమా కూడా లాస్ట్ ఇయర్ డిసెంబర్ నుంచి రిలీజ్ వాయిదా పడుతూ వస్తుంది. తంగళాన్ సినిమాపై చియాన్ ఫ్యాన్స్ ఎన్నో అంచనాలు పెట్టుకోగా ఈ సినిమా వాయిదాలు మళ్లీ వారిని నిరాశపరుస్తున్నాయి. అయితే రీసెంట్‌గా చియాన్ విక్రం బర్త్ డే సందర్భంగా వదిలిన వీడియో చూసి చియాన్ ఫ్యాన్స్ కు ఊపొచ్చింది. తంగళాన్ సినిమాలో విక్రం తన పాత్ర కోసం ఎంత కష్టపడి మేకప్ వేసుకున్నాడు. ఈ మేకోవర్ కోసం ఎంత కష్టపడ్డాడు అన్నది చూసి ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. అంతేకాదు విక్రం ఇలాంటి మేకోవర్స్ అన్ని సినిమాల్లో చేస్తాడు కానీ అక్కడ ఉంది కబాలి రంజిత్ కాబట్టి అతన్ని తక్కువ అంచనా వేయలేం. సో తప్పకుండా క్యారెక్టర్ లుక్కే కాదు కథలో బలం కూడా అదే రేంజ్ లో ఉండే అవకాశం ఉంటుందని చెప్పుకుంటున్నారు. విక్రం హిట్టు కొడితే చూడాలని చియాన్ ఫ్యాన్స్ మాత్రమే కాదు సగటు సినీ ప్రేక్షకుడు కూడా కోరుతున్నాడు. తంగళాన్ మీద పా రంజిత్ భారీ హెూప్స్ పెట్టుకున్నాడు. కచ్చితంగా సినిమా చియాన్ ఫ్యాన్స్ కు గిఫ్ట్ గా ఇచ్చేందుకు రెడీగా ఉన్నారు. విక్రం తంగళాన్ తో తిరిగి ఫాం లోకి వస్తాడా.. చియాన్ సత్తా ఏంటో బాక్సాఫీస్ లెక్కలపై తెలుస్తుందా అన్నది తంగళాన్ వస్తేనే కానీ చెప్పగలం. ఈ సినిమా ప్రచార చిత్రాలు మాత్రం ఫ్యాన్స్ కి మంచి కిక్ ఇస్తున్నాయి.

నినాదం సినిమా

## ఓటీటీలోకి రాబోతున్న 'ఆర్టికల్ 370'..




బాలీవుడ్ నటి యామి గౌతమ్, ప్రియమణి ప్రధాన పాత్రల్లో నటించిన వివాదాస్పద చిత్రం 'ఆర్టికల్ 370' ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత ఆదిత్య సుహాస్ జంభలే దర్శకత్వం వహించగా.. జియో స్టూడియోస్, స్టూడియోస్ బ్యానర్‌లపై ఆదిత్య ధర్ నిర్మించాడు. ఫిబ్రవరి 23న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ రివ్యూస్‌తో పాటు నెగిటివ్ రివ్యూస్‌తో సంచలనం సృష్టించింది. ఈ సినిమా ఒక వర్గాన్ని మాత్రమే అణచివేతకు గురయినట్లు మరో వర్గం మొత్తం విలన్స్ అన్నట్లు చూపించారని అరబ్ దేశాలు అయితే ఈ సినిమాపై ఏకంగా బ్యాన్ విధించాయి. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా ఏప్రిల్ 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 2019 ఫిబ్రవరి 14న పుల్వామా దాడి జరిగిన అనంతరం జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేసే అంశం తెరపైకి వస్తుంది. అయితే ఆర్టికల్ 370ను రద్దు చేసే క్రమంలో కశ్మీర్‌లో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి అనే ఆధారంగా ఈ సినిమా వచ్చింది. ఇక ఈ సినిమాలో యామి గౌతమ్ పవర్‌ఫుల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌గా కనిపించనుండగా.. ప్రియమణి కీలక పాత్ర పోషించింది.

## కొడుకు పుట్టాక మార్పు వచ్చిందన్న నిఖిల్

తండ్రి అయిన తర్వాత తనలో ఎంతో మార్పు వచ్చిందని హీరో నిఖిల్ అన్నారు. వరుస చిత్రాలతో బిజీగా ఉన్నా.. ఇంట్లో వాళ్లతో సమయం గడపడానికే ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తన కుమారుడి కోసం కొన్ని అలవాట్లను మార్చుకున్నట్లు తెలిపారు. 'మా అబ్బాయి పేరు ధీర సిద్ధార్థ్. వాడు పుట్టిన దగ్గర నుంచి తన కోసమే సమయాన్ని కేటాయిస్తున్నాను. ఎంతో త్వరగా పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. పిల్లాడి బాధ్యతను పంచుకోవడానికి నావంతు ప్రయత్నం చేస్తున్నాను. వారానికి ఒక్కసారైనా పార్టీకి వెళ్లడం నాకు అలవాటు. ఇప్పుడు పూర్తిగా వెళ్లడం మానేశాను. తల్లిదండ్రులుగా మారిన తర్వాత కొన్ని అలవాట్లను వదులుకోవాల్సి వస్తుంది. పిల్లల్ని మంచి వాతావరణంలో పెంచాలంటే కొన్నిటికి దూరం కావాలి. ఇప్పుడు నేను అన్నిరకాలుగా ఆనందంగా ఉన్నాను. నా జీవితం ఇలా ఉంటుందని 15 ఏళ్ల క్రితమే ఎవరైనా చెబితే ఇన్ని సంవత్సరాలు ఇంత ఒత్తిడికి గురయ్యేవాడిని కాదు' అని చెప్పారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నిఖిల్ ఓ యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం తను ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741